వాకిలి — నీ పాఠకుల సాహిత్య వారపత్రిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

30-7-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 179 పేజీలు: 10+4 వెల: 6.50


**చైనాలో భారీ వరదలు.. 34 మంది మృతి** 5లో

**బీహార్ 'సర్'లో తప్పులుంటే జోక్యం తప్పదు: సుప్రీం**

# ఎపికి సింగపూర్ చేయూత

**అమరావతి అభివృద్ధికి భాగస్వామినవుతాం**

**వ్యవసాయం, పునరుత్పాదక ఇంధనం తదితర రంగాలకు సింగపూర్ సాయం**

**పెట్టుబడులపై సిఎం చంద్రబాబుతో చర్చలు: సింగపూర్ మంత్రి టాన్సీలెంగ్**

**ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి**




సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ జూలై 29,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటనచేశారు. వివిధ రంగాల్లో ఎపి ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రిచేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశంపై ఎక్స్ హ్యాండిల్‌లో ట్వీట్ చేసిన ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఎపితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు.

భారత్‌లో అత్యంతవేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఎపిలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే ఎపిలో పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకుఆసంస్థలు ఎదురు చూస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సిఎం చంద్రబాబుతో చర్చించినట్టు సింగపూర్ మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఎపి రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో >>2

**ఎఐ, రిసెర్చి, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి** 2లో

**ఎఐ సింగపూర్ సంస్థ ప్రతినిధితో సిఎం చంద్రబాబు**



మంగళవారం సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో సిఎం చంద్రబాబు భేటీ అయిన దృశ్యం

## సింగపూర్ అధ్యక్షుడు షణ్ముగరత్నంతో సిఎం చంద్రబాబు భేటీ

**వివిధ రంగాలలో ఎపితో భాగస్వామ్యంపై చర్చలు**

**విజయవాడ, జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యాన్ని అన్ని రంగాల్లో అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంను కోరారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని సింగపూర్ తరహాలో వ్యాపార, వాణిజ్య, పారిశ్రామికరంగాల్లోను, ఐటి, ఎఐలో విస్తృతంగా రూపొందించాలని భావిస్తున్నామని ఇందుకు సహకరించాలని కోరారు. సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, నారాయణ, టిజి భరత్ లతో ఆదేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంను కలుసుకున్నారు. ఒక విజన్‌తో ఎపిని ముందుకు నడిపిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత్ అత్యంత బలీయైన ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలో నిలిచిందన్నారు., 2047 వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా మరింత శక్తివంతంగా నిలుస్తోందన్నారు. ఎపి సింగపూర్ ప్రభుత్వాలుకలిసి వివిధరంగాల్లో పనిచేసే అంశంపై చర్చించారు. ఈ పర్యటనతో >>2

**తెలంగాణలో చదివినా 'నీట్'లో ఎపి విద్యార్థులు**

## స్థానికులే

**- హైకోర్టు స్పష్టీకరణ**

**విజయవాడ,జూలై 29,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ సీట్ల భర్తీకి నిర్వహించే కౌన్సెలింగ్‌లో తమను స్థానికులుగా పరిగణించాలంటూ నీట్ పరీక్ష రాసిన పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. రాష్ట్రంలో పదో తరగతి వరకు చదివి, ఇంటర్ ఇతర రాష్ట్రాల్లో చదువుకున్న విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్‌లపై హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. నీట్ పరీక్ష రాసేనాటికి విద్యార్థులు వరుసగా నాలుగేళ్ల రాష్ట్రంలో చదివి ఉండాలనే నిబంధన వల్ల తీరని అన్యాయం జరుగుతోందని >>2

**రాజమండ్రి రైల్వే స్టేషన్**

## అభివృద్ధికి రూ.252 కోట్లు

**గుంతకల్, గుంటూరు డివిజన్లలో కవచ్‌కు రూ. 63 కోట్లు**

**రాజంపేట, జూలై 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అతి ముఖ్యమైన రైల్వేస్టేషన్లో ఒకటైన రాజమండ్రి రైల్వే స్టేషన్ సమగ్ర అభివృద్ధికి దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం తీసుకుంది. రాజమండ్రి రైల్వే స్టేషన్ రూపురేఖలు మార్చేందుకు కేంద్ర రైల్వే బోర్డు 252 కోట్ల నిధులను మంజూరు చేసింది. రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురంధరేశ్వరి కృషితో నిధుల కేటాయింపుకు మార్గం సుగమమైంది. అంతే కాకుండా దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ విభాగం గురువారం నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. 252.74 కోట్ల అంచనా వ్యయంతో పనులను చేపట్టనున్నారు. 36 నెలల్లోగా ఈ పనులు పూర్తి చేయాలని దక్షిణ మధ్య రైల్వే టెండర్లలో షరతు విధించింది. వైజాగ్ నుంచి కొత్త రైల్వే జోన్ ప్రారంభం కాక మునుపే దక్షిణ మధ్య రైల్వే రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిర్ణయం తీసుకోవడం >>2

**అండమాన్ నికోబార్ దీవుల్లో భూకంపం**

**న్యూఢిల్లీ,జూలై 29:** అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ భూకంపం వచ్చింది. సోమవారం అర్ధరాత్రి 12.11 గంటల సమయంలో 6.5 తీవ్రతతో భూమి కంపించింది. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు చోటుచేసుకున్నాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. నికోబార్ దీవుల్లో భూకంప కేంద్రం ఉన్నదని పేర్కొంది. సునామీ వచ్చే ప్రమాదం ఏమీ లేదని తెలిపింది. భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదని అధికారులు చెప్పారు. మరోవైపు బంగాళా ఖాతంలో కూడా భూమి కంపించందని, దీని తీవ్రత 6.3గా నమోదయిందని ఎన్‌సీఎస్ తెలిపింది. దీనిప్రభావంతో సముద్ర తీరంలోని దీవుల్లో ప్రకంపణలు చోటుచేసుకున్నాయని వెల్లడించింది. ఇక ఇండో నేషియాలో కూడా భూకంపం వచ్చింది.

**ఏనుగుల సంచారంపై**

## వాట్సప్ గ్రూపులు

**ప్రజలను అప్రమత్తం చేయండి..**

**డ్రోన్ల ద్వారా ఏనుగుల గుంపుల పరిశీలన**

**అధికారులకు సూచించిన డి.సిఎం పవన్**



**విజయవాడ,జూలై29,ప్రభాతవార్త ప్రతినిధి:** పంటలకు నష్టం కలిగించడంతో పాటు,ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగులు సంచరించే మార్గాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అధికారులకు సూచించారు. గ్రామాలవారీగా వాట్సప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి వాటికి ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని ఆదేశించారు.

ఎపిలోని పలు ప్రాంతాల్లో గజరాజులు అలజడి సృష్టిస్తున్నాయి. ఎప్పుడు ఏ గ్రామంలోకి వెళ్లి దాడులు చేస్తాయోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు కొన్నిసార్లు ఆస్తి, ప్రాణ నష్టాన్ని కలిగిస్తున్నాయి. చిత్తూరు, ఈ క్రమంలో అటవీ శాఖ సిబ్బంది గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం అటవీ శాఖ ఉన్నతాధికారు >>2



**ప్రపంచం మొత్తం మద్దతిస్తే కాంగ్రెస్ విమర్శిస్తోంది**

**నెహ్రూ తప్పిదాల వల్లనే 33వేల చ.కిమీ కోల్పోయాం**

**కాంగ్రెస్ ఇక హెడ్‌లైన్స్‌కే పరిమితం**

**పాక్‌కు గట్టిగా బుద్ధిచెబుతామని వాన్స్‌కు చెప్పా**

**పార్లమెంటులో ప్రధాని మోడీ**

**'ఆపరేషన్ సిందూర్'కు ఇది**

## విజయోత్సవం

**న్యూఢిల్లీ,జూలై 29:** ఆపరేషన్ సిందూర్ విజయవంతంతో భారత్ విజయోత్సవాలు జరుపుకుంటున్నదని, ఈవర్షాకాల పార్లమెంటు సమావేశాలు విజయోత్సవాలకు ప్రతీక అని ప్రధానిమోడీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చలో మాట్లాడిన ప్రధానిమోడీ ప్రపంచంమొత్తం భారత్‌కు మద్దతిస్తే కాంగ్రెస్ మాత్రం విమర్శలుచేసిందని మండిపడ్డారు. కేవలం 23 నిమిషాల్లోనే మన సైనికులు ఉగ్రవాదులను, వారి స్థావరాలను మట్టిలో కలిపేసారని, ఈ విజయంతో 140 కోట్లమంది భారతీయులు తనపై ఎంతో నమ్మకం ఉంచారని అన్నారు. ఆపరేషన్ సింధూర్ నిలిపివేయాలని ప్రపంచంలో ఏ దేశాధినేత కూడా నాకు చెప్పలేదని, మే 9వ తేదీ అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ కూడా ఫోన్‌లోమాట్లాడారని, పాక్ భారీ స్థాయిలో దాడిచేయబోతోందని అలర్ట్‌చేసారని, పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని తాను బదులిచ్చినట్లు మోడీ చెప్పారు. పాక్‌కు ఎవరు సాయంచేసినా ఊరుకునేది లేదని స్పష్టంచేసామని, పాక్ ఎలాంటి దాడిచేసినా మేం చూసుకుంటామని జెడివాన్స్‌కు తానుచెప్పినట్లు మోడీ వెల్లడించారు. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెపుతామని అందువల్లనే పాక్‌కు చిరకాలం గుర్తుండిపోయేవిధంగా గుణపాఠం చెప్పామన్నారు. పాకిస్తాన్ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ అర్థరాత్రిఫోన్‌చేసి దాడులు ఆపాలని బతిమిలాడితేనే ఆపరేషన్‌సింధూర్ నిలిపామని మోడీ పార్లమెంటులో చెప్పారు. ప్రపంచంలోని 190 దేశాలు ఆపరేషన్ సిందూర్‌కు మద్దతిచ్చాయన్నారు. అణుబెదిరింపులుచెల్లవని పాక్‌ను హెచ్చరించామని పాకిస్తాన్‌కు కేవలం మూడే మూడుదేశాలు అండగా నిలిచాయన్నారు. పాక్ మళ్లీ ఎలాంటి కుట్రలుచేసినా ఆపరేషన్ సిందూర్‌కొనసాగుతుందన్నారు. ధీటుగా బదులిస్తామన్నారు. పహల్గాంలో దాడిచేసిన ఉగ్రవాదులను కూడా మట్టుబెట్టామని, ఆపరేషన్ మహదేవ్‌తో ఏరివేసామన్నారు.

**కాంగ్రెస్ పత్రికల్లో హెడ్‌లైన్స్‌కే పరిమితం..!**

56 ఇంచ్‌ల చెస్ట్ ప్రధాని ఎక్కడా అంటూ కాంగ్రెస్‌పార్టీ తనపై విమర్శలుచేసిందని, పహల్గాం దాడి విషయంలో కాంగ్రెస్ రాజకీయాలుచేసిందని, ఉగ్రదాడి తర్వాత కాంగ్రెస్ నన్ను విమర్శించడమే పనిగా పెట్టుకుందని ప్రధాని ధ్వజమెత్తారు. ప్రపంచం మొత్తం కాంగ్రెస్‌ను కాదని, దేశానికి మద్దతిచ్చిందని, కాంగ్రెస్ హెడ్‌లైన్స్‌లో ఉండొచ్చేమోకానీ, ప్రజల హృదయాల్లో మాత్రం >>2

**ఆగస్టు 25 నుంచి 31 దాకా**

# రేషన్ కార్డుల పంపిణి

**కొత్తగా 9 లక్షల మందికి పైగా కార్డులు మంజూరు: మంత్రి నాదెండ్ల**

**విజయవాడ,జూలై 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25 నుంచి 31 వరకూ రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఎక్కడా అక్రమాలకు ఆస్కారం లేకుండా స్మార్ట్ కార్డులు రూపొందించామని తెలిపారు. కొత్తగా 9 లక్షల మందికిపైగా రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు ఈకార్డులు అందిస్తారని, ఇంకా జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇస్తారని చెప్పారు. అలానే కొత్తగాఇచ్చే రేషన్‌కార్డులు అన్ని ఉచితంగా అందిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం కేంద్రం సాయంతో రాష్ట్ర ప్రభుత్వం రైస్ కార్డులు ఇస్తుందని మంత్రి మనోహర్ తెలిపారు. పాత విధానాన్ని మార్చి స్మార్ట్ రైస్ కార్డులు ఇచ్చేందుకు డిజిటలైజ్ చేశామని, అలానే కార్డులపై ఎక్కడా నాయకుల ఫొటోలు ఉండకుండా డిజైన్ చేశామని వెల్లడించారు. కుటుంబ సభ్యుల ఫొటోలు మాత్రమే ఈ కార్డులో ఉండనున్నాయని అన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులను డెబిట్, క్రెడిట్ కార్డు సైజులలో ఇవ్వబోతున్నామని, ఇంకా కుటుంబ సభ్యుల వివరాలు, కార్డు నెంబర్‌లు బాగా కనిపించేలా చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా ట్రాన్సక్షన్ జరిగిన వెంటనే సెంట్రల్ ఆఫీసులో తెలుస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 29,786 రేషన్ షాపులలో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు ఇవ్వాలని ఆదేశిస్తున్నామని మంత్రి తెలిపారు. 65 ఏళ్ల దాటిన వృద్దులకు 26వ తేదీ నుంచి 30వ తేదీల మధ్య సరుకులు హోం డెలివరీ చేస్తామని




అన్నారు. దీపం పథకంలో ఎలాంటి లోపం లేకుండా 3 ఆయిల్ కంపెనీలతో ప్రతి వారం సమీక్షలు చేస్తున్నామని చెప్పారు. రెండవ విడతలో ఈ రోజు వరకూ 93 లక్షల 86 వేల మందికి డెలివరీ ఇచ్చామని అలానే లబ్దిదారులు దీపం 2 పథకాన్ని ఈ నెల 31వ తేదీలోపు వినియోగించుకోవాలని సూచించారు.



**సిఎం సింగపూర్ పర్యటన**

## వ్యక్తిగత ప్రయోజనాలకే

**మహిళలకు ఇచ్చిన హామీలు విస్మరించిన చంద్రబాబు: మాజీ సిఎం జగన్**


**విజయవాడ,జూలై 29,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాల కోసమే సిఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్ళారని వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. చంద్రబాబు స్వప్రయోజనాలు, అక్కడి బ్యాంకుల్లో డబ్బు దాచుకోవడానికే సింగపూర్ వెళ్లారన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రులబృందం సింగపూర్ పర్యటనపై వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు చేసారు. మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పిఎసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేవలం దోచుకున్న డబ్బులు దాచుకోవడానికి మాత్రమే సింగపూర్ పర్యటన అని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.1500 ఇస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ పథకాన్ని అమలు చేయాలంటే.. రాష్ట్రాన్ని అమ్మాలి అంటున్నారు.. ఇంతకన్నా పచ్చిమోసం ఉంటుందా? అని జగన్ కూటమి ప్రభుత్వ నేతలను నిలదీశారు. ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంవల్ల పిల్లల చదువులు మానేసే పరిస్థితులు వచ్చాయి. గత వైఎసార్సీ ప్రభుత్వం ఐదేళ్లలో అన్నిరకాల అప్పులు రూ.3.32 లక్షల కోట్లు చేస్తే.. కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లో సిఎం చంద్రబాబు అందులో 52శాతం చేశాడు. ఏ పథకం లేదు, ఏ స్కీమూ లేదు.. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు.. అంతా దోచుకుంటున్నారు.

వైఎస్సార్సీ పార్టీ తరఫున త్వరలో యాప్ విడుదలచేస్తాం. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే యాప్‌లో నమోదు చేయవచ్చు అని జగన్ అన్నారు. పలానా వ్యక్తి, పలానా అధికారి కారణంగా అన్యాయంగా ఇబ్బంది పడ్డానని చెప్పొచ్చు.. ఆధారాలుకూడా ఆ యాప్‌లో పెట్టొచ్చు.. ఆ ఆధారాలన్నీకూడా అప్‌లోడ్ చేయొచ్చు.. ఆకంప్లైంట్ ఆటోమే >>2

**తెరుచుకున్న**

## 'సాగర్' గేట్లు

**జలాశయంలో పూర్తిస్థాయి నీటిమట్టం**



మంగళవారం నాగార్జున సాగర్‌లో 26 క్రస్టుగేట్ల నుంచి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

**విజయపురిసౌత్, జులై 29 ప్రభాతవార్త:** దాదాపు 18 ఏళ్ల తర్వాత నాగార్జునసాగర్ జలాశయంలో అద్భుతం జరిగింది. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద కారణంగా నాగార్జునసాగర్ జలాశయం నిండు కుండలా మారింది. నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకుంది. దీంతో నాగార్జునసాగర్ డ్యాం క్రస్టుగేట్లు ఇవాళ తెరచుకున్నారు. ఎగువ శ్రీశైలం నుంచి భారీ వరద ప్రవాహం పోటెత్తడంతో మంగళవారం ఉదయం 11 గంటలకు నాగార్జునసాగర్ డ్యాం క్రస్టుగేట్ల ద్వారా తెలంగాణ మంత్రులు నీటిని విడుదల చేశారు. భారీ నీటి పారుదల, పౌరసరఫరాల, ఆహార శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, షెడ్యూలు కులాల, షెడ్యూల్ తెగల, మైనార్టీ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నీటి విడుదల అనంతరం విలేకరులతో మాట్లాడారు. అనుకున్నదానికంటే ముందే >>2



మంగళవారం శ్రీశైలం డ్యాం 1-7 గేట్ల నుండి దిగువకు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

# శ్రీశైలం జలాశయానికి భారీగా పెరిగిన వరద నీరు

## 7 గేట్లతో దిగువ సాగర్‌కు నీటి తరలింపు

**శ్రీశైలంప్రాజెక్టు,జులై29,ప్రభాతవార్త:** శ్రీశైలం జలాశయంకు భారిగా వరద నీటి ప్రవాహ వేగం ఊపందుకుంది.దీనితో డ్యాం ఇంజనీర్లు రెడియల్ క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచి దిగువ సాగర్‌కు నీటిని తరలించడం జరుగుతుంది.నాగార్జునుడి చెంతకు ఉప్పొంగుతూ బిరబిరా సాగిపోతుంది.శ్రీశైలం డ్యాంకు ఉన్న 12 రెడియల్ క్రస్ట్‌గేట్ల కాగా వాటిలో 7 రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి ఓకోక్క గేటు 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి దిగువ సాగర్‌కు స్పిల్ వే గుండా 1,90,099 క్యూసెక్యుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.క్రస్ట్‌గేట్ల నుండి రివ్వున ఎగిసిపడుతూ ముందుకు దూసుకుపోతుంది.జలదారలతో కదం త్రోక్కుతూ మంచు జల్లులతో పర్యాటకులను పలకరిస్తుంది.గంగమ్మ చిరుజల్లుల పలకరింపులతో శ్రీశైలం డ్యాం వద్ద సందర్శకులు సందడి చేస్తున్నారు.కొండకోనల నడుమ కృష్ణమ్మ పరుగులిడుతూ శ్రీశైలం రిజర్వయర్ వద్దకు చేరుకుంటుంది.ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి శ్రీశైలం డ్యాం నీటిమట్టం 882.60 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 203.8907 టియంసిలుగా ఉంది.ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల క్రస్ట్‌గేట్ల నుండి 1,19,064 క్యూసెక్యుల నీరు,విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 27,395 క్యూసెక్యుల నీరు,సుంకేసుల నుండి 1,22,326 క్యూసెక్యుల నీరు ఇన్‌ఫ్లోగా శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.కాగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 30,397 క్యూసెక్యుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా ఎడమగట్టు విధ్యుత్ కే ంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 35,315 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.

# వాట్సప్ గ్రూపులు

>> లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.
మంగళవారం ఉదయం చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో గజరాజుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనపై అధికారులు పవన్ కల్యాణ్‌కు వివరించారు. 11 ఏనుగులు ఒక గుంపుగా తిరుగుతూ కళ్యాణి డ్యామ్ సమీపంలోని సత్యసాయి ఎస్టీ కాలనీ దగ్గర పొలాలు, తోటలు తొక్కివేశాయని తెలిపారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ అధికారులకు పలు సూచనలు చేశారు. డిఎఫ్ కార్యాలయాలు, పిసిసిఎఫ్ కార్యాలయం పర్యవేక్షించాలన్నారు. గజరాజుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశాలిచ్చారు. కర్ణాటకతో మాట్లాడి 4 కుంకీ ఏనుగులను రాష్ట్రానికి తీసుకొచ్చింది. ప్రాణ ఆస్తినష్టం కలిగిస్తున్న గజరాజుల గుంపును అటవీ ప్రాంతాల్లోకి తరిమి కొట్టగలిగేవి కుంకీ ఏనుగులు. ప్రత్యేక శిక్షణ పొందిన వాటిని కుంకీ ఏనుగులుగా పరిగణిస్తారు. అడవిలో తిరిగే గజరాజుల గుంపు నుంచి వేరుపడి ఒంటరైన, కొన్ని ప్రత్యేక లక్షణాలున్న ఏనుగులను గుర్తించి వాటిని బంధిస్తారు. ఇందుకోసం తక్కువ వయసున్న, మగ ఏనుగులనే ఎంపిక చేసుకుంటారు. బంధించి తీసుకొచ్చిన వాటిని శిక్షణ శిబిరాలకు తరలిస్తారు. అక్కడ ప్రత్యేక ఎన్‌క్లోజర్లలో వాటిని పెడతారు. తొలుత ఏనుగులను శాంతింపజేస్తారు. వాటి ప్రవర్తనను బట్టి నెమ్మదిగా శిక్షణ మొదలుపెడతారు. మొదట మావటీలు వాటికి చేరువై వివిధ రకాల సంకేతాల్ని వాటికి అలవాటు చేస్తారు. అలా అలవాటయ్యాక చిన్న చిన్న ఆదేశాలు ఇవ్వడం మొదలుపెడతారు. వాటిని పాటిస్తే చెరకు, బెల్లం అందిస్తూ మచ్చిక చేసుకుంటారు. క్రమంగా మావటీలకు, గజరాజులకు మధ్య అనుబంధం ఏర్పడుతుంది. ఆ తర్వాత కుంకీ ఏనుగులను ఎన్‌క్లోజర్ నుంచి బయటకు తెచ్చి అటవీ ప్రాంతాల్లోకి తీసుకెళ్తారు. అక్కడ అడవి ఏనుగులు వీటిని చూసి కలవరపడుతున్నాయా? లేదా? వాటి ప్రవర్తన ఎలా ఉంది? తదితర అంశాలు గమనించి వెనక్కి తీసుకొస్తారు. శిక్షణలో ఈ కీలక దశ దాటాక వాటిని ఒంటరిగా అడవిలో వదిలేస్తారు. తిరిగి వాటంతట అవే శిక్షణ శిబిరానికి వచ్చేస్తే అవి పూర్తిగా కుంకీ ఏనుగులుగా మారినట్లే. కేరళ, తమిళనాడు, కర్ణాటక,రాష్ట్రాల్లో కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాలున్నాయి.

# సింగపూర్‌లో అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణంపై మంత్రి నారాయణ అధ్యయనం

## డెల్ టెక్నాలజీస్ ప్రతినిధులతో మంత్రి సమావేశం

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి నిర్మాణంలో పలు అంశాల్లో సింగపూర్ మోడల్ ను ఫాలో అవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇప్పటికే రాజధాని మాస్టర్ ప్లాన్ సింగపూర్ ప్రభుత్వం అందించింది...దీంతో పాటు ఏపీలో సుస్థిర పట్టణాభివృద్ది సాధించేందుకు అవసరమైన అంశాలపై మంత్రి నారాయణ సింగపూర్ లో అధ్యయనం చేస్తున్నారు...సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారాయణ సింగపూర్ వచ్చారు.అక్కడి పలు ప్రాంతాలను సందర్శించారు..మంగళవారం ఉదయం సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి పుంగోల్ పాయింట్ కేవ్ టౌన్ షిప్ ను మంత్రి నారాయణ సందర్శించారు..పుంగోల్ పాయింట్ కేవ్ సింగపూర్ లోని మొట్టమొదటి ఎకో టౌన్...సముద్ర తీరంలో స్మార్ట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్,గ్రీన్ మొబిలిటీ,కమ్యూనిటీ కేంద్రంగా నిర్మించిన భారీ హౌసింగ్ ప్రాజెక్ట్ ఇది...సుస్థిర పట్టణాభివృల్దో నూతన విధానాలను పబ్లిక్ హౌసింగ్ కు అనుసంధానం చేయడానికి అవసరమైన వివరాలను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు..భవిష్యత్తులో అమరావతి స్మార్ట్ సిటీలో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిఫ్ అభివృద్ధికి,వాతావరణ అనుగుణమైన ఇళ్ల నిర్మాణాలు,స్మార్ట్ వాటర్ మేనేజ్ మెంట్ కు సంబంధించిన అంశాలను మంత్రి నారాయణ అధ్యయనం చేసారు.పుంగోల్ పాయింట్ కేవ్ హౌసింగ్ ప్రాజెక్ట్ నిర్మాణంలో తీసుకున్న పలు అంశాలను అమరావతి నిర్మాణంలో ఉపయోగపడతాయని మంత్రి నారాయణ అన్నారు.ఇకమధ్యాహ్నం సింగపూర్ లోని డెల్ టెక్నాలసీస్ కార్యాలయాన్ని మంత్రి నారాయణ సందర్శించారు..అమరావతి స్మార్ట్ సిటీని బ్లూ గ్రీన్ సిటీగా నిర్మించాలని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది.దానికి తగినట్లుగానే మాస్టర్ ప్లాన్ కూడా రూపకల్పన చేసి నిర్మాణాలు చేస్తుంది ప్రభుత్వం...అయితే అమరావతిలో నిర్మాణాల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,ఇతర నగరాలతో పోటీపడేలా నిర్మాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై డెల్ టెక్నాలజీస్ ప్రతినిధులు మంత్రి నారాయణకు వివరించారు.

# సిఎం చంద్రబాబు నేడు 4వ రోజు సింగపూర్ పర్యటన

**విజయవాడ జూలై 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడంలోనూ, రాష్ట్రాభివృద్ధిలో అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం కోసం సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాల్గొవ రోజైన బుధవారం వివిధ సంస్థలుసింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు కొనసాగించనున్నారు. ఉదయం 7:30 గంటలకు క్యాపిటాలాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) సీఈవో సంజీవ్ దాస్‌గుప్తాతో రియల్ ఎస్టేట్, అర్బన్ డెవలప్‌మెంట్, ఇండస్ట్రియల్ పార్కులలో పెట్టుబడులపై చర్చిస్తారు. ఉదయం 8 గంటలకు మండాయ్ వైల్డ్‌లైఫ్ గ్రూప్ సీఈవో మైక్ బార్క్‌లేతో భేటీ కానున్నారు. ఎకోటూరిజం, బయోడైవర్సిటీ పార్కుల అభివృద్ధి, వైల్డ్‌లైఫ్ ఎడ్యుకేషన్ మోడల్స్ పై చర్చిస్తారు. ఉదయం 8:30 గంటలకు ఎస్‌ఎంబీసీ బ్యాంక్‌ఇండియా డివిజన్, మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల అవకాశాలు, లిక్విడిటీ మోడల్స్‌పై చర్చిస్తారు. ఉదయం 9 గంటలకు టెమసెక్ కంపెనీ జాయింట్ హెడ్-పోర్ట్‌ఫోలియో డెవలప్‌మెంట్ దినేశ్ ఖన్నాతో భేటీ కానున్నారు. పబ్లిక్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, ఎడ్యుకేషన్‌హెల్త్ ఫండింగ్‌పై సహకారాన్ని కోరనున్నారు. ఉదయం 10 గంటలకు సింగపూర్ విదేశాంగ మంత్రి డాక్టర్ వివియన్ బాలకృష్ణన్‌తో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. భారత్-సింగపూర్ సంబంధాలు, తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం అంశాలు చర్చకు రానున్నాయి. ఉదయం 11 గంటలకు నేషనల్ సెక్యూరిటీ హోం అఫైర్స్ మంత్రి కే. షణ్ముగంతో విందు సమావేశం జరగనుంది. సెక్యూరిటీ కెపాసిటీ బిల్డింగ్, పోలీస్ ట్రైనింగ్, ఇంటర్నేషనల్ కోఆపరేషన్ అంశాలు చర్చకు వస్తాయి. మధ్యాహ్నం 1:30 గంటలకు సెంబ్‌క్రాప్ సీఓఓ చార్లెస్ కోతో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు.

# ఎఐ, రిసెర్చి, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి

**విజయవాడ, జూలై 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని దృఢ నిశ్చయంతో ఉన్న సిఎం చంద్రబాబు నాయుడు తన సింగపూర్ పర్యటనలో ఇందుకోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పర్యటన 3వ రోజైన మంగళవారం ఎఐ సింగపూర్ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మోహన్ కంకణవల్లితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో ఎఐ సింగపూర్ భాగస్వామ్యంగా పని చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిఎం అన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ఎఐ శిక్షణా కార్యక్రమాలు, ఎక్స్‌చేంజ్ ప్రోగ్రాములు, స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యూల్స్ అమలు చేయాలని సిఎం ప్రతిపాదించారు. ముఖ్యంగా వైద్యం, వ్యవసాయం, విద్య, పౌర సేవల విషయంలో ఏఐ వినియోగంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయి. టెక్నాలజీ ప్రమోషన్, డీప్ టెక్, ఏఐ రంగంలో ప్రస్తుతం ఉన్న అవకాశాలపైనా చంద్రబాబుకంకణవల్లి మధ్య చర్చ జరిగింది.

**ఎంఆర్ఓ కేంద్రం ఏర్పాటుపై చర్చలు**

ఎస్ఐఎ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్‌జీ జాన్ లిన్ విలిన్‌తోనూ చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టుల నిర్మాణం, అభివృద్ధి ప్రణాళికలను జాన్ లిన్ విలిన్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఎంఆర్ఓ విధానం ద్వారా కొత్తగా నిర్మించే విమానాశ్రయ ప్రాజెక్టుల్లో భాగస్వామి కావాలని ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా తీసుకువచ్చిన పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి తెలిపారు. ముఖ్యంగా విమానయాన రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఏపీలో పర్యటించి పెట్టుబడులపై ఆలోచన చేయాలని సీఎం చెప్పారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్ఐఎ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తర్వలోనే రాష్ట్రానికి తమ కంపెనీ ప్రతినిధులను పంపిస్తామనిచెప్పారు. ఎస్ఐఎ ఇంజినీరింగ్‌వంటి సంస్థల అనుభవం, టెక్నాలజీని ఉపయోగించుకొని ప్రపంచ స్థాయి ఎంఆర్ఓ కేంద్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని... ఈ కేంద్రం ఏర్పాటుకు విశాఖపట్నం, కృష్ణపట్నం వంటి ప్రాంతాలు అనుకూలమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# ఎపికి సింగపూర్ చేయూత

>> కలిసి పని చేశామని మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందని అన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్ సీ లెంగ్ తనట్వీట్‌లో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై ఎపి అభివృద్ధిపై చర్చించినట్టు ఆయన వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పని చేయకున్నా.. ఎపిలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు ప్రపంచబ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఎపి అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పని చేస్తామని టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు.

**ఎపి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది**

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఎపి ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఎపి ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్ కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఎపి ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. వివిధ రంగాల్లో ఎపి సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్‌తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సిఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పని చేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఎపి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువై నదని సిఎం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఎపి అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. కొన్ని పరిణామాల వల్ల సింగపూర్ భాగస్వామ్యంతో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయని సిఎం అన్నారు. ఎపిలో అద్భుతమైన ప్రజా తీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర 2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సిఎం వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు.

# ఇది విజయోత్సవం

>> కాదని గుర్తుచేసారు. ఆపరేషన్ సిందూర్‌లో మన ఎయిర్‌ఫోర్స్ నూరుశాతం విజయం సాధించాయని, సిందూనుంచి సిందూర్‌వరకూ మన పరాక్రమం ప్రదర్శించామన్నారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ దేశాన్ని పాలించిందని, మన దేశ సైనిక సామర్థ్యంపై కాంగ్రెస్‌కు నమ్మకంలేదన్నారు. ఒక్క పాక్ క్షిపణి కూడా భారత్‌ను టచ్‌చేయలేదన్నారు. ఉగ్రవాదులను ఎందుకు చంపారని విపక్షాలు అడిగాయని, ఎన్నిగంటలు ఆపరేషన్ మహదేవ్ చేపట్టారని, అందుకు ముహూర్తం కావాలా ఏంటని ఆయన ప్రశ్నించారు.

**నెహ్రూ తప్పులవల్లే పివోకేను కోల్పోయాం...**

ఆనాడు కాంగ్రెస్ చేసిన తప్పులవల్లనే అత్యధిక విస్తీర్ణం కోల్పోయామని, ప్రధాని నెహ్రూ చేసిన తప్పిదాలకు భారత్ 34వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని కోల్పోయామని, పాకిస్తాన్‌కు నెహ్రూ అప్పనంగా అప్పగించారన్నారు. కచ్చతీవును శ్రీలంకకు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బహుమతిగా ఇచ్చిందని, పీవోకేను ఎప్పుడు వెనక్కి తెస్తారని అడుగుతున్నారని, ఎప్పటికయినా పిఒకె భారత్‌లో అంతర్భాగమేనని ప్రధానిమోడీ స్పష్టంచేసారు.

# ఎపి విద్యార్థులు స్థానికులే

>> పిటిషన్లు పేర్కొన్నారు. ఈ మేరకు మెడికల్ కౌన్సెలింగ్‌లో తమను రాష్ట్ర స్థానికులుగా పరిగణించాలన్న వారి వినతిని ఆమోదించింది. పిటిషనర్లను రాష్ట్రంలో స్థానిక (లోకల్) అభ్యర్థులుగా పరిగణించాలని డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య, విజ్ఞాన విశ్వ విద్యాలం రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. సమగ్ర వివరాల తో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం సోమవారం మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. అడ్మిషన్లు తుది తీర్పుకు లోబడి ఉంటాయని షరతు విధించింది.

# రూ.252 కోట్లు

>> విశేషం. కొత్త జోన్ ప్రారంభమయ్యలోపు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పట్టాలెక్కించాలనేది నిర్ణయం అని తెలుస్తోంది. ఏడాదికి 110 కోట్ల రూపాయల ఆదాయం రైల్వేకు అందించే రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం తీసుకోవడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ప్రతిరోజు కనీసం 30 వేల నుంచి 40 వేల మంది ప్రయాణికులు ఇక్కడ నుంచి ప్రయాణం చేస్తుంటారు. మూడు ప్లాట్ఫామ్ లతో ఎనిమిది ట్రాక్లు మాత్రమే ఉన్న రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి రైల్వే బోర్డు కేటాయించిన నిధులతో రూపురేఖలే మారనున్నాయనడంలో సందేహం లేదు.
అలాగే గుంతకల్లు డివిజన్, గుంటూరు డివిజన్లో రైల్వే బోర్డు ప్రతిష్టాత్మకంగా రెండేళ్ల క్రితం ప్రవేశపెట్టిన కవచ్ పథకాన్ని అభివృద్ధి చేసేందుకు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. అందుకు 63.40 కోట్ల నిధులను కేటాయించింది. ఈ పనులను రెండేళ్లలోపు పూర్తి చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే టెండర్లనుకూడా ఆహ్వానించింది. ప్రమాద రహిత రైల్వే డివిజన్లుగా అభివృద్ధి చేసేందుకు ఈ నిధులు దోహదపడనున్నాయి.

## వారం - వర్జ్యం

30-07-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
షష్ఠి రా. 2.43
హస్త రా. 9.55
వర్జ్యం : ఉ.6.51-8.38
దు.ఉ. 11.49-12.41
రాహుకాలం - మ. 12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** అకారణంగా వివాదాలు వస్తాయి. ఇతరులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్త అవసరం. వస్తు కొనుగోలు.

**వృషభం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు. అనుకోని ప్రయాణాలు.

**మిథునం:** అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. ప్రముఖుల నుండి శుభవార్తలు అందుకొంటారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:** పారిశ్రామిక, సాంకేతిక రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**కన్య :** క్రయవిక్రయాలలో చికాకులు ఎదురైన అధిగమిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగావున్న అవసరాలకు డబ్బు అందుతుంది. శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** మీమాటే అందరికి వేదవాక్కు కాగలదు. కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. మిత్రుల కలయిక.

**మకరం:** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కుంభం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా వుండును. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మీనం :** చిరకాల ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం సింగపూర్‌లోని జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్ సందర్శిస్తున్న సిఎం చంద్రబాబు

# ఎపి సముద్ర తీరం... అభివృద్ధికి ముఖ ద్వారం

## పోర్టులు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, షిప్ బిల్డింగ్ యూనిట్లు, టూరిజంలో అవకాశాలు: సిఎం చంద్రబాబు

## అవకాశాలు పుష్కలం, వచ్చి వినయోగించుకోండి: మంత్రి లోకేష్

**విజయవాడ జులై 29ప్రభాతవార్తప్రతినిధి:** సువిశాలమైన కోస్తా తీరం ఎపిలో పరిశ్రమల పెట్టుబడులకు అత్యంత అనువైందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ కంపెనీల సిఇఒ లతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలను వివరిస్తూ.. రాష్ట్రంలో సుదీర్ఘతీరప్రాంతం ఎపికి అతిపెద్ద వనరు అని ప్రత్యేకంగా వివరించారు. రాష్ట్రంలో మారిటైం ఆపరేషన్స్, మౌలిక వసతుల కల్పనపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే ప్రణాళికల్లో భాగంగా..తాము పోర్టుల నిర్మాణం, పోర్ట్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. లాజిస్టిక్ ఖర్చులు తగ్గించాలనేది ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని సిఎం చెప్పారు. ఇన్ లాండ్ వాటర్ వేస్ ద్వారా కూడా సరుకు రవాణా చేపట్టేలా ఆలోచనలు చేస్తున్నామన్నారు. దీంతోపాటు టూరిజానికి పెద్ద పీట వేస్తున్నామని.. ఈ ప్రణాళికల్లో భాగంగా క్రూయిజ్ టూరిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.

**తీర ప్రాంతం... పెట్టుబడులకు గమ్యస్థానం**

రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉండడాన్ని తాము ఓ అవకాశంగా మలుచుకునేందుకు అన్ని కోణాల్లో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. తమ రాష్ట్రానికి ప్రకృతి ఇచ్చిన వరాన్ని రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన వనరుగా మార్చుకునేలా ఆలోచనలు చేస్తున్నామని సిఎం చెప్పారు. ఈస్ట్ కోస్ట్ ప్రాంతంలో కొత్త పోర్టులతో అనేక అవకాశాలు వస్తాయనే అంశాన్ని సిఇఒల దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని సిఎంవివరించారు.

**ఎపి అన్ని రకాల పరిశ్రమలకు అనుకూలం: నారాలోకేష్**

ఎపి అన్ని విధాలుగా పెట్టుబడులకు అత్యంత ఆశాజనకమైన ప్రాంతమని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి ఈ సమావేశంలో స్పష్టం చేసారు.విస్తారమైన రవాణా వ్యవస్ద ఉందని వివరించారు.ఏ పరిశ్రమకైన తమరాష్ట్రం అనుకూలమన్నారు.దేశంలో అత్యంత ఆధునీక వసతులతో సింగపూర్ తరహాలో అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రయోగాత్మకంగా వచ్చే జనవరి నాటికి అమరావతి క్వాంటం వ్యాలీ అందుబాటులోకి వస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రులు, ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్ సందర్శించిన సిఎం చంద్రబాబు**

సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా ప్రతిష్టాత్మక జురాంగ్ పెట్రో కెమికల్ ఐ ల్యాండ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల బృందం సందర్శించింది. జురాంగ్ ఐల్యాండ్ లో సింగపూర్ సృష్టించిన సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు సహా ఇతర మౌలిక సదుపాయాలను ముఖ్యమంత్రి బృందం పరిశీలించింది. సముద్రాన్ని పూడ్చి నిర్మించిన దీవిలో సమీకృత పెట్రోకెమికల్ ప్లాంట్, ఇంధన కేంద్రాన్ని సింగపూర్ ఏర్పాటు చేసింది. పెట్రో కెమికల్ ఐ ల్యాండ్ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రి బృందానికి సుర్బానా జురాంగ్ డిప్యూటీ డైరెక్టర్ టియో ఎంగ్ కియాట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆండీలీ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి జురాంగ్ పెట్రో కెమికల్ కేంద్రాన్ని చూపించారు. పెట్రోకెమికల్ కేంద్రంలో ముడి చమురు ప్రాసెసింగ్ ప్రక్రియతో పాటు ఇతర ఉత్పత్తులైన పాలిమర్లు, ఇంధనాలు, స్పెషాలిటీ కెమికల్స్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రులకు వివరించారు.

# వ్యక్తిగత ప్రయోజనాలకే

>> టిక్‌గా మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తోంది.. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన చేస్తాం అన్నారు.ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని జగన్ హెచ్చరించారు. వచ్చే నెలలో రచ్చబండ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం ఉధృతంగా చేయాలి. క్యూ ఆర్ కోడ్ ద్వారా చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలు, ప్రతి కుటుంబానికీ ఎంత బాకీ పడ్డాడో చెప్పాలి. మంచి ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నామన్న భావన ప్రజల్లో బాగా వెల్లడవుతోంది. చంద్రబాబు రాష్ట్రాన్ని పెత్తందారులకు లాభం కలిగించే దిశలో నడిపిస్తున్నారని ఆరోపించారు.

# షణ్ముగరత్నంతో సిఎం చంద్రబాబు భేటీ

>> ఎపిలోని వివిధ రంగాల్లో సింగపూర్‌తో కలిసి పనిచేసేలా కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టు అయ్యిందని ఆ దేశ అధ్యక్షుడు షణ్ముగ రత్నంతో ముఖ్యమంత్రి చెప్పారు. నాలెడ్జి ఎకానమీ, మౌలిక సదుపాయాల కల్పన, సెమికండక్టర్లు, అమరావతి అభివృద్ధి, అర్బన్ ప్లానింగ్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యంతో ముందుకు వెళ్లే అంశాలపై ఇరువురు నేతలతో ముఖ్యమంత్రి చర్చించారు. ఇక సింగపూర్ మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్ తో సమావేశమైన సిఎం చంద్రబాబు.. భారత్ సింగపూర్‌ల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయ్యేందుకు తమ పర్యటన ఉపకరిస్తుందని అన్నారు. థర్మన్ షణ్ముగరత్నంను సీఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు.

# తెరుచుకున్న 'సాగర్' గేట్లు

>> క్రస్టుగేట్ల ద్వారా నీటిని విడుదల చేశామన్నారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టును అప్పటి ప్రధానని జవహర్‌లాల్ నెహ్రూ పునాది వేశారని, ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆయన కుమార్తె ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ పూర్తిచేసి జాతికి అంకితం చేశారని తెలిపారు. ఈ జలాశయం ద్వారా 26లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతోందన్నారు. తెలంగాణ వరి పండించడంలో రికార్డుస్థాయిలో ఉందని మంత్రి ఉత్తమ్ సంతోషం వ్యక్తం చేశారు. ఖరీఫ్ పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటును అందిస్తోందని స్పష్టం చేశారు. జులైలోనే నాగార్జునసాగర్ నిండటం 18 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరు అజయ్‌కుమార్, సూపరింటెండెంట్ ఇంజినీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు మల్లికార్జునరావు, డ్యాం, గేట్స్ డివిజన్ డీఈ కె.శ్రీకాంత్, కేంద్ర బలగాల అధికారులు ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ అజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# డేటా సెంటర్ల ఏర్పాటుకు ఎపి అనుకూలం

## సింగపూర్ పారిశ్రామికవేత్తల రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో సిఎం చంద్రబాబు

**విజయవాడ జూలై 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్ లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 41 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరై తమ అభిప్రాయాలను తెలియచేశారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామికవేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని.. 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు.

# తిరుమల సమాచారం

## గరుడపంచమిన గరుడునిపై గోవిందుడు



**తిరుమల,జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణ మాసం పవిత్రమైన గరుడపంచమిరోజు మంగళవారం సాయంత్రం మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని సహస్రదీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్న మలయప్ప అక్కడ నుంచి బయలుదేరి వాహనమండపం చేరుకున్నారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు విశేష అలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగారు. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ పేష్కార్ రామకృష్ణ, డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, విఎస్ఒలు నెట్టెంతులం వెంకటరామ్‌కుమార్, అల్లం సురేంద్ర, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు. ఈ నెలలో రెండవసారి తిరుమలలో గరుడసేవ జరగడం విశేషం.

## మా సర్వదాస్తి నీకే గోవిందా!

### హైదరాబాద్ దంపతుల భక్తిభావం

## రూ.18.75లక్షలు ఇల్లు టిటిడికి అప్పగింత



**తిరుమల,జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** మాకున్న సర్వదాస్తి నీకే ఇచ్చేస్తున్నాము గోవిందా ఏడు కొండల వేంకటేశ్వర. చివరిరోజుల్లో చల్లగాచూడు స్వామీ అంటూ ఇద్దరు వృద్ధ దంపతులు తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. మేము నివాసముండే ఇల్లు మా తదనంతరం 18.75లక్షలు రూపాయలు విలువచేసేది నీదే తీసుకో స్వామీ అని టిటిడికి రికార్డులను అందజేశారు. తమ ఆస్తి దేవదేవుడు శ్రీవారికి చెందేలా వీలునామా రాసి స్వామీవారిపై అపారమైన భక్తిని ఆ దంపతులు చాటుకున్నారు. హైదరాబాద్ మల్కాజ్‌గిరిలోని వసంతపురికాలనీలో నివాసముంటున్న టి.సునీతాదేవి, టి.కనకదుర్గాప్రసాద్ దంపతులకు సంతానం లేదు. ఇద్దరు వృద్ధ దంపతులు కావడంతో తమ తదనంతరం ఆ ఆస్తి శ్రీవారికి చెందేలా వీలునామా రాశారు. ఆ పత్రాలను తీసుకుని మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చారు. తిరుమలలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. స్వామివారిపై ఆపారమైన భక్తివిశ్వాసాలతోనే ఇంటిని విరాళంగా ఇవ్వడం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని దాతలను అదనపు ఇఒ వెంకయ్యచౌదరి అభినందించారు. ఇటీవలే హైదరాబాద్‌లోని మాజీ ఐఆర్ఎస్ అధికారి స్వర్గీయ భాస్కర్‌రావు వీలునామా టిటిడికి అందడం స్ఫూర్తిగా తీసుకున్నామని తెలిపారు.

## మహిళల ఉచిత బస్సుకోసం ఏర్పాట్లు


### 750 బస్సులు మంజూరు: తిరుమలలో ఆర్టీసి ఎండి ద్వారకాతిరుమలరావు



**తిరుమల,జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆర్టీసి ఎండి సిహెచ్.ద్వారకతిరుమలరావు తెలిపారు. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్టీసి డిపోలకు 1,350 కొత్త బస్సులు కేటాయించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 750 బస్సులు మంజూరు చేశామని, మరో 600 బస్సులకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. ఆగస్ట్ 15నుండి ప్రారంభంకానున్న మహిళల ఉచిత బస్సు ప్రయాణంకోసం 11వేల బస్సుల్లో 74శాతం ఉచిత సేవలకు కేటాయిస్తామని తెలిపారు. అలాగే ప్రతి బస్టాండ్‌లో తాగునీరు,కుర్చీలు, ఫ్యాన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్టీసి ఎండి ద్వారకతిరుమలరావు మంగళవారం ఉదయం తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నైసార్ ఉపగ్రహం విజయవంతంకావాలి

### శ్రీవారి ఆశీస్సులందుకున్న ఇస్రో బృందం




**తిరుమల,జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** నాసో, ఇస్రో ఉమ్మడి ప్రయోగంగా నేడు ప్రయోగించనున్న జిఎస్ఎల్‌వి నైసార్ ఉపగ్రహం విజయవంతం కావాలని ఇస్రో ఛైర్మన్ నారాయణన్, డైరెక్టర్ ఉన్నికృష్ణన్ తెలిపారు. 11,200కోట్ల రూపాయలతో ఈ ప్రయోగం చేపడుతున్నామన్నారు. నేటి సాయంత్రం నింగిలోకి దూసుకెళ్ళనుంది. దానికి ముందుగా మంగళవారం ఉదయం ఇస్రో బృందం తిరుమలకు చేరుకుంది. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఉపగ్రహం నమూనాకు శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు ఇస్రో ఛైర్మన్ నారాయణన్‌కు బృందానికి స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సిఎం సింగపూర్ పర్యటన విజయవంతంకావాలి

### శ్రీవారిసేవలో మంత్రి దుర్గేశ్



**తిరుమల,జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక పెట్టుబడులు,పలు రకాల అభివృద్ధికోసం సిఎం చంద్రబాబునాయుడు బృందం సింగపూర్ పర్యటన విజయవంతం కావాలని ఏడుకొండలస్వామిని కోరుకున్నట్లు రాష్ట్రమంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. సింగపూర్‌లో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సిఎం కృషి శుభపరిణామమన్నారు. మంగళవారం ఉదయం మంత్రి దుర్గేశ్ కుటుంబంతో విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## రూ.2.40కోట్ల విలువైన బంగారు శంఖుచక్రాలు విరాళం

**తిరుమల.జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి ఓ దాత భక్తుడు భారీగా బంగారు ఆభరణాలు విరాళంగా ఇచ్చాడు. తమిళనాడు చెన్నైకి చెందిన సుదర్శన్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ దేవదేవుడికి దాదాపు 2.50కిలోల బరువుతో తయారుచేయించిన రూ.2.40కోట్ల విలువైన బంగారు శంఖుచక్రాలను విరాళంగా అందజేశారు. ఆ సంస్థ ప్రతినిధులు ఈ విరాళాలను టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరికి మంగళవారం ఉదయం అందించారు.

## ఆగస్ట్ 8 వరలక్ష్మీవ్రతానికి రేపు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు

**తిరుమల.జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయంలో ఆగస్ట్ 8వతేదీ నిర్వహించే వరలక్ష్మీవ్రతానికి సంబంధించి ఈనెల 31వతేదీ టిటిడి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదల చేస్తోంది. పద్మావతి అమ్మవారి ఆల యంలో జరిగే వరలక్ష్మీవ్రతంలో పాల్గొనే గృహస్థభక్తులు వెయ్యిరూపాయలు చెల్లించి 31వతేదీ ఉదయం 9గంటలకు ఆన్‌లైన్‌లో 150 టిక్కెట్లు అందుకోవచ్చని తెలిపింది. అలాగే తిరుచానూరు ఆలయం సమీపంలోని కౌంటర్‌లో ఆగస్ట్ 7వతేదీ ఉదయం 9గంటలకు కరెంట్ బుకింగ్‌లో 150 టిక్కెట్లు విక్రయిస్తారు. ఆరోజు ఆలయంలో అమ్మవారికి అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రేక్‌దర్శనం, ఆశీర్వచనం సేవలు రద్దుచేసింది.

### హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు పూర్తి

# 3850 క్యూసెక్కుల నీరు తరలింపు

### మంత్రి నిమ్మల రామానాయుడు



మంగళవారం హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పనుల పురోగతి పై సమీక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జీవనాడి అయిన హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 3850 క్యూసెక్కుల నీరు తరలించే పనులు పూర్తయినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పనుల పురోగతి పై ఆయన మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో పూర్తి చేయలేని ఈ పనులను తాము సంవత్సరం వ్యవధిలో పూర్తిచేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. హంద్రీనీవా ఫేజ్2లో కూడా 3850 క్యూసెక్కులు తరలించేందుకు హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు, లైనింగ్ పనులు పూర్తి కావొచ్చాయని ఆయన వివరించారు. హంద్రీనీవా కాలువ కృష్ణాజలాలతో నిండుగా ప్రవహిస్తుంటే రాయలసీమ ప్రజలు హారతులతో స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పుంగనూరు, కుప్పం బ్రాంచ్‌కెనాల్ పనుల పురోగతి విషయంలో సకాలంలో స్పందించనందుకు ఇద్దరు ఇఇలకు మెమోలు జారీ చేయాలని మంత్రి నిమ్మల ఆదేశించారు.వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్ లో లైనింగ్, బెంచింగ్ పనులు ఆలస్యం కాకుండా 2026జూన్ కల్లా పూర్తయ్యేలా పనులు చేయాలని అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులను ఆదేశించారు. వెలిగొండ ఫీడర్ కెనాల్, లైనింగ్, రిటైనింగ్‌వాల్ పనులకు వెంటనే టెండర్లు పిలవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పూర్తికాని వెలిగొండను జాతికి అంకితం అంటూ గత పాలనలో జగన్ మోసం, దగా చేశాడన్నారు. మనం వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు న్యాయం చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో అన్నారు.ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, అడ్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సి నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఇలు, ఇఇలు, ఏజెన్సీల ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బోధనేతర విధులు అప్పగించొద్దు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యాశాఖకు సంబంధం లేని కార్యక్రమాలను ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అప్పగించొద్దని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కెజిబివి, మోడల్, రెసిడెన్షియల్, జిల్లా, మండల, మున్సిపల్ పాఠశాలల్లోని సిబ్బందిని ఉపయోగించొద్దని జిల్లా కలెక్టర్లకు కార్యదర్శి కోన శశిధర్ మెమో జారీ చేశారు. పాఠశాలవిద్యాశాఖ హెచ్ఒడి అనుమతి లేకుండా విద్యేతర కార్యక్రమాలను అప్పగించొద్దన్నారు. విద్యా వ్యవస్థకు ఉపయోగపడేలా ఈ ఉత్తర్వులు జారీ చేశారని ఉపాధ్యాయ సంఘ నాయకులు తెలిపారు. అనవసరమైన యాప్‌లను కూడా తొలగించేందుకు ఉత్తర్వులు విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు కోరారు.



## రైల్వే డిఆర్ఎం పేషీలో కొత్త నీరు

**గుంతకల్లు రైల్వే, జూలై 29,ప్రభాతవార్త:** రాయలసీమతో పాటు నెల్లూరు,కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలోని జిల్లాల పరిధిలో ఉన్న దక్షిణ మధ్య రైల్వేగుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) పేషీలో పాత వారి స్థానంలో కొత్త వారిని నియమించారు. ఖాళీగా ఉన్న డిఆర్ఎం పిఎస్(గెజిటెడ్)గా యం.రమాకుమారిని నియమించారు.అలాగే డిఆర్ఎంపిఎస్‌గా టి.సాయి ప్రసాద్‌రావును, కంప్లైంట్/ప్రోటోకాల్/పిఆర్ఐగా జి.గిరీష్‌లను నియమించారు.

## యూనివర్సల్ సృష్టి సంతాన సాఫల్య కేంద్రానికి తాళాలు

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో యూనివర్సల్ సృష్టి సంతాన సాఫల్య కేంద్రం పేరుతో నడుస్తోన్న ఆస్పత్రికి సిబ్బంది తాళాలువేసి అందుబాటులో లేకుండా పోయారు. పోలీసులు వచ్చిన సమయంలో ఆస్పత్రి గేటుకు తాళాలు వేసి ఉండడంతో బయట నుండి చూసి వెళ్లిపోయారు. ఈ కేంద్రాన్ని ఎన్‌టిఆర్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని పరిశీలించారు. ఆస్పత్రి గేటుకు తాళాలు వేసి ఉండడంతో సిబ్బందికి ఫోన్ చేశారు. కిషోర్ అనే వ్యక్తి వచ్చి తాళాలు తీశారు. అయితే, ఆస్పత్రిలో రికార్డులులేవు. యూనివర్సల్ పేరుతో ఆస్పత్రిని నడుపుతు న్నారని, సృష్టితో సంబంధం లేదని సిబ్బంది చెబుతున్నారు. అయితే, సృష్టి పేరుతో ఉన్న రికార్డులను ఎందుకు మాయం చేశారని, ఆస్పత్రికి ఎందుకు తాళాలు వేశారని సిబ్బందిని డిఎం అండ్ హెచ్ఒ సుహాసిని ప్రశ్నించారు. యూనివర్సల్ సృష్టి పేరుతో నడుస్తున్న ఆస్పత్రిపై తమకు ఫిర్యాదులు రాలేదని ఆమె తెలిపారు. అయితే, ఆస్పత్రికి తాళాలు వేయడం, రికార్డులు మాయం చేయడంపై సమగ్ర విచారణ జరిపి కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని చెప్పారు. తమ విచారణలో అక్రమాలు జరిగాయని తెలిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**పేరే వేరు.. అంతా సృష్టి:** ఐదేళ్ల క్రితం సృష్టి పేరుతోనే నిర్వహించిన కేంద్రాన్నే యూనివర్సల్ సృష్టి అంటూ బోర్డు మార్చారు. అయితే, గతంలో సృష్టి పేరుతో ఉన్న సిబ్బందే వ్యవహారం అంతా నడిపిస్తున్నారు. ఆ కేంద్రం వైద్యులు డాక్టర్ నమ్రతపై నిషేధం ఉండటంతోపాటు పలు ఆరోపణలూ ఉన్నాయి. దీంతో, ప్రస్తుతం విజయవాడ సెంటర్‌ను డాక్టర్ కరుణ, వైశాలి పేరుతో నడుపుతున్నారు. వీరిద్దరూ కూడా ప్రస్తుతం అందుబాటులో లేదు. విజయవాడ సూర్యారావుపేటలో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పేరుతో ఆస్పత్రి ఉండేది. దీనిపై అనేక ఆరోపణలు రావడంతో అప్పట్లోనే వైద్యురాలు నమ్రతపై కేసు కూడా నమోదైంది. కొంతకాలం తర్వాత మళ్లీ విజయవాడ బెంజిసర్కిల్ రామచంద్రనగర్ కంచుకోట వీధిలో యూనివర్సల్ సృష్టి సంతాన సాఫల్య కేంద్రాన్ని ప్రారంభించారు. వాస్తవానికి రిజిస్ట్రేషన్ యూనివర్సల్ పేరు ఉన్నా కార్యకలాపాలన్నీ సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పేరుతోనే డాక్టర్ నమ్రత ఆధ్వర్యంలో నడుస్తున్నాయి.

## విశాఖలో పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ నిర్వహణ కమిటీ చైర్మన్‌గా మంత్రి లోకేష్

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రా నికి పరిశ్రమలు,పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభు త్వం చర్యలు తీసుకొంటుంది. ఈ క్రమంలోనే విశాఖ వేదికగా నవంబరు 14,15 తేదీల్లో పార్ట్ నర్‌షిప్ సమ్మిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయిం చింది,సమ్మిట్ నిర్వహణకు పలు కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆరు గురు మంత్రుల బృందంతో కమిటీ ఏర్పాటు చేసింది.ఈ మంత్రుల బృందానికి మంత్రి నారా లోకేష్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు, సభ్యు లుగా మంత్రులు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, పొంగూరు నారా యణ, కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు.వసతుల కల్పన, ఏర్పాట్లుకు సంబంధించి అధికారులతో మరో 9వర్కింగ్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేసారు.

## విశాఖపట్నంలో గ్రీన్ ఎనర్జీ డాటా సెంటర్ ఏర్పాటు చేయండి

### ఎస్‌టిటెలీ మీడియా ఇన్వెస్టిమెంట్స్ హెడ్ రీతూ మెహ్లోవత్‌తో లోకేష్ భేటీ




**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 29, ప్రభాత వార్త :** ఎస్ టి టెలీమీడియా ఇన్వెస్టిమెంట్స్ (ఇండియా) హెడ్ రీతూ మెహ్లోవత్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్ లో భేటీ అయ్యారు. (సింగపూర్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎస్ టి టెలీమీడియా వ్యూహాత్మక పెట్టుబడి సంస్థ. కమ్యూనికేషన్స్, మీడియా, డేటా సెంటర్లు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీలలో ప్రపంచవ్యాప్త పోర్ట్ ఫోలియోను కలిగి ఉంది.) ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ భారత్ లో కార్యకలాపాలను రెట్టింపు చేయాలని భావిస్తున్నందున డాటా సిటీగా ఆవిష్కృతమవుతున్న విశాఖపట్నంలో ఎస్ టి టెలీమీడియా గ్రీన్ ఎనర్జీ డాటా సెంటర్ ఏర్పాటు చేయండి అని కోరారు. ఉత్తర ప్రదేశ్ తరహాలో అత్యాధునిక డేటా సెంటర్లు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన, ఆప్టిమైజేషన్ ద్వారా బలమైన పర్యావరణ వ్యవస్థను ఏర్పాటుచేయడానికి ఎపి ప్రభుత్వంతో కలసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు. రీతూ మెహ్లోవత్ స్పందిస్తూ భారత్‌లో తాము ప్రస్తుతం 10 ప్రధాన నగరాల్లో 311 మెగా వాట్ల క్రిటికల్ ఐటి లోడ్ తో 30 డాటా సెంటర్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత్‌లో తమ డాటా సెంటర్ల సామర్థ్యాన్ని 550 మెగా వాట్లకు పెంచాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను సంస్థ ఉన్నతస్థాయి బృందం దృష్టికి తీసుకెళ్లి, నిర్ణయం తీసుకుంటామని రీతూ మెహ్లోవత్ తెలిపారు.

# సరసమైన ధరలకు సాంప్రదాయ ఆహారం

### తిరుమలలో ఏర్పాటుకానున్న బ్రాండెడ్ హోటళ్లు



**తిరుమల,జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** భక్తుల అవసరాలకు తగ్గట్లు నాణ్యమైన ,రుచితో కూడిన శుచిగా సాంప్రదాయం ఆహారం వడ్డించే పెద్ద హోటళ్ళు తిరుమలలో ఏర్పాటు కానున్నాయి. ఇం దుకోసం కొన్ని నిబంధనలతో ,ఖచ్చితంగా సాంప్ర దాయ వంటకాలనే తయారుచేయాలని టిటిడి అధికారులు టెండర్ల ద్వారా బ్రాండెడ్ హోటళ్ళను ఎంపికచేశారు. ప్రస్తుతం ఐదు హోటళ్ళకు నిబంధనలమేరకు అనుమతించారు. తిరుమలలోని పద్మావతినగర్ ఏరియా, మ్యూజియం ప్రాంతం, కల్యాణకట్టకు సమీపంలోని వాటర్‌ఫౌంటైన్ ప్రాంతంలో గతంలో కొందరు వ్యాపారులు నడిపిన హోటళ్ళు ఇప్పుడు కొత్తగా బ్రాండెడ్ హోటళ్ల యాజమాన్యం చేతిలోకి వెళ్ళాయి. గతంలో శ్రీవత్స హోటల్‌ను ప్రస్తుతం చెన్నై అడయార్ ఆనంద్‌భవన్ యాజమాన్యం, కౌస్తుభం వద్ద టిటిడి స్వాధీనం చేసుకున్న హోటల్‌ను హైదరాబాద్‌కు చెందిన దంతూర్ గ్రూఫ్ ఆఫ్ హోటల్స్ కు, సందీప్ మయూరా హోటల్‌ను హైదరాబాద్ ప్రెస్ట్ హస్పిటాలిటీ యాజమాన్యంకు, ఎస్వీగెస్ట్‌హౌస్, సారంగి పేరుతో ఉన్న హోటళ్ళను ముంబైకు చెందిన శ్రీసుఖ్‌సాగర్ హస్పిటాలిటీ సర్వీసెస్ కు, సప్తగిరి హోటల్‌ను గుజరాత్ సంకల్ప రిక్రియేషన్ యాజమాన్యం చేతికి అప్పగించారు. ఈ హోటళ్ళన్నీ వ్యాపారధోరణితోకాకుండా సేవాభావంతో భక్తులకు సేవలందించాలని టిటిడి అధికారుల సూచన. సాధారణంగానే తిరుమలలో ఏ వ్యాపారాలైన భక్తుల అవసరాలు, వారి కోసం నడుస్తున్నవే. పూర్తిగా భక్తులపైనే ఆధారపడి హోటళ్ళు, టీదుకాణాలు, ఇతరత్రా వ్యాపారాలు జరుగుతాయి. గతంలో తిరుమలలో పెద్దపెద్దహోటళ్ళు ఉన్నా వాటిల్లో నాణ్యమైన ఆహారం లేదని, ధరలు అధికంగా ఉండేవని భక్తులు ఫిర్యాదులు. అంతేగాక టిటిడి అధికారుల తనిఖీల్లోనూ శుచి,రుచి లేదని తేల్చారు. దీంతో కొన్ని హోటళ్ళను మూసివేయగా మరికొన్ని హోటళ్ళు టెండర్లు పూర్తయి తిరిగి స్థానికులకు అప్పగించలేదు. ఆ పెద్ద ఐదు హోటళ్ళను ఇప్పుడు బ్రాండెడ్,విశ్వాసమున్న సాంప్రదాయ భోజనాలు తయారుచేసి అందించాలని సూచనలతో ఏర్పాటుకు ముందుకువచ్చాయి. తిరుమలలో మూడు వరకు పెద్ద హోటళ్ళు, 10వరకు జనతా క్యాంటీన్లు, 20వరకు ఫాస్ట్‌పుడ్ కేంద్రాలు నడుస్తున్నాయి. వీటిల్లో కూడా అధిక ధరలు, ఉత్తరభారతదేశం చైనీస్, గోబీ వంటి ఆహారం పదార్థాలు రంగులతో తయారుచేసి భక్తులకు వడ్డిస్తున్నారనేది ఫిర్యాదులు,. దీనిపై అందిన సమాచారంతో టిటిడి ఇప్పటికే తిరుమలలో చైనీస్ ఫుడ్స్, గోబీ, నూడిల్స్,ఫ్రైడ్ రైస్‌లకు అనుమతించలేదు. పూర్తిగా శాఖాహారం, దక్షిణబారతదేశ వంటకాలతోనే సేవాభావంతో హోటళ్ళు నడపాలనేది టిటిడి ధ్యేయం. తిరుమలకొండపైకి కూరగాయలు, బియ్యం, పప్పులు, చివరకు పాలు,గాజుసీసాల్లో తాగేనీరు కూడా ఘాట్‌లో రవాణా భారం కూడా భక్తులపైనే మోపుతారు. ఒకలీటర్ మంచినీటి సీసా 20రూపాయలకే లభిస్తుండగా తిరుమలలో గాజుసీసా నీటిని 30-35రూపాయలకు విక్రయిస్తున్నారు. సీసాతో బాటు 65రూపాయలకు భక్తులకు అంటగడుతున్నారు. సీసా తిరిగి ఇస్తే కొన్ని చోట్ల 30 రూపాయలు వెనక్కు ఇస్తారు. దీన్నిబట్టి లీటరునీటి ధర 35రూపాయల వరకు భక్తులకు దోపిడీనే. అలాంటిది అవసరమైన ఆహారపదార్థాల ముడిసరుకులు తిరుమలకు రవాణా చేసుకున్నా మరీ రానున్న రోజుల్లో ఈ పెద్ద హోటళ్ళలో భోజనాలు, అల్పాహారాలు ఏ మేరకు ధరలు నిర్ణయిస్తారనేది చూడాల్సిందే.

## 11 కేజీల 400గ్రా. బంగారం చోరీ

### ఎస్‌బిఐలో మొత్తం 10 కోట్లకు లెక్కలు

**హిందూపురం, జులై 29 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సం చలనం కలిగిస్తున్న హిందూపురం తూముకుంటలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దోపిడీ ఘటనలో మొ త్తం బంగారు ఆభరణాలు 11కేజీల 400 గ్రాములు చోరీకి గురైనట్లు బ్యాంక్ అధికారులు లెక్కలు తేల్చారు. వీటి విలువ 13కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. అదేవిధంగా నగదు రూ 37.92 లక్షలు దొం గలు ఎత్తుకెళ్లారు. దోపిడీ ఘటన సమాచారం వచ్చిన ప్పటి నుంచి రెండు రోజులుగా బ్యాంకు వద్ద డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగిస్తున్నారు. కుద వపెట్టిన బంగారు ఆభరణాలు ఒక్కోటి ఒక్కో క్యారెట్ టచ్‌లు ఉంటాయని కావున బంగారు ఆభరణాలు విలు వ రూ.9.57కోట్లు ఉండవచ్చని ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. బ్యాంకు వద్ద మంగళవారం డిఎస్పి విలేక రులతో మాట్లాడుతూ సేఫ్ లాకర్‌లో ఉంచిన భారీ నగదు బంగారు ఆభరణాలు చోరీ చేసిన దుండగులు లాకర్ దిగువ భాగంలో ఉన్న మరో పెట్టెను తెరిచేందుకు విఫలయత్నం చేశారని చెప్పారు. గ్యాస్ కట్టర్‌తో దానిని తెరిచేందుకు ప్రయత్నించిన అది అందకపోవడంతో ఫలితం వారికి దక్కలేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 25/టిఓ/2025-26, తేది: 26.07.2025
కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం పరిధిలోని 01 పనికి గాను రూ.20.00/1.84 (Part-B) లక్షలకు JJM నిధులతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. 1 పనికి టెండర్లు తీసుకొనుటకు ఆఖరి తేది: 06.08.2025 సా.4.00గం.ల వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో సందర్శించగలరు. ఫోన్: 9441148974.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం.
DIPR.NO. 17126/CL/ADVT/1/1/2022-23 తేది: 29.07.2025

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**దగదర్తి (నెల్లూరు), జూలై 29, ప్రభాతవార్త :** దగదర్తి గ్రామానికి చెందిన మారుపూడి భాస్కర్ సున్నబట్టి రాచర్లపాడు హైవే రహదారి మార్గమధ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బంధువులు చెప్పిన సమాచారం మేరకు మృతుడు భాస్కర్ బోగోలు మండలం నాగులవరం గ్రామ పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి దగదర్తి నుంచి రాచర్లపాడు మోటార్ బైక్‌పై బంధువుల నివాసానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగిందని, బంధువులు తెలిపారు. దగదర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై జంపని కుమార్ దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

NOTICE
MAHADHAN

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited, brings to you the following imported & Indigenous 100% Water Soluble Mixture of Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Sr. No. | Particulars / Grade | NPK 14:25:10 | NPKS 9:6:31:8 | NPK 24:24:0 | NPK 0:40:40 | NPK 12:30:20 |
|---|---|---|---|---|---|---|
| 1 | Moisture percent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen percent by weight, minimum | 14 | 9 | 24 | 0 | 12 |
| 3 | Total Phosphorous and water soluble phosphorous (as $P_2O_5$) percent by weight, minimum | 25 | 6 | 24 | 40 | 30 |
| 4 | Water Soluble Potassium (as $K_2O$) percent by weight, minimum | 10 | 31 | 0 | 40 | 20 |
| 5 | Sulphur (as S) percent by weight, minimum | 0 | 8 | 0 | 0 | 0 |
| 6 | Total Chloride per cent by weight, maximum | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 7 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 8 | Sodium as NaCl per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 9 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 10 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 11 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

Salient Features:
1. 100% Water Soluble.
2. Improves quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

Packing : Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.
Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.

Manufactured / Imported & Marketed by -
MAHADHAN AGRITECH LIMITED
Registered Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036, Maharashtra.
www.mahadhan.co.in

నీ గురించి ప్రజలు ఏమనుకోవాలని కోరుకుంటారో అలా కావడానికి ప్రయత్నించడంలోనే జీవితానికి సార్థకత ఉంది.

-గౌతమ బుద్ధుడు

# విద్యార్థుల మానసిక ఆరోగ్యం పెంచలేమా?

**ఉపాధ్యాయులు, వార్డెన్లు మొదలైనవారు విద్యార్థులలో మానసిక క్షోభను గుర్తించి, సరిగ్గా స్పందించడానికి ఇది కీలకం. తల్లిదండ్రులు, సంరక్షకులను నిరంతరం అవగాహనా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. విద్యార్థులపై అనవసరమైన విద్యాఒత్తిడిని తగ్గించి ఇంట్లో సహాయక వాతావరణాన్ని ప్రోత్సహించడం ఈ సెషన్ల లక్ష్యం. లైంగిక వేధింపులు, ర్యాగింగ్ కులం, వర్గం, లింగం, లైంగిక ధోరణి, వైకల్యం, మతం లేదా జాతి ఆధారిత బెదిరింపులకు సంబంధించిన సంఘటనలను పరిష్కరించడానికి, గోప్యమైన అందుబాటులో ఉండే సమగ్ర ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను ఏర్పాటు చేయాలి. ఫిర్యాదుదారులు లేదా విజిల్ బ్లోయర్‌లపై ప్రతీకార చర్యలకు 'జీరోటాలరెన్స్ విధానం' ఉండాలి. ఇటువంటి కేసులలో మానసిక ఆరోగ్య నిపుణులకు తక్షణ రెఫరల్ తప్పనిసరి. ఫిర్యాదులపై సకాలంలో లేదా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైతే ప్రత్యేకించి అటు వంటి నిర్లక్ష్యం విద్యార్థి ఆత్మహత్యకు లేదా స్వీయహానికీ దారితీస్తే, అది 'సంస్థాగత దోషం'గా పరిగణించబడుతుంది.**

డి జె మోహన రావు

కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లలో మార్కుల కోసం, ర్యాంకుల కోసం జరిగే తీవ్రమైన పోటీలో ఎంతోమంది యువత తమ చిరునవ్వులు పోగొట్టుకుంటున్నారు. వారి మనసులలో పేరుకుపోయిన ఒత్తిడి, బయటకు చెప్పుకోలేని బాధ, చివరికి ప్రాణాలు తీసుకోవడానికి దారితీస్తోంది. ఈ భయంకరమైన పరిస్థితిని గుర్తించిన సుప్రీంకోర్టు 25జూలై 2025 న కీలకమైన తీర్పు ఇచ్చింది. 'నేర్చుకోవడంలో ఆనందం పోయి, ర్యాంకులు, ఫలితాలు, నిరంతర పోటీ ఆందోళనగా మారిపోయింది' అని న్యాయమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై మద్దతు ఇవ్వడానికి, ఆత్మహత్యలను నివారించడానికి దేశంలో సమగ్రమైన, అమలు చేయదగిన చట్టపరమైన నియంత్రణలు లేవని కోర్టు లోతుగా విశ్లేషించింది. విద్యార్థుల ఆత్మహత్యలను ఆపడానికి 15 ముఖ్యమైన సూత్రాలతో కూడిన ఒక ప్రణాళికను ప్రకటించింది. విద్య అంటే కేవలం చదువు మాత్రమే కాదు, పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని ఈ తీర్పు తేటతెల్లం చేసింది. జాతీయ నేర గణాంక సంస్థ 2022 నాటి 'యాక్సిడెంటల్ డెత్స్ అండ్ సూసైడ్స్ ఇన్ ఇండియా' నివేదిక మన దేశంలో ఆత్మహత్య చేసుకున్న వారిలో 7.6 మంది విద్యార్థులే అని పేర్కొంది. 2022లో సుమారు 13,044 మంది విద్యార్థులు తమ ప్రాణాలు తీసుకున్నారు. వీరిలో 2,248 మంది కేవలం పరీక్షలలో ఫెయిల్ అవడం వల్లే చనిపోయారని స్పష్టం చేసింది. 2001లో 5,425 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా 2022 నాటికి ఈ సంఖ్య 13,044కి చేరింది. నియంత్రణ లేని కోచింగ్ పరిశ్రమ ఎలా యువత జీవితాలను ప్రమాదంలో పడేస్తుందో విశ్లేషిస్తుంది. ఈ తీర్పునకు తక్షణ కారణం, సుక్దేబ్ సాహా అనే ఒక తండ్రి తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై చేసిన పోరాటం. విశాఖపట్నంలోని ఒక కోచింగ్ సెంటర్‌లో నీట్ కోసం చదువుతున్న అతని 17ఏళ్ల కుమార్తె 2023 జూలై 14న హాస్టల్ పైకప్పు నుండి పడిపోయి అనుమానాస్పదంగా మరణించింది. ఈ సంఘటనపై పోలీసులు సరిగా విచారించడం లేదని కోచింగ్ సెంటర్ యాజమాన్యం నిజాలను దాచిపెడుతోందని ఆరోపిస్తూ సాహా హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ న్యాయం జరగకపోవడంతో చివరికి సుప్రీంకోర్టుకు వచ్చారు. ఈ కేసును విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్‌మెహతా ధర్మాసనం, ఆ ఒక్క సంఘటనను కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా అది దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక సంక్షోభానికి, విద్యావ్యవస్థలోని 'వ్యవస్థాగత లోపం'కు నిదర్శనంగా విశ్లేషించింది. పోలీసు దర్యాప్తులో 'లోతైన లోపాలు' ఉన్నాయని, 'కీలక ఆధారాలను దాచిపెట్టే అవకాశం' ఉందని గమనించి సీబీఐ విచారణకు ఆదేశించడం ద్వారా వ్యవస్థల మధ్య జవాబుదారీతనం లేకపోవడంపైనా కోర్టు పరోక్షంగా దృష్టి సారించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21,జీవించేహక్కు పరిధిలో మానసిక ఆరోగ్యం ఒక అంతర్భాగమని కోర్టు స్పష్టంచేసింది. ఈ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అందుకే ఈ ఆదేశాలను జారీచేయాల్సి వచ్చిందని పేర్కొంది. విద్యార్థుల సమస్యలు విద్యా సంస్థలు పట్టించుకోకపోయినా, ఆ నిర్లక్ష్యం ఆత్మహత్యకు దారితీస్తే, ఆ సంస్థలే బాధ్యత



వహించాలని సుప్రీంకోర్టు గట్టిగా హెచ్చరించింది. ఈ తీర్పు విద్యార్థుల మానసిక ఆరోగ్యం శ్రేయస్సును కాపాడటానికి ఒక బహుళరంగ విధానాన్ని ప్రతిబింబిస్తుంది.ప్రతి సూత్రం ఒక నిర్దిష్ట సమస్యను పరిష్కరించడానికి రూపొందించబడింది. అన్ని విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు ఒకే రకమైన మానసిక ఆరోగ్య విధానాన్ని పాటించాలి.ఇది దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్యానికి ఒక ప్రామాణిక విధానాన్ని ఏర్పాటు చేయాలి. 100 మందికి పైగా విద్యార్థులున్న ప్రతి విద్యా సంస్థలో కనీసం ఒక అర్హత కలిగిన కౌన్సెలర్, సైకాలజిస్ట్‌ను తప్పనిసరిగా నియమించాలి. చిన్న సంస్థలు తగినంత మంది కౌన్సెలర్‌లు ఉండేలా చూసుకోవాలి. పరీక్షా సమయాల్లో విద్యార్థి బృందాలకు మెంటార్‌లను కేటాయించాలి. మానసిక ఆరోగ్య సేవలు, స్థానిక ఆసుపత్రులు, ఆత్మహత్య నివారణ హెల్ప్‌లైన్‌లకు తక్షణ రెఫరల్ కోసం అన్ని విద్యా సంస్థలు ప్రోటోకాల్‌లను ఏర్పాటు చేయాలి. ఇది అత్యవసర పరిస్థితుల్లో త్వరగా చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుంది. టెలీమానస్, ఆత్మహత్యల నివారణ హెల్ప్‌లైన్ నంబర్‌లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్‌సైట్‌లలో పెద్ద అక్షరాలతో ప్రముఖంగా ప్రదర్శించాలి. బోధన, బోధనేతర సిబ్బంది అందరూ కనీసం సంవత్సరానికి రెండుసార్లు ధృవీకరించబడిన మానసిక ఆరోగ్య నిపుణులచే శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక ప్రథమ చికిత్స, ఆత్మహత్య సంకేతాలను గుర్తించడం, స్వీయహానిని ఎదుర్కోవడం, రెఫరల్ విధానాలు ఉండాలి. ఉపాధ్యాయులు, వార్డెన్లు మొదలైనవారు విద్యార్థులలో మానసిక క్షోభను గుర్తించి, సరిగ్గా స్పందించడానికి ఇది కీలకం. తల్లిదండ్రులు, సంరక్షకులను నిరంతరం అవగాహనా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. విద్యార్థులపై అనవసరమైన విద్యాఒత్తిడిని తగ్గించి ఇంట్లో సహాయక వాతావరణాన్ని ప్రోత్సహించడం ఈ సెషన్ల లక్ష్యం. లైంగిక వేధింపులు, ర్యాగింగ్‌కులం, వర్గం, లింగం, లైంగిక ధోరణి, వైకల్యం, మతం లేదా జాతి ఆధారిత బెదిరింపులకు సంబంధించిన సంఘటనలను పరిష్కరించడానికి, గోప్యమైన అందుబాటులో ఉండే సమగ్ర ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను ఏర్పాటు చేయాలి. ఫిర్యాదుదారులు లేదా విజిల్‌బ్లోయర్ లపై ప్రతీకార చర్యలకు 'జీరోటాలరెన్స్ విధానం' ఉండాలి. ఇటువంటి కేసులలో మానసిక ఆరోగ్యనిపుణులకు తక్షణ రెఫరల్ తప్పనిసరి. ఫిర్యాదులపై సకాలంలో లేదా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైతే ప్రత్యేకించి అటు వంటి నిర్లక్ష్యం విద్యార్థి ఆత్మహత్యకు లేదా స్వీయహానికీ దారితీస్తే, అది 'సంస్థాగత దోషం'గా పరిగణించబడుతుంది. ఇది నిర్వాహకులను నియంత్రణను చట్టపరమైన పరిణామాలకు బాధ్యులను చేస్తుంది. అన్ని హాస్టళ్ల ట్యాంపర్‌ప్రూఫ్ సీలింగ్ ఫ్యాన్‌లు, భద్రతా పరికరాలను అమర్చాలి. అలాగే ఆత్మ హత్యాయత్నాలను నిరోధించడానికి పైకప్పులు, బాల్కనీలు ఇతర ప్రమాదకర ప్రాంతాలకు ప్రవేశాన్ని నియంత్రించాలి. విద్యాసంస్థలలో మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు పద్ధతులపై వార్షిక బాహ్యానిపుణులతో నిర్వహించాలి. ఆత్మహత్యాయత్నాన్నిజిల్లా అధికారులకు అధికారికంగానివేదించాలి. సంస్థలు అంతర్గత విచారణలు నిర్వహించి,నివారణ చర్యలను నమోదుచేయాలి. ఇది పారదర్శకతను పెంచుతుంది. బాధ్యతను నిర్ధారిస్తుంది.విద్యార్థుల ఆత్మహత్యలు, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన డేటాను సేకరించడానికి, విశ్లేషించడానికి ఒక జాతీయ డేటాబేస్‌ను ఏర్పాటు చేయాలని పరోక్షంగా ఈ తీర్పు సూచిస్తుంది.చివరగా అన్నిరాష్ట్రాలు, కేంద్ర పాలితప్రాంతాలు రెండు నెలల్లోగా ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల నమోదు, నియంత్రణ, పర్యవేక్షణకు నిబంధనలను నోటిఫై చేయాలి. ఈ నిబంధనలు విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్య రక్షణలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఇది కోచింగ్ సెంటర్ల అదుపులేని వృద్ధిని,వాటిలో నెలకొన్న ఒత్తిడిని పరిష్కరించడానికి ఒక కీలకమైన చట్టపరమైన చర్య.ఈ మార్గదర్శకాల విజయం వాటిని ఎంత పకడ్బందీగా అమలుచేస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది.కేవలం మార్కుల వెనుక పరిగెత్తేధోరణిని వదిలిపెట్టి, మానసిక స్థితిస్థాపకతనుప్రోత్సహించే విద్యవైపు మళ్లినప్పుడే సాధ్యమవుతుంది. •

# మహిళల పథకంలో మగాళ్లెలా?

భారతదేశ చరిత్రలో ప్రభుత్వ పథకాలు ఎక్కడా లబ్దిదారులకు సజావుగా అందిన దాఖలాలు లేవు. ప్రభుత్వ పథకాలన్నాక తప్పుదారి పట్టడాలు, లబ్దిదారులకు సరిగా అందకపోవడాలు, వంటివన్నీ సర్వసాధారణమే. అయినా కొంతలో కొంత లబ్దిదారులకు అందుతున్నాయని, ఉచిత నగదు బదలీలు సైతం జనానికి చేరుతున్నాయని సరిపెట్టుకోవడమే ప్రభుత్వానికి ఊరట కలిగిస్తుంది.ఆ సంతృప్తి మాత్రమే ఆయా ప్రభుత్వాలను బతికిస్తుంది. కానీ ఏకంగా మూలం నుంచే లబ్దిదారుల కోత, అనర్హుల చేర్పు, మార్పులవంటి తమాషాలు జరిగి చివరికి ఆ పథకంలోని డొల్లతనం బయటపడేసరికి ఆ ప్రభుత్వాలే కించిత్తు విస్మయానికి గురవడం చూస్తుంటారు. ఇలాంటి వాటికి తాజాగా మహారాష్ట్రలో అమలవుతున్న 'లడ్కీ బహెన్ యోజన' పథకంలో కళ్లకు కట్టినట్లు కన్పిస్తున్నాయి. వీటన్నిటినీ సరిచేయకపోతే సామాన్య అతివలు బలైపోతారు. ప్రభుత్వం కల్పించే 'ఆసరా'కి దూరమవుతారు. దానాదీనా, 'మహాయుతి' ప్రభుత్వాన్ని అందలమెక్కించడానికి ఉపయోగపడిన ప్రాయోజిత ప్రతిష్టాత్మక పథకం. 'లడ్కీ బహెన్‌యోజన. అప్పట్లో ఇంతటి మంచి పథకం మళ్లీరాదనే అంచనాలతో ప్రభుత్వ నిజాయితీపై నమ్మకంతో ఆ ప్రభుత్వాన్ని మళ్లీ పట్టం కట్టారు. పాలకపెద్దలు అటునిటుగా మారినా 'కూటమి' తన లక్ష్యాన్ని చేరుకోగలిగింది. నిజానికి ఇరుగు పొరుగు రాష్ట్రాలు కూడా మహిళల కోసం వేర్వేరు పేర్లతో విశేషలబ్దినందించే పథకాలను అందిస్తున్నాయి. అయినా ఎందుచేతనో 'లడ్కీ బెహన్' పథకానికి ఎనలేని ఆదరణ లభించింది. కాగా అక్రమ విధానాలతో ఆ పథకం ఎంత భ్రష్టుపట్టిందో తాజాగా బయటపడింది. అర్హులైన మహిళలకు నెలకు 1500 రూపాయలు అందించే పథకమిది. దీనికి 21 నుంచి 65 సంవత్సరాలున్న మహిళలను ఎంపిక చేసి వారికి మాత్రమే నగదు పథకంగా అందిస్తుండగా అందులో లెక్కకు మించి మగాళ్ల పేర్లు చోటు చేసుకున్నాయి. ఈపథకంలో 24.1 మిలియన్ల మంది మహిళలు అర్హులుగా చేసి ఇంతవరకు రూ. 21.44 కోట్ల మేరకు నగదును వారి ఖాతాల్లోకి బదలీ చేశారు. సాధారణంగా ఒకే ఇంట్లో ఇద్దరు మహిళలుంటే వారిద్దరికీ చెరో 15 వందల రూపాయలు ముట్టచెప్పారు. కాగా చాన్నాళ్లకు ప్రభుత్వానికి జ్ఞానోదయమై ఆయా లబ్ధి దారుల చెకింగ్‌లో దాదాపు 14.298 మంది మగాళ్లు తప్పుడు గుర్తింపు ద్వారా నెలనెలా ఆర్థికసాయం పొందా రని తేలింది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఈ పథకం ప్రవేశపెట్టినా మగాళ్లు కూడా ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేయడం, ఆ వెంటనే అప్రూవ్ కావడం విశేషం. ఇలా ఎంతో ఆశ్చర్యంగా ఆన్‌లైన్‌లో మగాళ్లు ఆడవారి జాబితాలో ఏకంగా పదినెలలపాటు లబ్ధి పొందారు. ఎవరూ కిమ్మనలేదు. లక్ష్మీదేవి తలుపు తడితే ఆహ్వానిం చకుండా ఉండగలరా! అయితే వారి దరఖాస్తులు ఎలా అనుమతించబడినవో మిలియన్‌డాలర్ల ప్రశ్న. ఈ'మహా' మాయగాళ్లు 'ఫేక్‌ఐడి'లు సృష్టించి ఈ పథకంలో చేరిపో యారు. ప్రతి దరఖాస్తులో జండర్, ఫొటో, పేరు ఉం టాయి. ఏదోఒక 'సెర్చ్'లో అలాంటి ఫేక్ అప్లికేషన్‌లను వడకట్టవచ్చు. కానీ 'మహా'లో ఏం జరిగిందో విశ్లేషించాలంటే ప్రత్యేక దర్యాప్తు అవసరమే. మహిళలుగా తమ పేర్లు నమోదు చేసుకొని లబ్ధిపొందిన మగాళ్లను 'ది ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్'వారు ఎలాగో పసికట్టారు. వారి గుట్టురట్టు చేశారు. ఇలాంటివి ఒక్కొక్కటిగా బయటపడి ఆ పథకంలోని డొల్లతనం బయటపడింది. పథకం మంచిదే. మహిళల ఆర్థిక స్వావ లంబన కల్పించే మార్గాల అన్వేషణ ఆహ్వానించదగినదే. ఈ నేపథ్యంలోనే మహిళలకు కొద్దో గొప్పో నగదు సహాయం అందించడమూ మంచి ఉద్దేశమే! కానీ ఈ పథకం కింద లబ్ధిపొందే వారిలో ఫోర్ వీలర్‌లు ఉన్నవారు 1.62లక్షల మంది మహిళలు కూడా ఉన్నారు. కేవలం పేదల కోసం నిర్దేశించబడిన ఈ పథకం కింద అధికా దాయాల వారి పేర్లుకూడా అర్హత పొందడం విస్మయం కలిగిస్తోంది. గరిష్ట వయోపరిమితిని 65 ఏళ్లని నిర్ణయించినా అంతకన్నా వయసున్న మహిళలు కూడా ఈ పథక లబ్దిదారుల్లో కనపడతారు. వారి సంఖ్య 2.87 లక్షల మంది. సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్‌లో వడపోతలు సాధ్యమే. కానీ వాటన్నిటినీ దాటుకుని అనర్హులు ఎలా అర్హులయ్యారో తేల్చడం శ్రమతో కూడుకున్న పనే. ఇలా అనర్హుల జాబితాకు ఆర్థిక సహాయం పేరిట రూ. 431.7 కోట్ల నష్టం వాటిల్లుతోందని మహారాష్ట్ర ప్రభుత్వం లెక్క తేల్చింది. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు చేయనున్నట్లు ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రకటించారు. ఈ పథకమే లోపభూయిష్టమైనదని విపక్షాలు దుమ్మెత్తి పోస్తుండడం ఇప్పుడు ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. ఇవన్నీ విపక్షాల అన్వేషణలో బయటపడినవి కాదు. ఆ రాష్ట్ర మహిళాశిశు అభివృద్ధి శాఖ (డబ్ల్యుసిడి) ఆడిట్‌లో వెల్లడైనందున పూర్తి సాక్ష్యాధారాలు నమోదైనవే కావడం వల్ల ప్రభుత్వ పెద్దలు నోరెత్తలేకపోతున్నారు. 'ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ'ను తప్పుదారి పట్టించడం సాధ్యమా? లేక ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే వ్యవహారంలో ఎవరి హస్తమైనా ఉందేమో చిత్తశుద్ధితో తెలుసుకోవాల్సిందే. భారీ సంఖ్యలో పలు రకాలుగా పలు వ్యూహాలతో అనర్హుల జాబితా 'కొండ వీడు చాంతాడు' పెరిగిపోవడంతో ఇంతదాక ప్రభుత్వ ఖజానాకు భారం పడింది. అనర్హులకందిన ఆర్థిక లబ్ది దుర్వినియోగమే కదా! అనర్హులకు తాత్కాలికంగా నిధుల జమ ఆపివేశారు. అక్రమ మార్గాల ద్వారా ఆర్థిక ప్రయోజనాలు పొందిన మోసపూరిత లబ్దిదారులపై చర్యలు తీసుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ప్రతి వాడు ఓర్పుతో ఉండలేడు. అలా ఉన్నవాడే తనను తాను జయించగలడు. ఓర్పు లేకపోవడం ఒకరకమైన దౌర్జన్యం. అది ప్రజాస్వామ్య ప్రగతికి అవరోధం.



మహాత్మా గాంధీ

జీవితంలో సంతృప్తిపడడం నేర్చుకున్న వ్యక్తి ఎప్పుడూ ఆనందంగానే ఉంటాడు. అది చేతకాని వ్యక్తి ఎప్పుడూ దుఃఖానికి గురవుతూనే ఉంటాడు.



జార్జ్ ఇలియట్

## ప్రజావాక్కు



### చర్చలా, కొట్లాటలా?

టి.వీలలో ప్రసారమయ్యే డిబేట్లలో అన్నిపార్టీల ప్రతినిధులు, రాజకీయవిశ్లేషకులు పాల్గొంటారు. యాంకర్లు అడిగే ప్రశ్నలకువారు సమాధానం చెప్పాలి.కానీ వారిలో క్రమశిక్షణ లోపిస్తోంది. ఒకరు మాట్లాడుతుంటే మరోకరు అనవసరంగా కలగజేసుకుని గట్టిగా మాట్లాడుతుంటారు. అప్పుడప్పుడు మూడో వ్యక్తి కూడా తన అభిప్రాయాన్ని వెలుబుచ్చుతుంటారు. ఒకరి తరువాత ఒకరు మాట్లాడాలని తాను వారికి మరల అవకాశమిస్తానని యాంకర్లు మర్యాదగా మందలిస్తున్నా వినిపించుకోరు. టి.వి.ల ముందు కూర్చుని వినేవారికి ఈ గోల భరించ లేనంతగా ఉన్నది.వినేవారి మనోభావాలు యిలా ఉన్నాయని యాంకర్లు ముందుగా ఈ లేఖను వారికి చదివి చెప్పి దారిలోకి తేవటానికి ప్రయత్నించాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### హరిద్వార్ ఘటన బాధాకరం

**ఉత్తరాఖండ్‌లోని** పవిత్ర నగరం హరిద్వార్‌లోని మానస దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ఎనిమిది మంది మరణించడం బాధాకరం. అనేక మంది భక్తులు గాయపడడం అందరిని కలచి వేసింది. ప్రధాన ఆలయానికి వెళ్లే ఆలయ రహదారిపై మెట్లపై తొక్కిసలాట జరిగిందని తెలుస్తుంది. విద్యుత్ షాక్ పుకార్లు జనంలో భయాందోళనలకు కారణమయ్యాయని,తొక్కిసలాటకు దారితీసిందని అంటున్నారు. తొక్కిసలాట జరగడానికి ముందే మానసాదేవి ఆలయం వద్ద భారీ జనసమూహం గుమిగూడిందని అంటున్నారు. మరో మారు ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### వ్యవసాయమే ప్రాణాధారం

ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజనా వాటర్ షెడ్ కార్యక్రమం అనేది బహుళ ఉపయోగకరంగా రైతులకు ఉండనుంది. దీని ముఖ్య ఉద్దేశం నీటీని ఒడిసిపెట్టడమే. దాని ద్వారా దిగుబడిని పెంచడం అయితే నీటిని ఒడిసి పట్టడంతో పాటు రైతులకు ఉపయోగకరమైన పనిముట్లను దీని ద్వారా అందజేయనున్నారు.పైపులైన్‌లతో పాటు మందు పిచికారీ చేసే పంపులు వర్షాల నుండి కాపాడే టార్పాలిన్ కవర్ల వంటివి సబ్సిడీతో అందజేయాలి.

- భారత అవినాష్, జనగామ

### టిక్కెట్లపై రాయితీ పునరుద్ధరణ లేనట్లేనా?

**2019**వ సంవత్సరం వరకూ భారత రైల్వే శాఖ 60 సంవత్సరాలు నిండిన పురుషులకు 40శాతం, 58 సంవత్సరాలు నిండిన మహిళలకు 50శాతం రాయితీ టికెట్లపై అందించేది. అయితే 2020 సంవత్సరంలో కరోనా మహమ్మారి కారణంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రయోజనాలను తాత్కాలికంగా నిలిపివేసి ఇంతవరకూ ఆప్రయోజనాలను పునరుద్ధరించలేదు. అప్పట్లో ప్రజలు కరోనా పరిస్థితిని అర్థం చేసుకుని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించారు.ఇప్పుడు కరోనా మహమ్మారి పూర్తిగా తగ్గినాకూడా రాయితీలను పునరుద్ధరించకుండా ఈ ప్రయోజనాలకు శాశ్వతంగా స్వస్తి పలికేలా కనపడుతుంది. ప్రయాణికుల్లో చాలా మందివృద్ధులు,మధ్యతరగతి ఉద్యోగులు, తక్కువ వేతనదారుల వంటి సామాన్యులే ఎక్కువ. కేంద్రం ఇప్పటికే వందేభారత్, బుల్లెట్ రైళ్ల ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తోంది. 2023- 24 రైల్వే బడ్జెట్లో రూ. 2.4 లక్షల కోట్ల మూలధన వ్యయం కేటాయించారు. అంతటి భారీ బడ్జెట్ ఉన్నప్పుడు, వృద్ధులకు ఇచ్చే రాయితీలను కొనసాగించలేకపోవడం కేవలం నిధుల సమస్య కాదనిపిస్తుంది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి టికెట్ రాయితీలను పునరుద్ధరించాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### శుభ్ర పరుస్తూ ఉండాలి

**ప్రజలు** సంచరించే ప్రదేశాలను ప్రభుత్వ మున్సిపాలిటీ శాఖలు శుభ్ర పరుస్తూ ఉండాలి. ముఖ్యంగా పాఠశాలలు, దావాఖానాలు, బస్, రైల్వే స్టేషన్‌లు, రైతు మార్కెట్లు , సినిమా హాళ్లు, హోటళ్ళు,దేవాలయాలు,సందర్శనా ప్రదేశాలు,ప్రభుత్వ కార్యాలయాలు, పారిశ్రామిక కర్మాగారాలు, గిడ్డంగులు తదితర ప్రజలు సంచరించే ప్రదేశాలను శుభ్ర పరిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.అప్పుడే స్వచ్ఛ భారత్ సాధ్యమవుతుంది.

-డి చాంద్ బాషా, కర్నూలు

### ఉపాధ్యాయులను నియమించాలి

**జూనియర్** కళాశాల, హై స్కూల్ ఒకే చోట ఉన్న ప్రాంతంలో గురుకులాల్లో లెక్చరర్ కు కళాశాల స్థాయిలో మాత్రమే టీచింగ్ చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. లెక్చరర్‌కు చిన్నచిన్న క్లాస్ బోధించడానికి పంపవద్దు. ఉన్నతస్థాయి విద్యార్థులకు బోధించడానికి పంపించాలి. కనుక లెక్చరర్స్‌ను ఇంటర్ చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి విజ్ఞానం అభివృద్ధికి మాత్రమే వినియోగించాలి.

-రాపాక రవీందర్, జనగాం

# ఇజ్రాయెల్‌ను ఒంటరి చేయడమే ఏకైక మార్గం!


మహమ్మద్ ఆరిఫ్

గాజాలో ఇజ్రాయెల్ సామూహిక నరమేధానికి పాల్పడుతున్నది. ఒక జాతి మొత్తాన్ని సంహరించేలా.. చిన్నారులు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా రోజుకు వందలాది మందిని హత్య చేస్తున్నది. మానవతాసహాయం, ఆహారం, వైద్య కోసం ఎదురుచూస్తున్న వారిపై సైతం బుల్లెట్లు, బాంబుల వర్షం కురిపిస్తున్నది. దీంతో 2023 అక్టోబర్ నుంచి సుమారు 6080 వేల మందివరకు మరణించారని గాజా ఆరోగ్యమంత్రిత్వ శాఖ, నేచర్ నివేదికల ద్వారా స్పష్టమవుతున్నది. ఇందులో సుమారు 18 వేల మంది చిన్నారులు ఉండగా, 15 వేల కంటే ఎక్కువ మంది మహిళలున్నారు. రెండు వేల మంది వరకు వృద్ధులు ఉన్నట్టు అంచనా. గాజాలో మరణించిన వారిలో 59.1 శాతం మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఉన్నారని లాన్సెట్ ఒక నివేదికలో స్పష్టం చేసింది. ఇజ్రాయెల్ విధించిన బ్లాకేడ్ వల్ల ఆహారం, నీరు, ఇంధనం, వైద్య సామాగ్రి వంటి ప్రాథమిక అవసరాలు కూడా గాజాకు అందడం లేదు. దీని వల్ల ఆకలి చావులు, వ్యాధులు విస్తరిస్తున్నాయి. ఇప్పటికే వందలాది మంది ఆకలితో మరణించినట్టు పలు రిపోర్టుల ద్వారా తెలుస్తున్నది. ఇందులోనూ 80శాతం మంది చిన్నారులు ఉండడం మనసులను కలచివేస్తున్నది. గత కొన్ని రోజుల్లో ఆహార సహాయ కేంద్రాల వద్ద ఇజ్రాయెల్ సైనికులు జరిపిన కాల్పుల్లో 875 సాధారణ మంది పౌరులు మరణించారని ఐక్యరాజ్య సమితి నివేదించింది. అంతేకాకుండా సుమారు 19 లక్షల మంది నిర్వాసితులుగా మారారు. ఈ నేపథ్యంలో యుద్ధాన్ని వెంటనే ఆపాలని, మానవతా సహాయానికి అనుమతించాలని ఇజ్రాయెల్ పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఇటీవల 28 దేశాలు నిర్ణయించాయి. ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఇందులో ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, బెల్జియం తదితర దేశాలు ఉన్నాయి. కాగా, వీరి డిమాండ్‌ను ఇజ్రాయెల్ తిరస్కరించింది. దీన్ని బట్టి చూస్తే ఈ 28 దేశాలు ప్రకటనలకే పరిమితమైతే ఎలాంటి లాభం ఉండదని స్పష్టమవుతున్నది. ఇజ్రాయెల్‌పై తీవ్ర ఒత్తిడి తెచ్చేందుకు ఆ దేశాన్ని ఒంటరిచేసేలా కఠిన ఆంక్షలు విధించాల్సిన అవసరమున్నది. గాజాలో యుద్ధ విరామం, మానవతా సహా యం అందేలా ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెచ్చేలా ఇప్పటికే పలు దేశాలు మెల్లమెల్లగా చర్యలు మొదలుపెట్టాయి. ఇజ్రాయెల్ చర్యల కారణంగా వాణిజ్య ఒప్పందాన్ని సమీ క్షించాల్సిన అవసరముందని ఈయూ విదేశాంగ విధాన ప్రధాని కాజా కల్లాస్ ప్రకటించారు. యూకే ఇప్పటికే ఇజ్రా యెల్‌తో వాణిజ్య చర్చలను నిలిపివేసింది. ఇజ్రాయెల్‌కు ఆయుధ బదలీలు ఆపాలని యూఎన్ నిపుణులు సైతం హెచ్చరించారు. యూకే, మరి కొన్ని దేశాలు ఆయుధ లైసెన్సులను కొంతవరకు నిలిపివేశాయి. బెలిజ్ ఇజ్రాయెల్‌తో దౌత్యసంబంధాలను నిలిపివేసింది. ఐర్లాండ్, నార్వే, స్లోవేనియా,స్పెయిన్ 2024లో పాలస్తీనాను దేశంగా గుర్తించాయి. యూఎన్ జనరల్ అసెంబ్లీలో పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రోన్ కూడా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గాజాలో యుద్ధాన్ని ఆపడానికి, మానవతా సంక్షోభాన్ని నివారించడానికి ఇది చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు.అంటే ఫ్రాన్స్ జీ7దేశాల్లో పాలస్తీనాను దేశంగా గుర్తించే మొట్టమొదటి రాజ్యంగా నిలవనుంది. గాజాలో జెనోసైడ్‌ను నిరోధించేలా చర్యలు తీసుకోవాలని ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ ఇప్పటికే ఇజ్రాయెల్‌ను ఆదేశించింది.ఇజ్రాయెల్‌పై కఠినఆంక్షలు విధించడం ద్వారానే ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావచ్చు. ముందుగా ఆయుధాల ఎగుమతులపై పూర్తి నిషేధం విధించాలి. ప్రపంచ దేశాలు గాజా పునర్నిర్మాణానికి నిధులను కేటాయించడం ద్వారాదీర్ఘకాలిక సహాయాన్ని అందించవచ్చు. ఇది విద్య,ఆరోగ్యం, జీవనోపాధికి దోహదపడుతుంది. మరోవైపు అన్ని దేశాల ప్రజలు సైతం ఇజ్రాయెల్‌పై ఒత్తిడిపెంచే చర్యలకు సిద్ధం కావాల్సిన అవసరమున్నది. ఇది ఆయా దేశాలుతీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేయగలవు. గాజాలో నిరాయుధు లు, చిన్నారులపై జరుగుతున్న దాడులు, ఆకలి చావులు, మానవతా సంక్షోభాన్ని నివారించడానికి ఈ దేశాలు ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించే ధైర్యం చేయాలి. అప్పుడే గాజా ప్రజలకు న్యాయం సాధ్యమవుతుంది. •

# మనుషుల అక్రమ రవాణా అభివృద్ధికి ముప్పు

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచం నిత్య నూతన ప్రగతిని సాధిస్తున్నా, మానవతను మింగేసే చీకటి కార్యకలాపాలు ఇప్పటికీ సాగుతూనే ఉన్నాయి. వాటిలో అత్యంత భయంకరమైనదిగా గుర్తించదగ్గది మానవుల అక్రమ రవాణా. ఇది కేవలం నేరం మాత్రమే కాదు, మానవ హక్కులపై క్రూరమైన దాడి. ఆధునిక సమాజంలోనూ మనిషిని వస్తువుల్లా కొనుగోలు చేసి, అమ్మేసే తీరును తలచుకుంటే గుండె వేదనతో నిండిపోతుంది. దీనిని అరికట్టే సంకల్పానికి అంకితమైన రోజు - జూలై 30. ప్రపంచ వ్యక్తుల అక్రమ రవాణా నిరోధక దినోత్సవం. ఈ దినోత్సవం 2013లో ఐక్యరాజ్య సమితి ద్వారా అధికారికంగా స్థాపించబడింది. దీని ప్రధాన ఉద్దేశం మానవ రవాణాకు గురైన బాధితుల పట్ల మానవీయ దృక్కోణాన్ని పెంపొందించడం. ఈ నేరాన్ని అరికట్టడంలో అంతర్జాతీయ సమన్వయాన్ని బలోపేతం చేయడం. ప్రతి ఏడాది ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు కలిసి నేరానికి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తారు. మానవ అక్రమ రవాణా అనేది ఆధునిక బానిసత్వపు రూపం. ఇది బలహీనతను ఆయుధంగా మలిచే నేరం. ఆదరణ కరువైన, నిస్సహాయ మహిళలు, బాలికలు, వలస కార్మికులు, శరణార్థులు వంటి వర్గాలు ప్రధానంగా ఈ రకమైన దురాచారానికి గురవుతుంటారు. ఉద్యోగం, వివాహం, సినిమా అవకాశాలు, చదువు వంటి మాయ వాగ్దానాలతో వారినిమోసం చేసి, బలవంతపు శ్రమకు లేదా లైంగిక దోపిడీకి గురి చేస్తారు. యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 25 మిలియన్ల మంది ఈ నేరానికి గురవుతున్నారు. వారిలో సగానికి పైగా మహిళలు, బాలికలే. ఈ నేరంలో ఉపయోగించే పద్ధతులు అత్యంత కటువైనవి. మొదట మోసపూరితంగా ఉద్యోగం లేదా అవకాశంతో ఆకర్షించడం, తర్వాత వారిని బలవంతంగా తరలించడం, చివరకు వారి గమ్యం వారికి తెలియకుండానే వారిని గృహ దాస్యానికి లేదా వేశ్యావృత్తికి, ఎన్నో రకాల శారీరక, మానసిక దోపిడికి గురిచేయడం జరుగుతుంది. ఇది కేవలం దేశాల మధ్య జరగడం కాదు ఒకే రాష్ట్రం, నగరం, గ్రామంలో కూడా జరుగుతూనే ఉంది. నేరస్తులు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని, వారు సమాజంలో తమ ప్రాణాలను కాపాడుకునేందుకు ప్రయత్నించే దాకా వారి జీవితాలను నాశనం చేస్తారు. భారత దేశంలో కూడా మానవ అక్రమ రవాణా ఒక తీవ్రమైన సమస్య. ముఖ్యంగా తూర్పు,ఉత్తర భారతంలో వలస జీవనానికి వెళ్ళే బాలికలు, మహిళలు మాయ మాటలకు లోనై బానిసత్వ జీవితానికి బలవుతున్నారు. శిశు కార్మికులుగా, గృహోద్యోగులుగా, వేశ్యావృత్తిలో, మసాజ్ సెంటర్లలో వారి జీవితాలు శ్రమదమాదులను ఎదుర్కొంటున్నాయి. టెక్నాలజీ అభివృద్ధితో ఈ నేరానికి కొత్త మార్గాలు ఏర్పడ్డాయి. సోషల్ మీడియా, డేటింగ్ యాప్స్, ఫేక్‌వెబ్‌సైట్ల ద్వారా నేరస్తులు యువతను వలలోవేసి, వారి స్వేచ్ఛ



ను హరిస్తున్నారు. ప్రభుత్వాలు కొన్ని చట్టాలను తీసుకొచ్చినా, అమలులో సమర్థత లోపిస్తుంది.భారత దేశంలో2013 నాటి ఐపీసీ సెక్షన్ 370 ప్రకారం మానవ రవాణాపై తీవ్ర శిక్షలు ఉన్నా, నేరస్థులపై కేసులు నమోదు కావడం, విచారణ జరగడం, తీర్పు రావడం అన్నీ సమర్థవంతంగా జరగడం లేదు. 2018లో ప్రవేశపెట్టిన 'ట్రాఫికింగ్ ఆఫ్‌పర్సన్స్ బిల్లు' ఇంకా పూర్తిస్థాయిలో అమలులోకి రాలేదు. న్యాయ వ్యవస్థలో పటిష్టత లేకపోవడం, బాధితుల పట్ల మానవీయత లేకపోవడం, సమర్థవంతమైన పునరావాస చర్యలలోపం ఇవన్నీ ఈ సమస్యను పెంచుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రపంచ వ్యక్తుల అక్రమ రవాణా దినోత్సవం మరింత ప్రాధాన్యం సంతరించుకుంటుంది. ఇది ఒక అవగాహన కార్యక్రమం మాత్రమే కాదు ఓ సంఘటన, ఓ శంకుస్థాపన. బాధితుల పట్ల మానవీయతను పెంపొందించడానికి, సమాజాన్ని చైతన్య పరచడానికి ఇది ఒక అవకాశంగా మారుతుంది. బాధితుల గుర్తింపు, పునరావాసం, శిక్షణ, ఉపాధి కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, చట్ట అమలు దారులు సమష్టిగా కృషి చేయాలి.ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని గుర్తించాల్సిన సమయం ఇది.కుటుంబాల్లో పిల్లలతో బలమైన అనుబంధాన్ని నిర్మించడం, వారిలో భద్రతా భావం కల్పించడం, సోషల్ మీడియా వినియోగంపై జాగ్రత్తగా పర్యవేక్షించడం, సమాజంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వడం వంటి చర్యలు ప్రతి ఒక్కరూ చేపట్టాలి. బాధితులను చిన్నచూపు చూడకుండా, వారిని తిరిగి సామాజిక జీవనంలో నిలదొక్కుకునేలా చేయడం ఎంతో అవసరం. ఎన్.జి.ఓల భాగస్వామ్యంతో కౌన్సెలింగ్, విద్య,వృత్తి శిక్షణ, ఆశ్రయం వంటి సేవలను మరింత విస్తృతంగా అందించాలి. అంతర్జాతీయ స్థాయిలో సహకారం అవసరం. ఒక దేశంలో ప్రారంభమై, మరొక దేశంలో ముగిసే ఈ నేరాన్ని అరికట్టేందుకు దేశాల మధ్య సమాచారం, నిఘా, చట్టపరమైన సహకారం పెంచాల్సిన అవసరం ఉంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా డిజిటల్ ట్రాకింగ్, ఐడెంటిఫికేషన్ టూల్స్ ద్వారా బాధితులను గుర్తించడం, నేరగాళ్లను పట్టుకోవడం మరింత వేగవంతం చేయాలి. ఇది కేవలం ప్రభుత్వాల పని కాదు. మనలో ప్రతి ఒక్కరిలో మానవతా చైతన్యం కలిగితేనే అసలైన మార్పు వస్తుంది. మన చుట్టూ ఉన్న అన్యాయాలను నిశ్శబ్దంగా చూస్తూ ఉండకూడదు. బాధితుల పట్ల మన ఉదాసీనత కూడా ఓ నేరమే అవుతుంది. వాళ్లకి మద్దతు ఇవ్వడం,వారి గౌరవాన్ని పునరుద్ధరించడం మన మానవతా ధర్మం. ఈ దినోత్సవం సందేశం చాలా స్పష్టంగా ఉంది - మనిషి వస్తువు కాదు. అతడి, ఆమె స్వేచ్ఛను కొనలేరు, గౌరవాన్ని అమ్మలేరు. ఆధునిక ప్రపంచం అర్థవంతం కావా లంటే అందులో మానవత్వం ఉండాలి. మానవ అక్రమ రవాణా లాంటి దుర్మార్గాలు ఉండే వరకూ, మన సమాజం అభివృద్ధి చెందిందని చెప్పలేం. మానవ హక్కుల రక్షణకే గాక, మానవ విలువలు నిలబెట్టడానికి ఈ దినోత్సవం ఓ శక్తివంతమైన అవకాశంగా నిలుస్తుంది. ఈ పోరాటం మనం దరిది. ఇది బాధితుల కోసం మాత్రమే కాదు, మానవత్వం కోసం సాగుతున్న యుద్ధం. నిశ్శబ్దంగా బాధపడుతున్న వాళ్ల గళానికి ప్రతిధ్వనిగా మారండి. చీకటిలో చిక్కుకున్న మనుషుల కోసం ఒక వెలుగు రేఖవండి. ఎందుకంటే మనిషి బానిస కాదు. •

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పాక్‌ను వెనకేసుకొస్తే మీకేమొస్తుంది?





## విపక్షాలకు చురకలు వేసిన అమిత్‌షా

**న్యూఢిల్లీ,జూలై 29:** పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు మతం అడిగి మరీ కాల్చి చంపారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో వెల్లడించారు. ఇది అత్యంత దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయని, ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించడంతో పాటు వారు దేశం దాటకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్ సభలో చేపట్టిన చర్చలో హోంమంత్రి అమిత్ షా ఈ రోజు మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 22న ఉగ్రవాదుల ఆచూకీ తెలిసిందని, దాచిగామ్ సమీపంలోని మహదేవ్ కొండల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించామని చెప్పారు. దీంతో మహదేవ్ కొండల్లో గాలింపు చర్యలు చేపట్టి పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ షా తో పాటు ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు హతమార్చాయని వివరించారు. ఈ క్రమంలోనే తన ప్రసంగానికి పదేపదే అడ్డువస్తున్న ప్రతిపక్ష ఎంపిలకు అమిత్ షా చురకలంటించారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌నుఉద్దేశించి.. 'ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు' అంటూ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్‌ను వెనకేసుకు వస్తే మీకు ఏమొస్తుందంటూ ప్రతిపక్ష ఎంపీలను నిలదీశారు. పాకిస్థాన్‌తో మీరు చర్చలు జరుపుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఇటీవలి వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. పాక్‌ను రక్షిస్తే మీకు ఏమొస్తుందని ప్రశ్నించారు. ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని తాము వెల్లడిస్తే ఆధారమేంటని చిదంబరం ప్రశ్నిస్తున్నారని షా గుర్తుచేశారు. ఉగ్రవాదుల దగ్గర పాకిస్థాన్‌లో తయారైన చాక్లెట్లు దొరికాయని షా తెలిపారు. ప్రతిపక్ష ఎంపీలు పాకిస్థాన్‌ను ఎందుకు వెనకేసుకు వస్తున్నారని హోంమంత్రి నిలదీశారు. పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెడితే దేశ ప్రజలతో పాటు ప్రతిపక్ష నేతలూ హర్షం వ్యక్తం చేస్తారని తాము భావించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ప్రతిపక్ష ఎంపీల ప్రశ్నలు, చర్చలో వారి ప్రవర్తన చూస్తుంటే ఉగ్రవాదులను తుదముట్టించడం వారికి ఎలాంటి సంతోషాన్నికలిగించలేకపోయినట్లు తెలుస్తోందని అమిత్ షా ఆరోపించారు.

**అమిత్‌షా ప్రసంగానికి ప్రధానిమోడీ కితాబు!**

ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో చేసిన ప్రసంగంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ మహదేవ్, ఆపరేషన్ సిందూర్‌కీలకపాత్ర పోషించాయని ప్రధాని అన్నారు.

ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహదేవ్ గురించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో సుదీర్ఘ వివరణ ఇచ్చారని ప్రధాని మోడీ చెప్పారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తన ప్రసంగంలో సవివరంగా చెప్పారని ట్వీట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో అమిత్ షా ప్రసంగిస్తూ ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఉనికికి నెహ్రూనే కారణమని ఆరోపించారు. 1948లో భారత సైనిక దళాలు పీవోకేను చేజిక్కించుకునే స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రధాని ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించడంవల్ల ఆ అవకాశం చేజారిపోయిందని అమిత్ షా విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్‌కూడా నెహ్రూ చర్యలను వ్యతిరేకించారని గుర్తుచేశారు. తూర్పు పాకిస్తాన్ విమోచన యుద్ధం సమయంలోనూ పిఒకెను దక్కించుకునే అవకాశం వచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చేజార్చుకుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి లో భారత్ శాశ్వత సభ్యత్వాన్ని పొందలేకపోవడానికి కూడా నెహ్రూనే కారణమని అమిత్ షా ఆరోపించారు. నెహ్రూ నిర్ణయాలవల్లే మనకు ఇంకా భద్రతా మండలిలో శాశ్వత స్థానం దక్కలేదని చెప్పారు. యూఎన్ఎస్‌సిలో శాశ్వత సభ్యత్వం కోసం మోడీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని తెలిపారు. దేశంపై ఉగ్రవాదులు కుట్రలకు పాల్పడుతుంటే చూస్తూ కూర్చోవడానికి ప్రస్తుతం ఉన్నది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని, మోడీ ప్రభుత్వమని అమిత్ షా వ్యాఖ్యానించారు



## బీహార్ 'సర్'లో తప్పులుంటే జోక్యం తప్పదు..

### ఇసిని హెచ్చరించిన సుప్రీం కోర్టు

**పాట్నా, జూలై 29:** కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో బీహార్ ఓటర్ల జాబితాను సవరిస్తోంది. అయితే ఈ సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని, ఓటు నిలుపుకోవడం కోసం, కొత్తగా ఓటు హక్కు కోసం పౌరులు చూపించాల్సిన డాక్యుమెంట్ల జాబితాలో ఆధార్‌కార్డు, ఓటర్ ఐడి కార్డులను చేర్చలేదని పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్‌లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నదని, ఇసి చట్టప్రకారం పనిచేస్తుందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది.

అయితే ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్తఓటర్లను జాబితాలో చేర్చ డమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదని వ్యాఖ్యానించింది. భారీగా ఓట్లు తొలగింపునకు గురైతే మాత్రం తాము జోక్యం చేసుకుంటామని స్పష్టం చేసింది. బీహార్ ఓటర్ల జాబితా సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై వచ్చే నెల 12, 13 తేదీల్లో విచారిసామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ సవరించిన ఓటర్ల జాబితాను ప్రచురించనుందని, పాత జాబితాలోఉన్న అనేకమందిఓటర్లను ఈ జాబితా నుంచి తొలగించారని, దాంతో వారంతా తమ ఓటు హక్కును కోల్పోనున్నారని పిటిషనర్లు సుప్రీంకోర్టుకు తెలిపారు.

దానిపై కోర్టు స్పందిస్తూ.. సవరించిన ఓటరు జాబితాలో ఏవైనా తప్పులను గుర్తిస్తే ఆధారాలతోసహా తమ దృష్టికి తీసుకురావాలని పిటిషనర్లకు సూచించింది. మీరు భయపడుతున్నట్లుగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపు జరిగితే వెంటనే తాము జోక్యం చేసుకుంటామని హామీ ఇచ్చింది. జాబితాలో అవకతవకలు ఉంటే ఆగస్టు 8లోగా పిటిషనర్లు తమకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ధర్మాసనం సూచించింది. అదేవిధంగా వెరిఫికేషన్ డాక్యుమెంట్ల లిస్టులో ఆధార్‌కార్డు, ఓటర్‌ఐడికి చోటు కల్పించాలని ఇసిని ఆదేశించింది.



## స్ట్రెచర్‌పై రక్తమోడుతున్న రోగి గాఢనిద్రలో డాక్టర్

**మీరట్,జూలై 29:** ఉత్తరప్రదేశ్ మీరట్‌లో విషాదఘటన చోటు చేసుకుంది. ఓ వైద్యుడి నిరక్ష్యానికి నిండు ప్రాణం బలైపోయింది. సమయానికి వైద్యం అందకపోవడంతో తీవ్ర రక్తస్రావంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సునీల్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని కుటుంబ సభ్యులు లాలా లజపతిరాయ్ మెమోరియల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే, ఆ సమయంలో విధుల్లో ఉన్న జూనియర్ డాక్టర్ వైద్యం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. ఎసి వేసుకొని నిద్రపోయాడు. బాధితులు ఎంత వేడుకున్నా నిద్రలేవలేదు. దీంతో రాత్రంతా సునీల్ ఎమర్జెన్సీ వార్డులోని స్ట్రెచర్‌పైనే రక్తస్రావంతో అల్లాడిపోయాడు. చివరికి ప్రాణాలు కోల్పోయాడు. వైద్యుడు ఎసి ముందు టేబుల్ మీద కాలు పెట్టుకుని నిద్రిస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అతడి సమీపంలోనే సునీల్ స్ట్రెచర్‌పై నొప్పిని తట్టుకోలేక అల్లాడుతూ కనిపించాడు. ఇవాళ ఉదయం 7 గంటల సమయంలో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. ఈ ఘటనపై లాలా లజపతిరాయ్ మెమోరియల్ మెడికల్ కాలేజీ ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆ జూనియర్ రెసిడెంట్ డాక్టర్ భూపేశ్ కుమార్ రాయ్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

## గాల్లో ఇంజిన్ వైఫల్యంతో పైలట్ల మేడే కాల్..

### ఇంధనం ఖాళీచేసి సురక్షితంగా ల్యాండ్ అయిన విమానం

**డల్లాస్,జూలై 29:** యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 7878 డ్రీమ్‌లైనర్ గాల్లో ఉండగానే ఇంజిన్ విఫలం కావడంతో పైలట్ మేడే కాల్ ప్రకటించాడు. వాషింగ్టన్ డల్లాస్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరిన విమానం 5 వేల అడుగుల ఎత్తుకు చేరుకున్న తర్వాత ఎడమవైపు ఇంజిన్ విఫలమైంది. దీంతో వెంటనే అత్యవసర పరిస్థితిని ప్రకటించిన సిబ్బంది.. అది సురక్షితంగా వెనక్కి మళ్లించేందుకు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఎటిసి)కి సమాచారం ఇచ్చారు. అనంతరం ఇంధనం ఖాళీ చేయడానికి దాదాపు 3 గంటల పాటు విమానం గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఇంధనం ఖాళీ అయిన తర్వాత సురక్షితంగా ల్యాండ్ చేశారు. జులై 25న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## 'ఉగ్రవాదుల అంతంతో మాకు కొంత న్యాయం జరిగింది'

**మంబయి,జూలై 29:** పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సంతోష్ జగ్దాలే భార్య ప్రగతి జగ్దాలే ముగ్గురుఉగ్రవాదుల హతంపై స్పందించారు. ఆ ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో తమకు కొంత న్యాయం జరిగిందని అన్నారు. భారత సైన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. గడిచిన మూడు నెలలుగా తాను ఎంతక్షోభను అనుభవిస్తున్నానో మాటల్లో చెప్పలేనని ఉబికివస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ గద్గదస్వరంతో చెప్పారు. నువ్వు పహల్గాంకు ఎందుకు వెళ్లావు? నువ్వు తప్పకుండ ఇంటికి తిరిగి రావాలి'అని తాను తరచూ ఆయన ఫొటోతో మాట్లాడుతున్నానని మీడియా ప్రతినిధులతో చెబుతూ ప్రగతి జగ్దాలే ఏడ్చారు.

# ఆకస్మికంగా కాల్పుల విరమణ దేనికి?

## లోక్‌సభలో సిందూర్‌పై చర్చలో ఎంపి అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ,జూలై 13:** విజయవంతంగా మిలటరీ ఆపరేషన్ నిర్వహించి అకస్మాత్తుగా కాల్పుల విరమణ జరపడం వెనుక లాజిక్ ఏమిటని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కేంద్రాన్ని నిలదీశారు. పాకిస్థాన్‌కు గట్టి సందేశం ఇచ్చే అవకాశాన్ని వదులుకున్నారని, వాళ్లకు ఒక గుణపాఠం చెప్పి ఉండాల్సిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై లోక్ సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేకచర్చలో అఖిలేష్ మాట్లాడారు. ముందుగా ఇండియన్ ఆర్మీకిధన్యవాదాలు తెలియజేస్తున్నా. ప్రపంచంలోనే మన ఆర్మీ ముందంజలో ఉంది. వారి ధైర్యసాహసాలకు అందరం గర్విస్తున్నాం. ఆర్మీ ఈ ఆపరేషన్ చేపట్టినప్పుడు పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలపై విరుచుకుపడింది. దీనితో పాటు పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేసింది. ఛానెల్స్ చూస్తున్నప్పుడు కరాచీ మనది, లాహోర్ మనది, ఇప్పుడు పాక్ కూడా మనదే అనిపించింది. అలాంటి తరుణంలో ప్రభుత్వం ఎందుకు ఆపరేషన్‌ను వెనక్కి లాగిందనేది తెలుసుకోవాలనుకుంటున్నాం. కాల్పుల విరమణ ప్రకటనకు కారణం ఏమిటి, ప్రభుత్వమే ప్రకటన చేస్తుందని అంతా ఆశించాం. కానీ వాళ్లకున్న లోతైన మిత్రత్వం కారణంగా ప్రభుత్వం వాళ్ల మిత్రుడిని కాల్పుల విరమణ ప్రకటన చేయమని అడిగింది అని పరోక్షంగా తానే యుద్ధాన్ని ఆపానంటూ డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించుకోవడాన్ని ప్రస్తావించారు. నిర్లక్ష్యంకారణంగానే అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పహల్గాం ఉగ్రదాడి నిరూపిస్తోందని అఖిలేష్ విమర్శించారు. దేశాన్ని పాలించేందుకు ప్రజల భావోద్వేగాలను తమకు ప్రయోజనకారిగా ప్రభుత్వం మార్చుకుంటోందని ఆరోపించారు. ఆపరేషన్ మహదేవ్ టైమింగ్‌నుకూడా అఖిలేష్ ప్రశ్నించారు. ఉగ్రవాదులు హతమైనందుకు మాకు సంతోషమే. కానీ దీనిని ప్రతిచోటా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నది ఎవరు, సపోర్ట్ అవసరమైనప్పుడు అన్ని రాజకీయ పార్టీలు మీతో కలిసివచ్చాయి.

అదలా ఉంచితే, ఎన్‌కౌంటర్ నిన్ననే ఎందుకు జరిగింది, టెక్నాలజీ గురించి మీకు అంతగా తెలిసినప్పుడు పుల్వామాలో ఆర్డీఎక్స్‌ను తీసుకెళ్తున్న వాహనాన్ని ఇంతవరకూ ఎందుకు పట్టుకోలేదు ఇవాల్టికీ బిజెపి అనుకుంటే పుల్వామాకి ఏ మార్గం గుండా వాహనం వచ్చిందో తెలుసుకోగలదని అఖిలేష్ అన్నారు.

# చిదంబరంజీ.. పాక్‌ను ఎందుకు కాపాడాలనుకుంటున్నారు?

## లోక్‌సభలో అమిత్‌షా గుస్సా

**న్యూఢిల్లీ, జూలై 29:** పహల్గాం దాడిల్లో 26 మందిని బలిగొన్న ఉగ్రవాదులు స్వదేశీ వ్యక్తులంటూ కాంగ్రెస్ నేత పి.చిదంబరం చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తీవ్రంగా స్పందించారు. ఆయన పాకిస్థాన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని రుజువు చేసే ప్రూఫ్స్ తమ వద్ద ఉన్నాయని షా స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు చర్చ కొనసాగుతోంది. ఈ చర్చ సందర్భంగా ఇవాళ అమిత్ షా మాట్లాడారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. పహల్గాం దాడికి ఆపరేషన్ మహదేవ్ ద్వారా ప్రతీకారం తీర్చుకున్నట్లు ప్రకటించారు. ఈ ఆపరేషన్ ద్వారా పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చినట్లు సభలో ప్రకటించారు. ఇక ఈ సందర్భంగా దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని రుజువు చేసే ప్రూఫ్స్ ఉన్నాయని వెల్లడించారు. 'చిదంబరం జీ నిన్న ఓ ప్రశ్న లేవనెత్తారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి వచ్చారని రుజువు ఏమిటని? అడుగు తున్నారు. ఆయన ఎవరిని కాపాడాలనుకుంటున్నారు? పాకిస్థాన్‌ను సమర్థించడం ద్వారా ఆయనకు ఏం వస్తుంది? ఆపరేషన్ మహదేవ్‌లో హతమైన ముగ్గురు పాక్‌కు చెందిన ఉగ్రవాదులే. అందుకు సంబంధించిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయి.

వారి దగ్గర పాక్‌లో తయారైన చాక్లెట్లు దొరికాయి. ఆ ముగ్గురి ఉగ్రవాదుల ఓటర్ వివరాలూ ఉన్నాయి. చిదంబరం పాక్‌కు క్లీన్‌చిట్ ఎందుకుఇచ్చారు..? పాకిస్థాన్‌ను కాపాడేందుకు వారు చేస్తున్నకుట్రను 130 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు' అంటూ అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాక్ అణు బెదిరింపులకు భారత్ బెదరదు.. అదరదు!



## రాజ్యసభలో రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ,జూలై 29:** ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్ధాల క్రితమే ఇలాంటి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు.

ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగాఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తున్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయనచెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు. ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిదన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు. కానీ భారతీయ యుద్ధ విమానాల గురించి మాత్రమే ప్రశ్న వేస్తోందని విమర్శించారు. ఏదోఒకరోజు పీవోకే ప్రజలు ఇండియాతో కలుస్తారని, భారతీయులమని చెప్పుకునేందుకు వాళ్లు గర్వపడుతారని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు కేవలం కామా మాత్రమే పెట్టామని, ఫుల్ స్టాప్ పెట్టలేదన్నారు. కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరించారని వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. ఆపరేషన్ సింధూర్ లక్ష్యం కేవలం పాకిస్థాన్‌ను శిక్షించడమే అని, కానీ ఆ దేశంపై యుద్ధం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు.

పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలపై ఇండియా దాడి చేసిందని, ఆ దాడిలో ఒక్క పాకిస్థానీ పౌరుడు కూడా మరణించలేదని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు. మరో వైపు లోక్‌సభలో హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంపై ప్రధాని మోడీ తన ఎక్స్ అకౌంట్లో ట్వీట్ చేశారు. ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహదవ్‌పై ఆ ప్రసంగంలో పూర్తి వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఉక్రెయిన్ జైలుపై రష్యా వైమానిక దాడులు

## 17 మంది మృతి.. 80 మందికి గాయాలు

**కీవ్, జూలై 29:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య పోరు కొనసాగుతోంది. తాజాగా సోమవారం అర్ధరాత్రి తమ దేశంలోని జైలుపై మాస్కో వైమానిక దాడులకు పాల్పడిందని ఉక్రెయిన్ అధికారులు ఆరోపించారు. ఈ దాడిలో 17 మంది ప్రాణాలు కోల్పోగా.. 80మందిగాయపడినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లోని ఆగ్నేయ జపోర్జియా ప్రాంతంలోని జైలుపై ఈ దాడి జరిగినట్లు అధికారులు తెలిపారు. బిలెన్‌కివ్స్కాలోని మరో కాలనీపై కూడా ఈదాడుల ప్రభావం కన్పించిందని పేర్కొన్నారు. ఈ ఘటనలో 17 మంది చనిపోగా.. 42 మంది ఖైదీలు తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. సిబ్బందిలో ఒకరితోపాటు మరికొందరు గాయపడ్డారని తెలిపారు. జైలు డైనింగ్ హాలుతో సహా పరిపాలనా, క్వారంటైన్ భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మరో మూడంతస్తుల భవనం పాక్షికంగా దెబ్బతిన్నదని, ప్రసూతి ఆస్పత్రి సహా పలు ఆస్పత్రుల్లోని వైద్య సౌకర్యాలు నాశనమయ్యాయని వెల్లడించారు. ఈ దాడుల నేపథ్యంలో ఖైదీలు ఎవరూ జైలు నుంచి తప్పించుకోలేదని స్పష్టం చేశారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు కీవ్ అధికారులు పేర్కొన్నారు. జైళ్ల వంటి పౌరుల మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమన్నారు. ఇక, రష్యా ప్రయోగించినవాటిల్లో 32 డ్రోన్లను అడ్డుకున్నామని ఆదేశ వైమానిక దళం తెలిపింది. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య సుదీర్ఘకాలంగా యుద్ధం కొనసాగుతోంది. ఇటీవల పరస్పరం డ్రోన్ల దాడులతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపి శాంతి నెల కొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

## కన్వరియాల బస్సు.. గ్యాస్ సిలిండర్ల ట్రక్కు ఢీ

### 18 మంది మృతి, మరికొందరికి తీవ్ర గాయాలు

**దేవఘర్,జూలై 29:** జార్ఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కన్వరియాలతో వెళ్తున్న బస్సు గ్యాస్ సిలిండర్ల వాహనాన్ని ఢీకొన్నది. మంగళవారం ఉదయం 4.30 నిమిషాలకు దేవఘర్‌లో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 18 మంది మృతిచెందారని బిజెపి ఎంపీ నిశికాంత్ దూబే పేర్కొన్నారు. దుమ్కా జోన్ ఐజీ శైలేంద్ర కుమార్ సిన్హా మాట్లాడుతూ.. 32 సీట్లు ఉన్న బస్సులో కన్వరియాలు వెళ్తున్నట్లు తెలిపారు. మోహన్‌పురా పోలీసుస్టేషన్ పరిధిలోని జామునియా అటవీ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ డిప్యూటీ ఎస్పీ లక్ష్మణ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదంలో కనీసం 9 మంది మృతిచెందారని, గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.తన లోక్‌సభ నియోజకవర్గం దేవఘర్‌లో శ్రావణమాసం సందర్భంగా కన్వర్ యాత్ చేస్తున్న 18 మంది భక్తులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినట్లు ఎంపీ దూబే తెలిపారు. గాయపడ్డవారిని తొలుత మోహన్‌పుర కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు, ఆ తర్వాత దేవఘర్ సదర్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో కనీసం 20 మంది యాత్రికులకు తీవ్ర గాయాలైనట్లు చెబుతున్నారు.

## సంక్షిప్తంగా..

### డాక్టర్‌నుంచి సైబర్ నేరగాళ్లు రూ.19 కోట్లు స్వాహా

**సూరత్, జూలై 29:** దేశంలోనే అత్యంత పెద్ద డిజిటల్ అరెస్టు పేరిట స్కాం జరిగింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌కు చెందిన ఓ డాక్టర్‌ను సైబర్ క్రిమినల్స్ మోసం చేశారు. ఆ డాక్టర్ వద్ద నుంచి సుమారు 19 కోట్లు కాజేశారు. మూడు నెలల వ్యవధిలో ఆ మొత్తాన్ని డిజిటల్ అరెస్టు రూపంలో దోచేశారు. అధికారులమని చెబుతూ కొందరు వ్యక్తులు ఫోన్‌లో బెదిరించి ఆ డబ్బును తమ అకౌంట్లలోకి మళ్లించుకున్నారు. ఈ కేసులో సూరత్‌కు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని అకౌంట్‌లో రూ.కోటి ఉన్నట్లు గుర్తించారు. అయితే సీనియర్ డాక్టర్‌ను 19 కోట్ల మేర మోసం చేసిన వ్యక్తులకు చెందిన నెట్వర్క్ గుట్టు విప్పేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. తొలుత మార్చి 15వ తేదీన ఓ లేడీ డాక్టర్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ఫోన్‌లో అభ్యంతరకరమైన కాంటెంట్ ఉన్నట్లు ఆమెను బెదిరించారు. ఫోన్‌ను డిస్‌కనెక్ట్ చేసి, మనీల్యాండరింగ్ కేసు నమోదు చేయనున్నట్లు ఆ ఫోన్‌కాల్‌లో బెదిరించారు. ఆ తర్వాత వేర్వేరు వ్యక్తుల నుంచి అధికారులమని ఫోన్ కాల్స్ వచ్చాయి. సబ్ ఇన్‌స్పెక్టర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అంటూ ఆమెను బెదిరించారు. దీంతో ఆ డాక్టర్ డిజిటల్ అరెస్టు అయ్యింది. ఆ భయంలో ఆమె సుమారు 19 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేసింది.

### చైనాలో భారీ వరదలు.. 34 మంది మృతి



**బీజింగ్, జూలై 29:** చైనాను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. వీటి కారణంగా బీజింగ్‌లో ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 80వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. ఈ మేరకు అక్కడి మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. రాజధాని బీజింగ్‌లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మియున్ జిల్లా వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నది. ఇక్కడ 28 మంది, యాంకింగ్ జిల్లాలో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పొరుగునున్న హెబీ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించారు. ఈ క్రమంలో పలువురి ఆచూకీ గల్లంతయ్యింది. ఇక, బీజింగ్‌లోని 80 వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వీరిలో మియున్‌కు చెందిన వారే 17 వేల మంది ఉన్నారు. లువాన్‌పింగ్ కౌంటీలోని గ్రామీణ ప్రాంతంలోకూడా కొండచరియలువిరిగిపడ్డాయి.

### భారత్ సంతతి కోపైలట్ అమెరికాలో అరెస్టు

**వాషింగ్టన్, జూలై 29:** భారత్ సంతతికి చెందిన కోపైలట్ రుస్తుం భగ్వాగర్ అమెరికాలో అరెస్టయ్యాడు. శాన్‌ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో అతడిని కాక్‌పిట్ నుంచే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డెల్టా ఎయిర్‌లైన్స్‌లో విధులు నిర్వర్తిస్తోన్న అతడిపై చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆరోపణలు ఉన్నాయి. డెల్టా సంస్థకు చెందిన బోయింగ్ విమానం మిన్నియాపోలిస్ నుంచి బయల్దేరి, శాన్‌ఫ్రాన్సిస్కోలో ల్యాండ్ అయింది. అది దిగిన పది నిమిషాల వ్యవధిలోనే పోలీసులు కాక్‌పిట్‌లోకి దూసుకువచ్చారు. విమానం నుంచి దిగాలని ఎదురుచూస్తున్న ప్రయాణికులు ఆ పరిణామంతో ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. లోపలికి వెళ్లిన భద్రతా సిబ్బంది కోపైటల్ భగ్వాగర్‌ను అదుపులోకి తీసుకున్నారు. 'వేర్వేరు సంస్థలకు చెందిన దుస్తులు ధరించిన అధికారులు తుపాకులతో లోపలికి వచ్చారు. అతడికి బేడీలు వేసి తీసుకెళ్లారు' అని ఓ ప్రయాణికుడు మీడియాకు వెల్లడించారు.ఈ అరెస్టుతో భగ్వాగర్ షాక్‌కు గురయ్యాడు. దీని గురించి తనకు ముందుగా తెలియదని చెప్పాడు.

### వాళ్లెవరో..ఏందో..నాకైతే తెల్వదు: ఫరూక్ అబ్దుల్లా

**న్యూఢిల్లీ,జూలై 29:** పహల్గాంలో దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం మధ్యాహ్నం లోక్‌సభలో ప్రకటించడంపై నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) పార్టీ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా తనదైన శైలిలో స్పందించారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడింది ఆ ముగ్గురు ఉగ్రవాదులేనో లేదంటే మరొకరో అని అనుమానిస్తున్నట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. 'ఎన్‌కౌంటర్‌లో హతమైన ఆ ముగ్గురు ఉగ్రవాదులు ఎవరో.. ఏందో.. నాకైతే తెలియదు' అని ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. 'పహల్గాం దాడికి పాల్పడింది హతమైన ఆ ముగ్గురు ఉగ్రవాదులేనని కేంద్ర హోంమంత్రి చెప్పారు. అదే నిజమైతే ప్రభుత్వానికి నా అభినందనలు' అని అన్నారు. కాగా పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులు శ్రీనగర్‌లో ఉన్నారనే సమాచారం అందడంతో సోమవారం భద్రతాదళాలు ఆ ఏరియాను చుట్టుముట్టి ముగ్గురిని హతమార్చాయి.

# ఆడమిల్లి వంతెన శాశ్వత నిర్మాణానికి
# రూ.1.32 కోట్లు మంజూరు



**జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త:**ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఏలూరు - జంగారెడ్డిగూడెం మధ్య ఆడమిల్లి వద్ద కూలిపోయిన వంతెన నిర్మాణానికి చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఆడమిల్లి వద్ద శాశ్వత వంతెన నిర్మాణానికి ప్రభుత్వం నుండి రూ 1.32 కోట్లు మంజూరు చేయించారు తాత్కాలిక దారి మళ్లింపునకు రూ.18 లక్షలు మంజూరు అయ్యాయి. ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశాల మేరకు వంతెన నిర్మాణం మీద బ్రిడ్జ్ డైవర్షన్ పనులు చేపట్టడానికి అడ్డుగా ఉన్న 11 కె.వి ట్రాన్స్ఫార్మర్, లైన్ ల బదలాయింపు జరిగింది. ముమ్మరంగా ఆడమిల్లి డైవర్షన్ పనులు జరుగుతున్నాయి అడ్డుగా ఉన్న 33 కెవి లైన్ జరపాలంటే ముందుగా ఎలక్ట్రికల్, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వారికి శుక్రవారం వరకు సమయం పడుతుంది. ట్రాన్స్ఫార్మర్ ను శుక్రవారం వేరే చోటుకు కదిలించి, వచ్చే బుధవారం నాటికి ఆడమిల్లి బ్రిడ్జి డైవర్షన్ పనులు పూర్తి చేయిస్తామని, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చేస్తామని ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త


## బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వాలి:కలెక్టర్ నాగరాణి

**భీమవరం జులై 29 ప్రభాతవార్త** :ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు బ్యాంకుర్లుకు విరివిగా రుణాలు అందించి వారి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడాలిని,గ్రామీణ ప్రాంతాల్లో ఎస్ హెచ్ జి లకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జిల్లాకలెక్టర్ల నాగరాణి అన్నారు.లక్ష్యానికి చాలా తక్కువగా రుణాలు మంజూరు పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు.అలాగే సి.సి.ఆర్సి కార్డులు కలిగిన కౌలు రైతుల అందరికీ రుణాలు అందించాలని ఆదేశించారు.చేనేత కార్మికులు ముద్ర రుణాలు మంజూరులో తాత్సారం ఎందుకు? పీఎం ఎఫ్ బి వై ప్రీమియం జమలో నిర్లిప్తత ఎందుకు? రైతులు పంట నష్టపోతే ఎవరు బాధ్యత వహిస్తారు? రని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రశ్నించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం (బ్యాంకర్ల సమావేశం) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ




సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎల్.వి.వి.ఆర్.కె. ఎం.ఎస్ మన్యం, నాబార్డ్ ప్రతినిధి నిష్యంత్ చంద్ర, ఆర్బిఐ ప్రతినిధి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డి ఆర్ డి ఏ పి డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల కంట్రోలర్, జూనియర్ ఆఫీసర్స్, కోఆర్డినేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షం లేదు.... వరదలే



వాతావరణంలో పెను మార్పులు. పైన కురిసిన వర్షాలతో వరద వస్తున్న వేడి గాలులతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. డెల్టా లో తీవ్ర వర్షాభావం నెలకొంది. వరి నాట్లు వేయడానికి అనుకూలమైన వాతావరణమే కానరావడం లేదు రైతులు ఆందోళన. జూలై నెలలో వర్షం కన్నా వడగాల్పులే ఎక్కువ.
ప్రభాతవార్త నరసాపురం



## ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ లో
### వ్యక్తిత్వ వికాసం, ధ్యాన యోగ శిక్షణ,

పెనుమంట్ర, జూలై-28, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ నందు వ్యక్తిత్వ వికాసం, ధ్యాన యోగ శిక్షణలో భాగంగా 9వ రోజు ముగింపు సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ తరపున రంజిత్ గురూజీ, ఆశా మాతాజీ కు చిరు సన్మానం చేయడం జరిగింది. చిన్నారులకు యోగ టీ షర్ట్స్ పంపిణీ చేశారు.తొమ్మిది రోజుల శిక్షణలో ప్రతి రోజు 50 మంది స్త్రీ, పురుషులు, 5 చిన్న పిల్లలు చాలా శ్రద్ధ గా గురూజీ చెప్పిన అన్ని విషయాలు తెలుసుకొని మంచి అమృత ఆహారాన్ని స్వీకరించారు. ఇలాంటి క్యాంపు లు మరిన్ని కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ నుండి చెయ్యాలని వక్తలు చెప్పారని ట్రస్ట్ ఫౌండర్ సత్తి సుబ్బన్న రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో



కర్రి అత్యుతరామారెడ్డి, కర్రి కృష్ణ రెడ్డి, కర్రి వేణుబాబు, గౌరీ సుభాషిణి, మానవతా సభ్యులు, సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, ఖండవల్లి కిషోర్ చారిటబుల్ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణ రెడ్డి, రామారెడ్డి, సత్తిపాండు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## జె ఆర్ డి టాటా హరిశ్చంద్రప్రసాదులకు ఘన నివాళులు
# సర్ సి ఆర్ రెడ్డి కళాశాలలో..



**ఏలూరు ప్రభాత వార్త :** సర్ సి.ఆర్.రెడ్డి కళాశాల సి.ఐ.ఐ.ఈ, ఈ.డి.సి, యం.బి.ఏ. యం.కాం. మరియు ఐ.క్యూ.ఎ.సి. వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రముఖ పారిశ్రామికవేత్తలైన ఆంధ్రా షుగర్స్ వ్యవస్థాపక అధ్యక్షులైన డాక్టర్ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ 104వ జయంతి మరియు టాటా గ్రూపుల వ్యవస్థాపక అధ్యక్షులైన భారతరత్న జె.ఆర్.డి. టాటా 121వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత ఇద్దరు పారిశ్రామికవేత్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త ద్వారకాతిరుమలలోని శ్రీనివాస మైన్స్ అండ్ మినరల్స్ చైర్మన్ మోగటదాకల శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థిదశ నుండే మంచి నిర్ణయాత్మకమైన ఆలోచనతో మరియు నిర్దేశించిన ప్రణాళికతో ముందుకు సాగాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించుకోగలుగుతారని అలాంటి వారిలో ముఖ్యులు మన ప్రముఖ పారిశ్రామికవేత్తలైన ఆంధ్ర షుగర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ మరియు భారతరత్న జె.ఆర్.డి. టాటా గార్లని మనం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మన దేశ మరియు రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య, వ్యాపార, సామాజిక, అభివృద్ధికి ఎనలేని సేవలు అందించి మనకు మార్గదర్శకులైనారని అన్నారు. ద్వారకాతిరుమలలో మొట్టమొదట మైనింగ్ వ్యాపారం మా నాన్న మొదలుపెట్టినప్పుడు రవాణా, బ్యాంకింగ్, మానవ వనరులు మొదలైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కాని మీకు ఇప్పుడు అనేకమైన అవకాశాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనుండి ప్రోత్సాహకాలు అందుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విలువలతో కూడిన వ్యాపారాలనే వినియోగదారులు ఎక్కువ కాలం మార్కెట్లో ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ యం.లక్ష్మీ రమణీ యం.బి.ఏ. విద్యార్థులు వివిధ అంశాలైన వ్యాపారలు, రైతులు, వినియోగదారులు మరియు సామాజిక, సాంఘిక అంశాలపై ఎదుర్కొంటున్న సమస్యలపై మినీ పరిశోధనలు చేసి కళాశాలకు సమర్పించిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.జి. కళాశాల కరస్పాండెంట్ కానాల



శ్రీనివాస రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎ.రామరాజు, పి.జి. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.ఆర్.యస్. బాబు యలమర్తి, సి.ఐ.ఐ.ఇ ఈ.డి.సి. కో- ఆర్డినేటర్ డాక్టర్ తేర రాజేష్, యం.బి.ఎ. డైరెక్టర్ డాక్టర్ రంగు శ్రీనివాస రావు, ఐ.క్యూ.ఏ.సి. కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.రాము, యం.బి.ఏ. ఆచార్యులు డాక్టర్ వై.సౌజన్య, అధ్యాపకులు యం.ఉపేంద్ర, పి.హె.యన్.యస్.వి. సుబ్బారావు, యస్.శ్రీలత జి.వి.రవీంద్ర బాబు, వి.శ్రీనివాస రావు, పి.అపర్ణ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వచ్చిన ముఖ్య అతిథులకు కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.

## సీపీఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి.

అత్తిలి- జులై 29( ప్రభాత వార్త )( గణపవరం): ఆగష్టు 19,20 తేదీల్లో తణుకులో జరుగనున్న సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి 27 వ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. గణపవరం వాసవీ కళ్యాణ మండపం నందు జరిగిన గణపవరం సీపీఐ మండల 4 వ మహాసభలో భీమారావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మహాసభలు సందర్భంగా ఆగష్టు 19 న తణుకు పట్టణంలో జరుగనున్న ప్రజాప్రదర్శన, బహిరంగ సభలకు అధిక సంఖ్యలో సీపీఐ,ప్రజా సంఘాల శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈమహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు.సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ



నాగేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగా ప్రభాకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు తదితరులు హాజరవుతున్నారన్నారు. సీపీఐ మండల మహాసభకు సీపీఐ నాయకులు తాడేల వాసు,పెనగంటి శ్రీను అధ్యక్షత వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## వాన వారం రోజులు కురిసినా చెరువులకు చుక్క నీరు వస్తే ఒట్టు

**చాట్రాయి, జులై 29, ప్రభాతవార్త :** గత వారం రోజుల నుండి ఎడతెరిపు లేకుండా వర్షం కురుసినప్పటికీ మండలంలో ఒక చెరువుకు చుక్క నీరు వచ్చిన దాఖలాలు లేవు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చిరుజల్లులు తప్పఒక రోజు కూడా భారీ వర్షం కురవకపోవడంతో మండలంలోని చెరువులన్నీ వెలవెలబోతున్నాయి. చాట్రాయి మండలం మెట్ట ప్రాంతం కావడంతో వర్షాధారం మీద ఎక్కువగా పంటలు సాగు చేస్తూ ఉంటారు. అంతేకాకుండా వ్యవసాయ బోరు మోటర్ ద్వారా పంటలు పండిస్తున్నారు. అయితే ఈ ఏడాది వర్షాలు అధికంగా లేకపోవడంతో చెరువుల్లో పుష్కలంగా నీరు రాకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది ఈపాటికే వర్షాలు ముమ్మరంగా కురిసి చెరువులన్నీ కళకళలాడుతూ ఉండగా ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా ఉంది. బోర్ల ఆధారంతో మరియు చిరుజల్లులకు చాలా గ్రామాలలో నాట్లు సాగుతున్నప్పటికీ చెరువులు నిండకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురిసిన వాన వల్ల భూమి నాని నాట్లు వేసినప్పటికీ తర్వాత పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ కు మరో వారం రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పుచుండగా అన్నదాతలు ఆశతో ఎదురు చూపులు చూస్తున్నారు. వరుడు దేవుడు కరుణించి వర్షాలు గట్టిగా కురిపించాలని ఇప్పటికే అన్నదాతలు దేవతలను వేడుకుంటున్నారు. మండలంలో 11000 ఎకరాల వరకు వరి సాగు ఉండగా ఇప్పటివరకు 8000 ఎకరాలలో వరి నాట్లు సాగినట్లు అధికారుల గణాంకాలు తెలియజేస్తున్నాయి. జులై నెలాఖరు రాగా వర్షాల గురించి రైతులు బెంగ



పెట్టుకున్నారు. ఏది ఏమైనా వరుణ దేవుడు కరుణ కోసం అన్నదాతలు ఎదురుచూపులు చూస్తున్నారు.

## పేదరికం లేని సమాజంకు సహకరించాలి:జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి.



**భీమవరం జులై 29 ప్రభాతవార్త :** పేదరికం లేని సమాజ నిర్మాణానికి తమ వంతు సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని,ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం... కష్టాలలో ఉన్న వారికి మనోధైర్యం కల్పించడం కూడా సమాజ సేవేనని,జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.పి4లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లాలోని సంపన్న రైతులు, ఎరువులు, పురుగు మందుల షాపుల యజమానులు, డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాల వారిని ఆర్థికంగా, సామజికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పి4 కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. మార్గదర్శకులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని వారికి చేయూతనిస్తే వారు ఆర్థికంగా ఎదుగుతారన్నారు. సమాజం ద్వారా సంపన్నులుగా ఎదిగిన వారు పేదలను ఆదుకోవడం ద్వారా సమాజ సేవ చేసిన వారు అవుతారన్నారు. పేదరికం లేని సమాజాన్ని తీర్చిదిద్దాలనె ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా ప్రతి ఒక్కరు భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో సంపన్నులైన ఎంతోమంది రైతులు ఉన్నారని వారు తమ తోటి కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు ఆర్థికంగా వెనకబడి వున్న వారిని గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఆర్థిక సహాయం, వైద్య సహాయం, వారి పిల్లలకు విద్యాపరంగా చేయూత అందించేందుకు ముందుకు రావాలన్నారు. ప్రతి సచివాలయంలో శిక్షణ పొందిన టెక్నికల్ సహాయకులు ఉన్నారని వారి ద్వారా మార్గదర్శిగా నమోదయి బంగారు కుటుంబాలను ఎంపిక చేసుకోవచ్చున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు స్థానికంగా సమావేశాలు నిర్వహించి రైతులకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఎంతోమంది దాతలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారినందరిని గుర్తించి వారిని కలిసి పి.4 పై అవగాహన కల్పించి మార్గదర్శ కులుగా నమోదయ్యే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి4లొ అందరూ భాగస్వాములై పశ్చిమ గోదావరి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండేవిధంగా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, వ్యవసాయ రంగం నుండి పెద్ద ఎత్తున మార్గదర్శకులుగా నమోదై బంగారు కుటుంబాలకు అండగా నిలవాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఓ కె.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూములోకి రోడ్డు కావాలంటూ రాస్తారోకో

**చాట్రాయి, జూలై 29, ప్రభాతవార్త :** వంట పొలాలకు వెళ్లే దారిని ఆక్రమించుకుని రైతులకు దారి లేకుండా చేస్తున్నారంటూ అధికారులకు ఎన్నిసార్లు ఎన్నో పాలు చేసినా పట్టించుకోకపోవడంతో చనుబండ సెంటర్లో మంగళవారం రైతులు రాస్తారోకో నిర్వహించారు. చాట్రాయి మండలం చనుబండ శివారు సూరంపాలెం రైతులందరూ కలిసి సుమారు 5 లక్షలు ఖర్చుతో రెండు కిలోమీటర్ల గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేసుకుని వ్యవసాయ పనులు చేసుకొనుటకు సమాయత్తమవుతుండగా ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం కలగర శివారు ములకలపాటివారిగూడెం కు చెందిన ప్రొద్దుటూరు రాములు ఆ రోడ్డు స్థలాన్ని ఆక్రమించి అందులో షెడ్డు నిర్మాణం చేసుకొనుటకు సమాయత్తం అవుతున్నట్లు చాట్రాయి పోలీస్ స్టేషన్లో, విస్సన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని తెలుగుదేశం పార్టీ నాయకుడు నక్కా రాము ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించగా వాహనాలు



విరివిగా నిలిచిపోయాయి. సత్తుపల్లి విజయవాడ ప్రధాన రహదారి కావడంతో వాహనాలు అధిక సంఖ్యలో నిలిచిపోవడంతో షార్ట్ డ్రైవ్ పోలీసులు రంగంలోకి దిగి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో రాస్తారోకో విరమించారు. గతంలో గ్రామ రైతులు అందరం కలిసి చాట్రాయి పోలీస్ వారికి మరియు ఏలూరు కలెక్టర్ కి అలాగే ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కి మరియు విస్సన్నపేట ఎమ్మార్వో అర్జీ ద్వారా తెలియజేసియున్నాము ఇప్పటికే సుమారు రెండు నెలల నుండి అధికారులు వచ్చి రోడ్డును ఆక్రమించిన అతనితో మాట్లాడి వెళుతున్నారు కానీ ఇప్పటివరకు ఆ సమస్య పరిష్కరించలేదని రాము ఆరోపించారు. సుమారు 200 ఎకరాల వ్యవసాయ భూమి దారి లేక వరి నాట్లు వెయ్యకుండా నిలిచిపోయినవి. అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకొని దారి సమస్య పరిష్కరించాలని రైతులు వ్యవసాయం చేసుకునే విధంగా అధికారులకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సినారె మహోన్నత సాహితీ శిఖరం

పాలకొల్లు-ప్రభాతవార్త : సినారె మహోన్నత సాహితీ శిఖరం అని పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ (స్వయం ప్రతిపత్తి) కళాశాల ప్రిన్సిపాల్ డా. తిరువీధుల రాజరాజేశ్వరి అన్నారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో మంగళవారం్ఞనపీఠ్ అవార్డు గ్రహీత సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతి వేడుకలు తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా సినారె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ సినారె ఒక వ్యక్తి కాదని సామూహిక శక్తి తో కూడిన సాహితీ మహోన్నత శిఖరమన్నారు. తెలుగు సాహిత్యం ద్వారా సమాజంలో మానవతా విలువలు నెలకొల్పటానికి తాపత్రయపడిన మహనీయుడని, నిత్యం కవితాక్షరాలతో తెలుగు తల్లి మేడలో కావ్యహారాలను అలంకరించాడని అన్నారు. సాహిత్య వనంలో సుగంధ భరిత పరిమళాలు వెదజల్లిన సాహితీ కృషీవలుడన్నారు. వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ మాట్లాడుతూ సినారె కేవలం సాహిత్యానికి పరిమితం కాలేదని అటు పరిపాలనలోనూ ఇటు చలన చిత్ర రంగంలోనూ విశేషమైన ప్రతిభ కలవారన్నారు.అయన విశ్వంభర కావ్యం సాహిత్యానికి మణిదీపిక వంటిదన్నారు. తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి మాట్లాడుతూ



సాహిత్యం యొక్క పరిధి విస్తృతమైనదని కవులు కూడా విస్తృతమైన వారేనన్నారు. కొంతమంది గిరిగీసుకొని అందులో కొట్టిమిట్టాడుతుంటారని కానీ సినారె అందుకు అతీతుడన్నారు. ఎన్నో అవార్డులు అందుకున్న సినారె తెలుగు భాషా సాహిత్య సాంస్కృతిక అభ్యుదయానికి వారధి వంటివారన్నారు ఈ కార్యక్రమం లో ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ కె భద్రాచలం ,అకడమిక్ కో ఆర్డినేటర్ డా వి యామిని,జంతు శాస్త్ర విభాగాధిపతి డా. ఎం రామకృష్ణ ఇంగ్లీష్ విభాగాధిపతి యన్ వి డి దినకరన్,అర్థశాస్త్ర విభాగాధిపతి డా సి హెచ్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## నాటు మధ్యలో కాలి బాట ఏర్పాటు చేయండి
### - వ్యవసాయ అధికారి శివశంకర్

**చాట్రాయి, జూలై 29, ప్రభాతవార్త :** నాటు వేసే సమయంలో రైతులు కాలి బాటలు ఏర్పాటు చేసుకుంటే పంట దిగుబడి పెరిగటంతో పాటు చీడ పీడల బెడద తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ చెప్పారు. మంగళవారం పోతనపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు వేసే సమయంలో ఒక చదరపు మీటరుకు 33 కుదుళ్ళు నాటవలెనని ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు కాలినడక ఉండటం వల్ల ప్రయోజనం చేకూరుతుందని అని చెప్పారు. ఈ కాలినడక వల్ల రైతులు ఎరువులు మరియు పురుగు మందుల పిచికారీ చేసుకునేందుకు వీలుగా ఉంటుందని ఆయన చెప్పారు. రైతులు యూరియా నీవు బాగా తగ్గించాలని దీనివల్ల పంటతో పాటు భూమికి కూడా నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన చెప్పారు. రైతులు



ఎక్కువగా నానో యూరియాను ఉపయోగించాలని పంటలకు జీవామృతం ఘన జీవామృతం వినియోగించాలని రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. దీనివల్ల పంట నాణ్యత పెరగడంతో పాటు ఖర్చు కూడా తగ్గుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగదేవత అనుగ్రహం తోనే గుడి నిర్మించా: గొట్టుముక్కల



**అత్తిలి-జులై 29 (ప్రభాత వార్త):** తమ తరాల నుండి నాగమ్మ తల్లి అనుగ్రహం లభించడం ఆలయాన్ని నిర్మించినట్లు ఆలయ నిర్మాణకర్త వెంకట సత్యనారాయణ రాజు తెలిపారు. ఆలయ వివరించారు. తన తల్లి సుబ్బాయమ్మ రావులపాలెంలో జన్మించిందని తెలిపారు. అప్పట్లో వారి ఇంట్లో పుట్ట ఉండేదని తెలిపారు. తన అమ్మమ్మ పుట్టలో గల పామును సందర్శించేదని, పౌర్ణమి సర్పాన్ని మెడలో వేసుకునేదని తెలిపారు. సర్పానికి కుటుంబానికి చెందిన మూడు వల్లే అత్తిలిలో కొండల రాయుడు మంచిలికి చెందిన గొట్టుముక్కల నిర్మాణానికి దారి తీసిన కారణాలను తూర్పుగోదావరి జిల్లా ఆ ప్రాంతం లంకలు ఉండటంతో అయిన సఖినేటి రామమ్మ ప్రతిరోజు రోజు బయటికి వచ్చేటప్పుడు ఆ పాలు కూడా పోసేదని తెలిపారు దీనితో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు తన అమ్మమ్మ వద్దకు వచ్చి సమస్యలుంటే చెప్పుకునే వారిని తెలిపారు. తన అమ్మమ్మ తల్లి అయిన దండు అన్నపూర్ణమ్మ కూడా నాగేంద్రుడిని పూజించేదని తెలిపారు. రామమ్మ కుమార్తె అయిన తన తల్లి మంచిలి వివాహ రీత్యా రావడంతో ఆమె కుమారుడైన తనకు అత్తిలిలో నాగసర్పం కనిపించిందని, మనిషి రూపంలో కూడా కనిపించిందని తెలిపారు. వారి కోరిక మేరకు గంటా వారి పుంతలో కొండల రాయుడు ఆలయాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ ఆలయం ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనకు ఎటువంటి ధనాపేక్ష లేదని తెలిపారు. నాగేంద్రుని కరుణ వల్లే తాను వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తన అమ్మమ్మ రామమ్మ ఆమె తల్లి అన్నపూర్ణమ్మ లకు నాగేంద్రుడు కరుణ ఉండటం వల్లే తనుకు కూడా నాగేంద్రుడు కరుణ చూపించినట్లు తెలిపారు. నాగ పంచమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, హెూమాలు నిర్వహించినట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు కొండల రాయుడుని దర్శించుకున్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలంటూ సైకిల్ ర్యాలీ



భీమవరం జులై 29 ప్రభాతవార్త : పంచభూతాలతో ఒక భూతం ఉద్భవించిందని అదే ప్లాస్టిక్ భూతమని, మానవాళికి ప్రాణాంతకమైన ప్లాస్టిక్ తో క్యాన్సర్ లాంటి వ్యాధులు వస్తున్నాయని టీడీపి రాష్ట్ర కార్యదర్శి, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు అన్నారు. ప్లాస్టిక్ నిషేధ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఝాన్సీ లక్ష్మి బాయి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో ప్లాస్టిక్ నిషేధ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ ను నిషేధించడం మనందరి నైతిక బాధ్యత అన్నారు. ప్రతి విద్యార్థి ప్లాస్టిక్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. నిషేధ కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశాలతో అన్ని వర్గాల వారితో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ప్రచార కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, ప్రజల్లో చాలా మార్పు వచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో భీమవరం పట్టణంలో పూర్తిగా ప్లాస్టిక్ ను వాడకాన్ని నిషేధించాలన్నారు. అనంతరం విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ ఎం కృష్ణకుమారి, ఉపాధ్యాయులు సుచిత్ర, సోమేశరరావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పొత్తులతో బాలత్రిపుర సుందరికి అలంకరణ



భీమవరం జులై 29 ప్రభాతవార్త : భీమవరం మెంటేవారి తోటలో శ్రీవిజయకనకదుర్గ శ్రీ చక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారిని మొక్క జొన్న పొత్తులతో అలంకరణ చేశారు. శ్రావణ మాసం మొదటి మంగళవారం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మద్దాల సత్యనారాయణ, లక్ష్మి బ్రహ్మాజీ దంపతులచే అలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నౌడు రాము, శ్రీమతి మంగ దంపతులచే మొక్కజొన్న పొత్తులతో అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## అల్లూరి హాల్ ను పరిశుభ్రత చేయడం శుభ పరిణామం



భీమవరం జులై 29 ప్రభాతవార్త :భీమవరం అల్లూరి సీతారామరాజు మెమోరియల్ హాల్ పునః నిర్మాణ ప్రాంతాన్ని అధికారులు పరిశుభ్రత చేయడం ఒక శుభ పరిణామమని పునః నిర్మాణ సాధన కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం అల్లూరి మెమోరియల్ హాల్ వద్ద సమావేశం నిర్వహించారు. సాధన కమిటీ సభ్యులు జె ఎన్వీ గోపాలన్, కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి, భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ శిథిలమైపోయిన అల్లూరి మెమోరియల్ హాల్ పునః నిర్మాణం చేయాలని ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలను అందించడం జరిగిందని, వారు స్పందించి ఇప్పటికే ఈ ప్రాంతంలో పరిశుభ్రత పనులు చేపట్టడం ఆనందదాయకమని అన్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతం చెత్త చెదరలతో నిండిపోయిందని, మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి స్పందించి 20 మంది పని వారితో ఈ ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో త్వరలో అల్లూరి సీతారామరాజు మెమోరియల్ హాల్ పునః నిర్మాణ పనులు కూడా చేపట్టాలని కోరుతున్నామని అన్నారు. కార్యక్రమంలో పేరిచర్ల లక్ష్మణ వర్మ, బొక్కా సత్యనారాయణ, ఆటో యూనియన్ నాయకులు సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీవారికి గరుడోత్సవం



భీమవరం జులై 29 ప్రభాతవార్త : గరుడ పంచమి సందర్భంగా భీమవరం జెపి రోడ్డులోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి గరుడ వాహనంపై (గరుడోత్సవం) ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. రాత్రి 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో స్వామి వారిని గరుడ వాహనంపై గరుడోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఏలూరు రోడ్డుకు మరమ్మత్తులు



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఏలూరు రోడ్డు వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి వెంటనే రూ. 10 లక్షలతో మరమ్మత్తులు చేయించవలసిందిగా కమిషనర్ ను ఆదేశించియున్నారు. మంగళవారం ఉదయం ఈ కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్లు పి.పి.ఎన్. చంద్రరావు, నంబూరి రామచంద్ర రాజు, కరుటూరి రమాదేవి మున్సిపల్ కమీషనర్ కొమ్మినేని వెంకట రమణ,ఎ.ఈ రాజేష్, సెక్రెటరీ కమలానంద, వైయస్సార్ సిపి నాయకులు బత్తిన చిన్న,కంచర్ల విష్ణు, టిడిపి నాయకులు కొండ్రెడ్డి కిషోర్, చిట్టిబోయిన రామ లింగేశ్వరరావు, పరిమి సత్తిపండు, మహంకాళి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో హై స్కూల్ ప్రాంగణం మరమ్మతులు



చాట్రాయి, జులై 29, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చనుబండ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో ఉండటంతో మరమ్మతులు చేయించేందుకు ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు మోరంపూడి రమేష్ సొంత నిధులతో మరమ్మతులు చేయించేందుకు ముందుకు వచ్చారు. హై స్కూల్ ప్రాంగణం మొత్తం పిచ్చి మొక్కలు ఎక్కువగా ఉండి పాములు తిరుగుతూ ఉండటంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ప్రాంగణం మొత్తం మరమ్మతులు చేయించి విద్యార్థులకు ఆడుకునేందుకు వీలుగా క్రికెట్, కబాడీ, కోకో, షటిల్ గ్రౌండ్లను కూడా ఏర్పాటు చేశారు. సొంత నిధులు చేసి హై స్కూల్ ప్రాంగణాన్ని సుబ్రపరిచినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కందుల కృష్ణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చీదురాల మారీశ్వరరావు, బొంతు సతీష్, మోదుగు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు పది నుండి విఘ్నేశ్వరి మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: లింగపాలెం మండలం సుందరరావు పేటలో విఘ్నేశ్వరి మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ ఆగస్టు 10వ తేదీ నుండి ప్రారంభం కానుంది. దేవరపల్లి విఘ్నేశ్వరి 29వ జయంతి సందర్భంగా వచ్చే నెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు దేవరపల్లి తంబి తెలిపారు. ఈ టోర్నమెంటుకు ముఖ్యఅతిథిగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 30,000, రెండవ బహుమతిగా రూ. 20,000, మూడవ బహుమతిగా రూ. 10,000 అందించనున్నారు. చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాలకు చెందిన క్రీడాకారులు మాత్రమే ఈ టోర్నమెంటులో పాల్గొనేందుకు అర్హులని ఏ గ్రామానికి చెందిన వారు ఆ గ్రామ టీమ్ తరపున మాత్రమే ఆడవలసి ఉంటుందన్నారు. ఎంట్రీ ఫీజు రూ. 800లు. ఎంట్రీ ఫీజు ఆఖరి తేదీ ఆగస్టు 9వ తేదీ అని తెలిపారు. పూర్తి వివరములకు సునీల్ 89852 43652,యువరాజు 93476 86715 నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు దేవరపల్లి తంబి తెలిపారు.

## ముగ్గళ్ల సొసైటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం.



అత్తిలి -జులై 29( ప్రభాతవార్త) (గణపవరం) గణపవరం మండలం ముగ్గళ్ల సహకార సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఉంగుటూరు శాసనసభ్యుడు పచ్చమట్ల ధర్మరాజు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు,తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు బొలిశెట్టి శ్రీనివాస్, గణపురం టిడిపి అధ్యక్షుడు ఇందుకూరు రామకృష్ణంరాజు, తాడేపల్లిగూడెం టిడిపి నాయకుడు వలవల బాబ్జి, సొసైటీ అధ్యక్షుడు గురుజి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మందార పువ్వుల అలంకరణలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దర్శనం,



పెనుమంట్ర, జూలై-08, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు జెడ్ వంతెన వేంచేసిన శ్రీ అభయాంజనేయ స్వామి వారు మందార పువ్వులు ప్రత్యేక అలంకరణలో మంగళవారం దర్శనమిచ్చారు. స్వామి వారిని తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. అర్చకులు విజయ గోపాలచార్యులు స్వామి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ అలంకరణకు సహకరించిన హనుమాన్ యువజన సేవా సంఘం కమిటీ సభ్యులకు కర్రి అచ్చుత రామారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డి పి ఓ.



అత్తిలి - జులై 29 ( ప్రభాత వార్త ):అత్తిలి మండల పరిషత్ కార్యాలయం ను, గ్రామపంచాయతీ కార్యాలయం ను జిల్లా పంచాయతీ అధికారి రామనాధ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అత్తిలి గ్రామపంచాయతీ మంచినీటి వనరులు, గ్రామంలో చేపట్టి శానిటేషన్ పనులను పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో స్వామిత్వ గ్రామాల్లో చేపట్టు సర్వే కు సంబంధించి ముందస్తుగా శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్నారు. డిప్యూటీ ఎంపీడీఓ ఎం.శ్రీనివాసరావు , ఎం ఓటి టీ. నవీన్, పంచాయతీ కార్యదర్శి లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు సహాయం.



అత్తిలి- జులై 29( ప్రభాతవార్త):ఆత్తిలి శివారు గాంధీనగర్ యానాది పుంతలో విద్యుత్ షార్ట్ షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధం అయిన గృహం వారికీ తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ స్పందించి తక్షణ సహాయంగా బియ్యం, షుగర్, కూర కాయలు,నిత్యవస వస్తువులు అందజేసే లా చేసారు. రెడ్ క్రాస్ ద్వారా 12 వేల రూపాయల విలువ చేసే వస్తువులు అందచేసారు. టీడీపీ నాయకులు పోలిశెట్టి చందు, ఆనాల ఆదినారాయణరావు, కొరిపల్లి ప్రసాద్, నల్లూరి సురేష్, రెడ్ క్రాస్ ప్రతినిధులు సహాయాన్ని అందచేశారు.

## జల్లికాకినాడ గ్రామంలో పల్లె పల్లెకు పత్సమట్ల కార్యక్రమం.



అత్తిలి- జూలై 29 (ప్రభాతవార్త )(గణపవరం ): పల్లె పల్లెకు పత్సమట్ల కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు శాసన సభ్యుడు పత్సమట్ల ధర్మరాజు గణపవరం మండలం జల్లి కాకినాడ గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద గ్రామస్థులతో సమావేశామై ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో మౌలిక వసతులు, సంక్షేమ పథకాలకు సంబంధించిన పలు సమస్యలను గ్రామస్థులు ఎమ్మెల్యే కి తెలియజేసారు. వినుతులను స్వికరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమా పథకాలతో పాటు గ్రామాల్లో ప్రజాల ఎదుర్కొనే సమస్యలను ప్రత్యక్ష్యంగా తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చూట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వ సుపరిపాలన సామాన్య ప్రజలంతా మేచ్చుకొనేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ సాధారణ సమావేశం

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 30వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు పురపాలక సంఘం కౌన్సిల్ హాలులో చైర్పర్సన్ బత్తిన లక్ష్మి అధ్యక్షతన జరగనుందని, కమీషనర్ కొమ్మినేని వెంకటరమణ తెలిపారు.

## కైకలూరులో పి4 పై సమీక్షా సమావేశం



కైకలూరు జూలై 29 (ప్రభాతవార్త): నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్నంలోని సీతారామ కళ్యాణ ఫంక్షన్ హాల్ నందు సుపరిపాలనలో తొలి అడుగు స్వర్ణ ఆంధ్ర ఏ 2047 పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్ షిప్ (%గా%4)సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణలు ముఖ్య అతిథులుగా హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ ప్రతి పేదవాడిని ఆదుకోవటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద వారందరికీ కూడు, గుడ్డ, నీడ అందించాలని మన ప్రభుత్వం ఎజెండా అని దానికి మనం అందరం సమిష్టిగా కృషిచేయ్యాలని అన్నారు. అధికారులు మరియు నాయకులు ప్రజా సమస్యలకు పరిష్కార దిశగా పనిచెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు గారు, ఎంపీపీ అడవి కృష్ణ, కొల్లి బాబి, పూల రాజి, వీరాబత్తిన సుధా, జానీ,నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరజ్ఞానమే అభివృద్ధి:కలెక్టర్ నాగరాణి



**భీమవరం జూలై 29 ప్రభాతవార్త** : సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు అక్షర జ్ఞానం కలిగి ఉండాలని, జిల్లాలోని నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం వయోజన విద్యా శాఖ ఆధ్వర్యం భీమవరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోస్, ఎంఈఓ ఏపీఎంస్, మున్సిపల్ కమిషనర్స్, సిటీ మిషన్ మేనేజర్ వయోజన విద్యా సూపర్వైజర్స్ కు నిర్వహించిన జిల్లా స్థాయి "అక్ష ఆంధ్ర" అక్షరాస్యత 2025-26పై శిక్షణా తరగతుల ప్రారంభ సభ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నార ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుత రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణన ద్వారా జిల్లాలో 15 59 వయస్సు మధ్య కలిగిన 2,23,911 మంది నిరక్షరాస్యులన గుర్తించడం జరిగిందని, వీరిని మూడు భాగాలుగా విభజించి శిక్ష తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు.

## స్మార్ట్ మీటర్లకు డబ్బులు ఎవరు చెల్లిస్తారు ?



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: స్మార్ట్ మీటర్లకు డబ్బులు ఎవరు చెల్లిస్తారో ప్రకటించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లను ఉపసంహరించాలని ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని ప్రజాసంఘాలు చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా మంగళవారం జంగారెడ్డిగూడెంలోని పాత పంచాయతీ ఆఫీసు వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె వి రమణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మానుకొండ జీవరత్నం, రైతు సంఘం నాయకులు జొన్నకూటి వెంకటేశ్వరరావు,ఏఐటియుసి నాయకులు కుంచే వసంతరావు లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష ,ప్రజా సంఘాల నాయకులు జెవి రమణ రాజు,సుంకర రాధాకృష్ణ, సరియం రామ్మోహన్,బాల యేసు,రావ లక్ష్మి,వరలక్ష్మి,నాగరాజు త్రిమూర్తులు, గోపి,తదితరులు పాల్గొన్నారు

## గ్రీన్ ఫీల్డ్ హైవే రైతుల ధర్నా



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కారం కోరుతూ సదస్సుకు ముందుగా గుర్వాయిగూడెంలో రైతులు ధర్నా చేపట్టారు. సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని,గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులను ఆదుకోవాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం,టీ నర్సాపురం, చింతలపూడి, కొయ్యలగూడెం,దేవరపల్లి, గోపాలపురం మండలాల నుండి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముళ్ళపూడి జయంతి సందర్భంగా వైద్య శిబిరం.



అత్తిలి -జులై 29 (ప్రభాత వార్త ):తణుకు ముళ్లపూడి వెంకటరమణమ్మ మెమోరియల్ (ట్రస్ట్) హాస్పిటల్ లో ముళ్లపూడి వెంకటరాయుడు ఐ సెంటర్, ముళ్లపూడి కమలాదేవి కార్డియాక్ సెంటర్, కిమ్స్ (బొల్లినేని), రాజమండ్రి సహకారంతో ఆంధ్రా షుగర్స్ వ్యవస్థాపకులు ఆంధ్రా బిర్లా గా ప్రసిద్ధులైనముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ 105వ జయంతి సందర్భంగామహా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరంలో భాగంగా, పేదలు, ఆర్ధికంగా వెనుకబడినవారికిఉచిత వైద్య సలహాలు, రక్తపరీక్షలు మందులు అందజేశారు. తణుకు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డా. ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసా ( హరిబాబు ) సీ ఏవో కె. వీరబాబు , డి ఎం ఎస్ డా. ఎం రాజగోపాల్ , వైద్య బృందం ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మద్దిలో బారులు తీరిన భక్తులు

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవాలయమునకు స్వామివారి ప్రీతికరమైన మంగళవారం కావడంతో భక్తులు బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం వరకు దేవస్థానంకు వివిధ సేవల, విరాళాల ద్వారా రూ. 1,88,558లు సమకూరింది. సుమారు 1400 మంది భక్తులు స్వామి వారి అన్నదాన సత్రమునందు అన్న ప్రసాద వితరణ చేశారని కార్యనిర్వాహణ అధికారిణి ఆర్.వి చందన తెలిపారు.

## స్వర్ణ పుష్పాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: స్థానిక గోకుల తిరుమల పారిజాత గిరి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి అష్టాదళ పాద పద్మారాధన సేవ వైభవంగా నిర్వహించారు. స్వర్ణ పుష్పాలను స్వామివారికి సమర్పించారు. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటలకు స్వర్ణ పుష్పాలతో స్వర్ణ పుష్పార్చన కార్యక్రమం ఆలయంలో అర్జిత సేవగా నిర్వహిస్తామని కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ తెలిపారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



మొగల్తూరు జూలై 29 (ప్రభాతవార్త) రామన్నపాలెం మరియు కాళీపట్నం తూర్పు గ్రామాలలో టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో మంగళవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా రామరాజు టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో కలిపి ఇంటింటికి తిరిగి సుపరిపాలన తొలి అడుగు యొక్క ముఖ్య ఉద్దేశం వివరించారు, ప్రజల అభిప్రాయాలు సమస్యలు స్వయంగా తెలుసుకుంటూ మంచి పాలనకు టిడిపి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కుప్పల నాగరాజు, మొగల్తూరు టిడిపి గ్రామ ప్రెసిడెంట్ బొల్లా నారాయణ విఠల్(చంటి) జక్కం శెట్టి ,ఏడుకొండలు, జోగి రాధాకృష్ణన్ (పండు) జక్కం శెట్టి చక్రపాణి, రేవు కృష్ణ, నాగిడి రాంబాబు, ఆకలి సుబ్రమణ్యం తదితరులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు




మొగల్తూరు జూలై 29 (ప్రభాతవార్త) రామన్నపాలెం గ్రామ పంచాయితీ పరిధి ఆంబోతు తిప్ప లో వెలసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం నందు మంగళవారం కార్తీక మాసం ప్రారంభమై నాగ పంచమి ని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా భక్తులు పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అభిషేకములు నిర్వహించారు, కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా దగ్గరుండి చూసుకున్నారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు

# తెర

## రంగంలోకి బ్రహ్మాస్త్ర టీమ్

ప్రముఖ దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన బ్రహ్మాస్త్ర సినిమాలోని కేసరియా పాట దేశాన్ని ఊపేసింది. మరోసారి అయాన్ తన టీంను వార్ 2 కోసం రంగంలోకి దించారు. ఇండియన్ ఐకానిక్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీ కాంబోలో వార్ 2 సినిమాని యష్ రాజ్ ఫిల్మ్స్ భారీ ఎత్తున నిర్మించింది. ఆగస్ట్ 14న రాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. తాజాగా ఈ మూవీలోని ఓ డ్యూయెట్ సాంగ్ అప్డేట్ వచ్చింది. హృతిక్, కియారా మీద చిత్రీకరించే ఈ పాట కోసం తన బ్లాక్ బస్టర్ కేసరియా సంగీత బృందాన్ని రంగంలోకి దించారు అయాన్ ముఖర్జీ. వార్ 2లోని ఈ యుగళ గీతం కోసం ప్రీతమ్, అరిజిత్ సింగ్, అమితాబ్ భట్టాచార్య మళ్ళీ ఒకే చోటకు చేరారు. బ్రహ్మాస్త్రలో ఆ పాటను అలియాభట్, రణబీర్ కపూర్ మీద చిత్రీకరించారు.

త్వరలోనే వార్ 2లోని ఈ పాటను సోషల్ మీడియాలో రిలీజ్ చేసి మరింత హైప్ పెంచాలని చిత్రయూనిట్ భావిస్తోంది. వార్ 2లో హృతిక్, కియారా పాత్ర మధ్య ప్రేమను చూపించే అందమైన



ట్రాక్‌గా ఈ పాటను కంపోజ్ చేస్తున్నారట. ఇదే వార్ 2 నుంచి వచ్చే మొదటి పాట అవుతుందన్న సంగతి తెలిసిందే. థియేట్రికల్ యాక్షన్ ప్యాక్డ్ వార్ 2 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషలలో థియేటర్లలో విడుదల కానుంది.

## నెట్ వర్క్ మిస్ అయితే..

ఇరవై యేళ్ళ క్రితం ప్రేమికులు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది కామ్నా జఠల్మాని. కాస్తంత గ్యాప్ తర్వాత ఇప్పుడు కామ్నా నెట్ వర్క్ వెబ్ సీరిస్ లో ఓ కీలక పాత్రను



పోషించింది. ఇది ఆహాలో స్ట్రీమింగ్ కాబోతోంది. ప్రముఖ నటుడు శ్రీరామ్, శ్రీనివాస సాయి, ప్రియా వడ్లమాని, జామ్నా జఠల్మానీ ప్రధాన పాత్రలు పోషించిన వెబ్ సీరిస్ నెట్ వర్క్. ఈ నెల 31 నుండి ఆహాలో ఇది స్ట్రీమింగ్ కాబోతోంది. సతీశ్ చంద్ర నాదెళ్ళ దర్శకత్వంలో లావణ్య ఎన్.ఎస్., జంగం ఎం గ్రేస్ నిర్మించిన ఈ వెబ్ సీరిస్ కు శేఖర్ చంద్ర సంగీతం అందించారు. ఒక్క రోజులో జరిగే నాలుగు కథల సమాహారం ఇది. ఓ క్లిష్టమైన పరిస్థితుల్లో నెట్ వర్క్ మిస్ అయితే... ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో తెలియచెప్పే వెబ్ సీరిస్ ఇది. తాజాగా దీని ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.

## రేయింబవళ్లు ఉస్తాద్ పరుగులు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రేయింబవళ్ళు పనిచేస్తున్నారు. ఓ పక్క ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే కమిట్ అయిన సినిమాను పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ నటించిన ఖిహరిహర వీరమల్లుఖి సినిమా ఈ నెల 24న విడుదలై థియేటర్లలో సందడి చేస్తుండగానే... ఆయన ఓజీ సినిమా షూటింగ్‌ను పూర్తి చేశారు. తాజాగా ఖిఉస్తాద్ భగత్ సింగ్ సినిమా క్లయిమాక్స్‌నూ కంప్లీట్ చేశారు. భావోద్వేగాలు, యాక్షన్‌తో కూడిన ఈ క్లయిమాక్స్‌ను దర్శకుడు హరీశ్ శంకర్ అద్భుతంగా తెరకెక్కించాడని నిర్మాతలు, మైత్రీ మూవీస్ అధినేతలు నవీన్ ఎర్నేని, రవిశంకర్ చెబుతున్నారు. ఈ క్లయిమాక్స్‌కు నబకాంత కొరియోగ్రఫీ అందించారు. ఈ సీక్వెన్స్ అద్భుతంగా రావడంత పవన్ కళ్యాణ్ సైతం హర్షం వ్యక్తం చేశారు. షూటింగ్ పూర్తి అయిన తర్వాత నబకాంత టీమ్ లోని అందరికీ ఆయన ఫోటోగ్రాఫ్స్ ఇచ్చారని చిత్రబృందం తెలిపింది. గబ్బర్ సింగ్ లాంటి సూపర్ డూపర్ హిట్ సినిమా తర్వాత పవన్ కళ్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రాబోతున్న ఈ సినిమా మీద కూడా భారీ అంచనాలే ఉన్నాయి. ఈ మూవీలో శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లుగా నటించారు. ఇందులో ఇతర ప్రధాన పాత్రలను పార్థిబన్, కె. ఎస్. రవికుమార్, రాంకీ, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, నాగ మహేష్, టెంపర్ వంశీ తదితరులు పోషిస్తున్నారు. ఈ సినిమాకు అత్యున్నత సాంకేతిక బృందం పనిచేస్తోంది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. యువ ప్రతిభావంతుడు ఉజ్వల్ కులకర్ణి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రామ్‌లక్ష్మణ్ ద్వయం, నబకాంత మాస్టర్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడిగా అయనంక బోస్, కాస్ట్యూమ్ డిజైనర్‌గా నీతా లుల్లా, కళా దర్శకుడిగా ఆనంద్ సాయి వ్యవహరిస్తున్నారు.

## రగిలే రగిలే మొదలయ్యే యుద్ధాలే

విజయ్ దేవరకొండ, భాగ్య శ్రీ భోర్సే జంటగా జర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సితార ఎంటర్ టైన్‌మెంట్స్ నిర్మాణంలో రూపొందిన చిత్రం కింగ్డమ్. అనిరుద్ రవిచందర్ సంగీతం అందించాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసి ఓ రేంజ్‌లో నిల బెట్టాయి. జూలై 31న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా ప్రేఓకుల ఎదుటకు రాబోతుంది.

ఈ నేపథ్యంలో ఇటీవల తిరుపతి, హైదరాబాద్‌లలో ప్రత్యేక ఈవెంట్లు నిర్వహించి సినిమాకు మరింత బజ్ తీసకు వచ్చారు. కాగా తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి రగిలే రగిలే అంటూ సాగే థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించగా సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించారు. హైదరాబాద్ లోని యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో "కింగ్‌డమ్ ప్రీ రిలీజ్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.





## మిఠాయి పొట్లమే..


విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ జంటగా తమిళంలో రీసెంట్‌గా వచ్చిన చిత్రం తలైవన్ తలైవి. ఇప్పుడీ సినిమాను సర్ మేడమ్‌అనే పేరుతో తెలుగులోకి అనువదించి రిలీజ్ చేస్తున్నారు. గత వారమే రిలీజ్ కావాల్సి ఉన్న ఈ సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ నేపథ్యంలో వాయిదా వేసి ఆగష్టు1న థియేటర్లకు తీసుకు వస్తున్నారు. ఈక్రమంలో ఇప్పటికే విడుదల చేసిన టీజర్, ట్రైలర్ సినిమాపై మంచి స్పందనను తీసుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా ఈచిత్రం నుంచి గంటల వ్యవధిలోనే రెండు పాటలను యూట్యూబ్ లో రిలీజ్ చేశారు. అందులో ఒకటి మెలోడీ కాగా, మరోటి ఎమోషనల్ సాంగ్. ఈ రెండు పాటలకు రాంబాబు గోసాల సాహిత్యం అందించగా సంతోష్ నారాయణన్‌సంగీతం అందించారు. మిఠాయి పొట్లమే అంటూ సాగే పాటను శ్రీధర్ రమేశ్, పవిత్రా చారి ఆలపించగా, కన్నా నీ చూపే ఊపిరిలే అంటూ సాగే పాటను శరత్ సంతోష్ ఆలపించాడు.

## మాస్ జాతరకు ఫినిషింగ్ టచ్



మన టాలీవుడ్ మోస్ట్ ఎనర్జిటిక్ స్టార్ హీరో మాస్ మహారాజ రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కిస్తున్న అవైటెడ్ మాస్ చిత్రమే "మాస్ జాతర". మళ్ళీ క్రాక్ సినిమా తర్వాత తన నుంచి వస్తున్న ప్రాపర్ కమర్షియల్ సినిమాగా మంచి అంచనాలు దీనిపై ఉన్నాయి. ప్రామిసింగ్ గ్లింప్స్ సహా మంచి ఫస్ట్ సింగిల్‌లో ప్రామిసింగ్ ఎంటర్టైన్మెంట్ ని అందించడానికి రెడీ అవుతున్న సినిమాకి మాస్ మహారాజ ఫినిషింగ్ టచ్ ఇచ్చే పనిలో ఉన్నారు. లేటెస్ట్‌గా సినిమా డబ్బింగ్‌ని ముగించేందుకు రవితేజ ఇప్పుడు డబ్బింగ్ స్టూడియోలో ఎంటర్ అయ్యారు. సో ఇవి అయ్యిపోతే ఇక అసలు మాస్ జాతర దగ్గరలోనే ఉందని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి భీమ్స్ సంగీతం అందిస్తుండగా సితార ఎంటర్టైన్మెంట్స్ అలాగే ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ ఆగస్ట్ 27న సినిమా గ్రాండ్ గా విడుదలకి సిద్ధం అవుతోంది.

## నవ్వులపల్లకిలో భార్యభర్తల బాట



లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం సతీ లీలావతి. ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి) ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. భార్య, భర్త మధ్య ఉండే అనుబంధాన్ని ఎమోషనల్‌గానే కాకుండా ఎంటర్‌టైనింగ్‌గానూ తెరకెక్కించిన ఫన్నీ ఎంటర్‌టైనర్ సతీ లీలావతి. మంగళవారం మేకర్స్ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే లావణ్య, దేవ్ మోహన్ జంట పెళ్లి చేసుకుని ఆనందంగా ఉంటుంది. కానీ నెక్స్ట్ సీన్‌లోనే దేవ్ మోహన్‌ను లావణ్య కొట్టి కట్టేసుంటుంది. వారి మధ్య జరిగే గొడవకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను టీజర్‌లో మనం గమనించవచ్చు. అలాగే భార్య భర్తల మధ్య జరిగే గొడవలో వి.కె.నరేష్, వి.టి.వి.గణేష్, సప్తగిరి, జాఫర్, మొట్ట రాజేంద్రన్ ఎందుకు ఇన్ వాల్వ్ అయ్యారు. అసలు గొడవేంటి? అనే విషయాలను తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందేనంటున్నారు దర్శక నిర్మాతలు. షూటింగ్ పూర్తి చేసుకున్న సతీ లీలావత్తి సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న ప్లానింగ్ ప్రకారం మేకర్స్ సినిమాను శరవేగంగా పూర్తి చేసి సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఫీల్ గుడ్ మూవీగా అందరినీ ఆకట్టుకునేలా, అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ మూవీకి సంగీత దర్శకుడిగా మిక్కీ జే మేయర్, కెమెరామెన్‌గా బినేంద్ర మీనన్, ఎడిటర్‌గా సతీష్ సూర్య పని చేస్తున్నారు.




## కింగ్‌కు అరుదైన గౌరవం

అక్కినేని నాగార్జునను తెలుగు ప్రేక్షకులు నాగ్ అని, మన్మథుడు అని, కింగ్ అని ముద్దుగా పిలుచుకుంటూ ఉంటారు. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాల ప్రభావం వల్ల పాన్ ఇండియా ప్రేక్షకులూ అలానే అంటున్నారు. అయితే ఓ దేశంలో మాత్రం నాగార్జునను నాగ్ సమా అని పిలుస్తున్నారు. దీని వెనుక పెద్ద కథే ఉంది. కుబేర సినిమా విడుదల సందర్భంగా ఈ విషయం బయటకు వచ్చింది. కుబేర సినిమా ఇటీవల ఓటీటీలో విడుదలైన తర్వాత ప్రపంచం మొత్తం ఆసక్తిగా చూస్తోంది. అలా జపాన్ వాసులు సినిమాను చూసి తమ ఆనందాన్ని సోషల్ మీడియాలో వెలిబుచ్చుతున్నారు. సినిమా గురించి, అందులో దీపక్ పాత్రలో నాగార్జున నటన గురించి, నాగ్ గురించి ప్రత్యేకంగా రాసుకొస్తున్నారు. ఈ క్రమంలో నాగ్ సమా అని పిలుస్తుండటం గమనార్హం. దీంతో అసలు ఈ"సమ్మా ఏంటి అని ఆరా తీస్తే ఆసక్తికర విషయం ఒకటి బయటికొచ్చింది.

మన గౌరవం, మర్యాద ఇచ్చేటప్పుడు గారు అని అంటుంటాం కదా అలా జపనీయులు సమా అని అంటారట. జపాన్లో దేవుళ్లు, రాజులను, గొప్పవాళ్ల గురించి మాట్లాడేటప్పుడు ఆఖరులో సమా అనే పదం జోడిస్తారు. ఆ గౌరవం ఇప్పుడు నాగార్జునకు దక్కింది. దీనికి సంబంధించి జపనీయుల సోషల్ మీడియా పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇదంతా ఎక్కడ మొదలైందా అని చూస్తే.. రణబీర్ కపూర్ బ్రహ్మాస్త్ర సినిమాలో అక్కినేని నాగార్జున ఓ ప్రధాన పాత్ర పోషించారు. ఆ సినిమా జపాన్ ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకుంది. అప్పటి నుండి నాగార్జునకు అక్కడ ఫ్యాన్ బేస్ పెరిగింది. అలా"సమ్మా అనే గౌరవం కూడా యాడ్ అయింది. ఇప్పుడు కుబేర సినిమాలో నటన చూసిన తర్వాత ఆ ప్రేమ, అభిమానం, సమా ఇంకా పెరిగాయన్నమాట. రజనీకాంత్ కూలీ సినిమాలోనూ నాగార్జున నటిస్తుండటంతో ఆ సినిమా గురించి మాట్లాడుతున్నప్పుడు కూడా నాగ్ సమా అనే రాస్తున్నారు జపనీయులు.

## భయపెడుతున్న సంజు బాబా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ అలాగే రిద్ధి కుమార్ లు హీరోయిన్స్‌గా దర్శకుడు మారుతీ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రమే ది రాజా సాబ్ కోసం అందరికీ తెలిసిందే. హారర్ అండ్ కామెడీ






ఎంటర్టైనర్ గా ప్లాన్ చేస్తున్న భారీ చిత్రం టీజర్ తర్వాత మాత్రం మరిన్ని అంచనాలు సెట్ చేసుకుంది. మరి ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ కూడా పవర్ఫుల్ రోల్ చేస్తున్న సంగతి తెలిసిందే. టీజర్‌లో తనపై విజువల్స్ కూడా అందరినీ ఆశ్చర్యపరిచాయి. ఇక నేడు సంజయ్ పుట్టినరోజు కానుకగా మేకర్స్ ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్‌ని విడుదల చేశారు. మరి ఇందులో సంజయ్ సంజు బాబాగా ఒక వయసు మళ్ళిన ముసలి రాజుగా మీసం మెలేస్తూ, సాలీడు గూళ్ళ నడుమ భయానకంగా కనిపిస్తున్నాడు.

ఇలా మేకర్స్ స్పెషల్ విషెస్ ని అందించారు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా టీజీ విశ్వ ప్రసాద్ అలాగే ఇషాన్ సక్సేనాలు నిర్మాణం వహిస్తున్నారు.

## ఎప్పటికీ నేను తెలుగోళ్ల బక్కోడినే

అభిమానులందు తెలుగు అభిమానులు వేరయా అని చెప్తే అతిశయోక్తి అస్సలు అనిపించదు. భాషా భేదం లేకుండా.. రంగురూపు చూడకుండా.. చిన్నా పెద్ద అస్సలు పట్టించుకోకుండా కథ నచ్చితే హిట్ చేస్తారు. హీరో నచ్చితే గుండెల్లో పెట్టుకుంటారు. ఒక్కసారి కనుక అభిమానిగా మారితే పోయేవరకు వారి గుండెల్లోనే ఉంచుకుంటారు. అది తెలుగువారి అభిమానం. అందుకే ఎన్ని ఇండస్ట్రీలో ఉన్న ఏ ఒక్క స్టార్ ను అడిగినా చెప్తారు.. తెలుగువారి అభిమానం గురించి. కేవలం హీరోలను మాత్రమే అభిమానిస్తారేమో అనుకుంటారు.

తెలుగువారికి ఎవరైనా నచ్చారు అంటే.. వారిని సింహాసనం మీద కూర్చోబెడతారు. ఒకప్పుడు మ్యూజిక్ డైరెక్టర్స్ అంటే అప్పుడప్పుడు కనిపించడం తప్ప ప్రమోషన్స్‌లో కనిపించేవారు కాదు. కానీ, ఇప్పుడు అలా కాదు.. మ్యూజిక్ డైరెక్టర్స్ డైరెక్ట్‌గా మ్యూజిక్ కన్సర్ట్ ఏర్పాటుచేసి సినిమాలోని సాంగ్స్‌ను పాడి వినిపిస్తున్నారు. అలా ప్రమోషన్స్‌లో ఎక్కువ కనిపించే మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్. కోలీవుడ్‌ను తన మ్యూజిక్‌తో షేక్ ఆడించిన అనిరుధ్ ఈ మధ్య తెలుగు సినిమాలతో బిజీగా మారాడు. తెలుగువారు అనిరుధ్‌కు ముద్దుగా బక్కోడు అని పేరు పెట్టిన విషయం కూడా తెల్సిందే. ప్రస్తుతం అనిరుధ్ మ్యూజిక్ అందిస్తున్న చిత్రాల్లో కింగ్డమ్ ఒకటి. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో ప్రమోషన్స్ షురూ చేసిన మేకర్స్ కింగ్డమ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఇక ఈ ఈవెంట్‌లో బక్కోడు.. తన హిట్ సాంగ్స్ పాడి రచ్చ రేపాడు. ఇక ఈ ఈవెంట్‌లో అనిరుధ్.. తెలుగువారు తనపై చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు తెలిపాడు. అది కూడా తెలుగు నేర్చుకొని మరీ అనిరుధ్.. వారి ప్రేమకు థాంక్స్ చెప్పుకొచ్చాడు. కింగ్డమ్ సినిమా కోసం అందరూ చాలా కష్టపడ్డాం. ముఖ్యంగా నాగవంశీ.. నా నుంచి వచ్చే ప్రతి సాంగ్ కోసం నాగవంశీ ఎదురుచూస్తూ ఉంటాడు. ఈ సినిమాలో నటించిన భాగ్యశ్రీ, సత్యదేవ్, వెంకటేష్ అందరూ చాలా బాగా చేశారు. ఇక రౌడీ హీరో విజయ్ గురించి చెప్పాలి. సాధారణంగా ఏ హీరో అయినా రిలీజ్ ఇంకో వారంలో ఉంది అంటే



వర్క్ ఫినిష్ చెయ్ అని చెప్తారు. కానీ, వీడీ నాకు పెద్ద మెసేజ్ చేశాడు. వర్క్ తో పాటు హెల్త్ కూడా ముఖ్యమే. రెస్ట్ తీసుకో అని పంపాడు. అది విజయ్ పెద్ద మనసు. కింగ్డమ్ సినిమా.. నాకే కాదు గౌతమ్‌కు, విజయ్ కు, నాగవంశీకి కెరీర్ మైల్డ్ స్టోన్ సినిమా అని చెప్పొచ్చు. ఇక ఇక్కడకు వచ్చిన అభిమానుల గురించి చెప్పాలి. 13 ఏళ్ల క్రితం నా మొదటి సినిమా 3 రిలీజ్ అయ్యింది. అప్పటినుంచి వారు నాపై ప్రేమను చూపిస్తూనే ఉన్నారు. నా తెలుగు ఫ్యామిలీ నన్ను మీ అబ్బాయిగా దత్తత తీసేసుకున్నారు. నన్ను మీ వాడిని చేసుకున్నారు. మీరు నా వాళ్లు అయ్యిపోయారు. ఎప్పటికీ నేను మీ అనిరుధ్ నే.. బక్కోడినే అంటూ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం అనిరుధ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక ఈ వ్యాఖ్యలు విన్న తెలుగు అభిమానులు బక్కోడా.. ఒక్క మాటతో గుండెలను పిండేశావ్ కదరా అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

## రొమాంటిక్‌గా తెలుసు కదా

యూత్ ఐకాన్ స్టార్ సిద్ధు జొన్నలగడ్ హీరోగా రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా తెరకెక్కుతున్న చిత్రం తెలుసు కదా. ఈ సినిమాతో కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన దర్శకురాలిగా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. ఈ సినిమాను దీపావళి కానుకగా అక్టోబరు 17న రిలీజ్ చేయబోతున్నారు. మూవీ ప్రమోషన్ లో భాగంగా తాజాగా మల్లిక గంధ అంటూ సాగే పాటను రిలీజ్ చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ లిరిక్స్ రాయగా తమన్ సంగీతం అందించాడు. సింగర్ సిద్ శ్రీరామ్ మరోసారి తనమార్క్ చూపించారు. పాటను అద్భుతంగా పాడాడు. థమన్ మ్యూజిక్, సిద్ శ్రీరామ్ వాయిస్ పాటను ఎక్కడికో తీసుకువెళ్లింది. తంబురా, ఫ్లూట్ లాంటి ట్రెడిషనల్ వాయిద్యాలను మోడ్రన్ టచ్ లో వినిపించడం అదిరిపోయింది. సిద్ శ్రీరామ్ లిస్టులో మరో హిట్ పడినట్టే అని మ్యూజిక్ లవర్స్ అంటున్నారు. ఈ మెలోడీ సాంగ్‌లో సిద్ధు, రాశీఖన్నా మధ్య రొమాంటిక్ సీన్స్ ఆకట్టుకుంటున్నాయి. కాగా ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు.



## మూడు ముక్కల పవర్ పేట నుంచి నితిన్ ఔట్





పెద్ద హీరోతో సినిమా కాకపోయినా.. టాలీవుడ్‌లో గత కొన్నేళ్లుగా మాట్లాడిన, ఇప్పుడు పెద్దగా మాట్లాడని సినిమా పవర్ పేట. గుర్తొచ్చిందా ఈ సినిమా అప్పుడెప్పుడో నితిన్ – కృష్ణ చైతన్య కాంబినేషన్‌లో అనౌన్స్ అవ్వడానికి అంతా రెడీ చేసుకున్న సినిమా ఇది. చాలా రోజులు ఈ సినిమా గురించి చర్చలు జరిగాయి. ఎందుకంటే సగటు తెలుగు సినిమా స్టైల్‌కు చాలా దూరంగా ఈ సినిమా ఉంటుంది అని అప్పట్లో చెప్పుకొచ్చారు. ఇప్పుడు వివిధ పరిస్థితుల నేపథ్యంలో ఈ సినిమా చేతులు మారింది అని అంటున్నారు. అలాగే నిర్మాత కూడా మారారు అని సమాచారం. రౌడీ ఫెలో, చల్ మోహనరంగా, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలతో డిఫరెంట్ దర్శకుడు అనే పేరు తెచ్చుకున్నారు కృష్ణ చైతన్య. అయితే విజయం విషయంలో మాత్రం ఇంకా ఆశించిన ఫలితం అందుకోవడం లేదు. ఈ క్రమంలో పవర్ పేట పేరుతో ఒక కథ రాసుకున్నారు. నితిన్ హీరోగా తెరకెక్కించాలని ప్లాన్ చేశారు. బడ్జెట్ కారణాలు, నితిన్‌కు వరస ఫ్లాపులు, కృష్ణ చైతన్య సినిమాల ఫలితాలు ఇలా కొన్ని కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు వేరే హీరో, నిర్మాతతో పట్టాలెక్కించే పనిలో ఉన్నారని సమాచారం. యాత్ర, ఆనందో బ్రహ్మ లాంటి సినిమాలు తీసిన 70 ఎంఎం ఎంటర్ టైన్మెంట్స్ నిర్మాణంలో ఈ సినిమా స్టార్ట్ అవుతుంది అని చెబుతున్నారు. హీరోగా సందీప్ కిషన్ నటిస్తాడని సమాచారం. గతంలో వచ్చిన సమాచారం ప్రకారం అయితే పవర్ పేట సినిమా మూడు భాగాలుగా రావాలి. కానీ ఇప్పుడు ఒక్క పార్ట్‌గానే తీద్దాం అనుకుంటున్నారట. గుంటూరు నగరం నేపథ్యంలో ఒక గ్యాంగ్ స్టర్ బాల్యం నుంచి వయసు మళ్లే దాకా జరిగిన పరిణామాలు సినిమాలో చూపిస్తారట.. 70 ఎంఎం టర్‌టైన్మెంట్స్ టీమ్ ఐదుగురు యువ హీరోలతో సినిమా అనౌన్స్ చేసి రీఎంట్రీ స్ట్రాంగ్‌గా ఇచ్చే ఉద్దేశంలో ఉందని సమాచారం. ఈ సినిమా ఆ ఐదులో ఒకటి అని చెబుతున్నారు.



### అవతార్ 3 ట్రైలర్ ఆగయా

అవతార్ ఫైర్ అండ్ యాష్ ట్రైలర్ విడుదలైంది, విజువల్ ఎఫెక్ట్స్, యుద్ధ సన్నివేశాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అయితే ఈ మూవీ డిసెంబర్ 19, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది

# పుస్తకాల ఎటిఎమ్




అపార జ్ఞాన సంపదకు భాండాగారం. మూడక్షరాల పుస్తకం.. చారిత్రక ఆధారాల్ని సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలోనే కాదు.. మనిషి వ్యక్తిత్వాన్ని మార్చగల శక్తీ పుస్తకానికి ఉందంటారు ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి. అందుకే, ఈ తరంలో తగ్గుతున్న పఠనాసక్తిని తిరిగి పెంపొందించడానికి ప్రయోగాత్మకంగా సొంత డబ్బుతో 'ఏలూరు బుక్ నూక్స్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అది విజయవంతం కావడంతో త్వరలోనే మరో 100 ప్రదేశాలకు విస్తరించ నున్నారు. పుసనతకాలు చదవాలనే ఆసక్తి ఉన్నా.. అందరికీ లైబ్రరీకి వెళ్లే తీరిక ఉండదు. అందుకే, రోడ్డువారన ఎళ్తూనే కాసేపు ఆగి పుస్తకాలు చదివేలా నగరంలో బుక్ బాక్స్‌లను ఏర్పాటుచేశాం. భద్రత లేకుండా బహిరంగంగా పుస్తకాలు పెడితే ఉంటాయా? అసలు ఎవరు చదువుతారు? అన్నారు కొందరు. అదీ నిజమే! ఎంతని కాపలా కాస్తాం. ప్రజలు మనది అనుకోవాలి. నిజానికి పుస్తకాలు పెట్టిన తొలిరోజు రాత్రే కొందరు వాటిని మాయం చేశారు. బాధనిపించినా వెనక్కి తగ్గలేదు. తిరిగి మరికొన్నికొత్త బుక్స్ పెట్టాం. దాతలు ముందుకు రావడంతో మరికొన్ని చోట్లా ఏర్పాటుచేశాం. ఇందులో కథలు స్ఫూర్తి పుస్తకాలతోపాటు అకడమిక్, కాంపిటీటివ్ బుక్స్ కూడా ఉన్నాయి. ఇప్పుడు విద్యార్థులు, బాటసారులు.. ఇలా చాలామందే వాటినిఉపయోగించుకుంటున్నారు. ప్రజల సలహాతో ప్రస్తుతం ఇది 'ఎనీ టైమ్ బుక్' కార్యక్రమంగా మారింది. త్వరలోనే జిల్లాలోని మరో 100 ప్రదేశాల్లో వీటిని ఏర్పాటుచేయ నున్నాం అంటారు ధాత్రిరెడ్డి. □



# కేక పెట్టించిన కెక్ చీర!

పెళ్లంటేనే ఒక అద్భుతం. పెళ్లికి ముందు, తర్వాత కూడా బోలెడన్ని ఆచారాలూ, ఆర్భాటాలూ ఉంటాయి. రంగురంగుల పట్టు వస్త్రాలు, ఆహా అనిపించే విందు భోజనాలతో కనువిందుగా, కోలాహలంగా ఉంటుంది. ఆ వైభవానికి ఇంకాస్త కళాత్మకత జోడించాలనుకున్నారు అబ్బాయి తరుపువారు. కోనసీమ జిల్లా అమలాపురంలో ఒక నిశ్చయ తాంబూల వేడుకలో మగపెళ్లివారు వధువుకు అచ్చం పట్టుచీర లాంటి కేక్‌తో స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఎరుపు, జరీ బోర్డరుతో ఆకుపచ్చ చీర భేషుగ్గా ఉందనుకుంటే. దాని మీద అదనపు హంగులుగా జాకెటు ముక్క, తాంబూలం,గాజులు, గొలుసు, పసుపు, కుంకుమ భరిణెలు-టాపింగ్‌తో అబ్బురపరిచేలా ఉంది. అచ్చం పట్టుచీరను పోలిన కేకు అందర్నీ ఆకట్టుకుంది. చక్కటి మధుర జ్ఞాపకంగా, మనసులో నిలిచిపోయేలా ఉంది' అంటూ అమ్మాయి తరపువారు సంబరపడిపోతున్నారు. □






చాక్లెట్.. చాలామంది చిన్ననాటి జ్ఞాపకాల్లో భాగం. బాగా నచినచందనుకోండి.. భిన్న రకాల్నీ రుచి చూడాలనుకుంటాం. **అపర్ణ గొర్రెపాటి** కూడా అంతే! అయితే ఆమె రుచిని ఆస్వాదించడానికే పరిమితం కాలేదు. కొత్తవాటిని సృష్టించి ఇతరులు ఆస్వాదించేలా చేయాలనుకున్నారు. అంతేనా చాక్లెటీర్‌గా విదేశాల్లోనూ గుర్తింపు పొందారు. ఈ తొలి తరం వ్యాపారవేత్త గూర్చి తెలుసుకుందాం.

చాక్లెట్లు, క్యాండీలంటే ఇష్టపడని అమ్మాయి ఉంటుందా? నేనూ అంతే అన్నీ ప్రయత్నించేదాన్ని. బంధువుల్లో ఎవరైనా విదేశాలకు వెళ్లొస్తే చాక్లెట్లు తెచ్చే వాళ్లు. వాటి రుచి, ఫ్లేవర్లు మనకు దొరికే వాటితో పోలిస్తే భిన్నంగా తోచేవి. అయితే తయారీ ప్రయత్నించాలనుకున్నది మాత్రం మా బాబుకోసం. నా సంస్థకు 'జుకి' అని పేరు పెట్టా.

వ్యాపారానికి కొత్త. ప్రతిదీ నేర్చుకోవాల్సిందే. మెటీరియల్ సమకూర్చుకోవడం, మార్కెటింగ్, రిటైలింగ్ వంటివన్నీ అవగాహన తెచ్చుకోవడం అంత సులవు కాలేదు. దీనికితోడు మే సంస్థ స్థాపించగానే కొవిడ్. భవిష్యత్తేంటన్న భయం మామూలే. కానీ వెంటనే తేరుకుని ఆన్‌లైన్ సేవలు మొదలుపెట్టాం ఈ విషయంలో మా బృందం నా వెన్నంటే నిలిచింది. కాబట్టే, నిలదొక్కుకోగలిగాం. చాక్లెట్ నా దృష్టిలోఓ భావోద్వేగం, వేడుక, కళాఖండం.. అందుకే ఫ్లేవర్లు, దాని రూపరేఖలు, వాడే పదార్థాలు, బ్రెడ్, డెజర్ట్‌ల్లో వేటితో జత చేయాలి.. ఇలా ప్రతిదానిలో ప్రయోగాలు చేస్తుంటా. కేవలం తయారీ, డెజర్ట్‌లు, పేస్ట్రీల మెనూ సిద్ధం చేయడం, ప్రెజెంటేషన్‌పై దృష్టి పెట్టడమే కాదు. మా చాక్లెట్లు, ఉత్పత్తుల గురించి వినియోగదారులకు పరియం చేస్తుంటా. ఎప్పటికప్పుడు వాళ్ల నుంచి ఫీడ్‌బ్యాక్‌నీ తీసుకుంటా. కాబట్టే, గ్లోబల్ లీడర్స్ సమిట్‌లో జుకి 'వరల్డ్ బెస్ట్ ఎమర్జింగ్ బ్రాండ్స్' పురస్కారం దక్కించుకుంది. 'టైమ్స్' నుంచి 2021-24 వరకు వరుసగా బెస్ట్ చాక్లెటీర్ అవార్డునీ అందుకున్నా. ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ద ఇయర్, విమెన్ అచీవర్, విమెన్ ఎంపవర్‌మెంట్ లీడర్‌షిప్ సహా ఎన్నో పురస్కారాలూ వరించాయి.

# చాకెట్లూ.. పురస్కారాలు



మార్కెట్‌లో దొరికేవి అంతగా సంతృప్తి ఇవ్వక పోయేసరికి తయారీలో శిక్షణ తీసుకున్నా. మాది హైదరాబాద్ కుటుంబంలో అందరూ డాక్టర్లు, ప్రొఫెసర్లు, రైటర్లు, లాయర్లే. నేనూ వాళ్ల బాటలోనే నడుస్తా అనుకున్నారు. కానీ సాఫ్ట్‌స్కిల్స్ ట్రైనర్‌నయ్యా. కార్పొరేట్ ఉద్యోగులకు కమ్యూనికేషన్, లీడర్‌షిప్, టీమ్ బిల్డింగ్.. వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చేదాన్ని. ఖాళీ సమయంలో చాక్లెట్ తయారీ నేర్చుకునేదాన్ని. ఎంతగా నచ్చిందంటే సంబంధిత కోర్సులన్నీ చేయాలనిపించింది. ముంబయి, ఫ్రాన్స్‌ల్లో ప్రొఫెషనల్ కోర్సులే చేశా. ఫ్రాన్స్‌లో వంద ఏళ్లనాటి ప్రముఖ సంస్థలోనూ, బెల్జియం, అమెరికాల్లో ప్రముఖ మాస్టర్ షెఫ్‌లతోనూ పనిచేశా. ఈ అనుభవంతో సొంత సంస్థను స్థాపించాలని హైదరాబాద్‌కి వచ్చా. నా లక్ష్యం స్వచ్ఛమైన చాక్లెట్ కదా.. అందుకే ఆ అర్థమొచ్చేలా

**తిరిగి ఇవ్వాలనీ...** నా ప్రయాణమేమీ సులువు కాదు. ఏళ్ల అభ్యాసం, ఎన్నో ప్రయోగాలు, వైఫల్యాలు.. ఇవన్నీ దాటుకుంటూ ముందుకుసాగా. అందుకే నాలా చాక్లెట్ల తయారీ, బేకింగ్ మీద ఆసక్తి ఉన్నవారికోసం ఏదైనా చేయాలనుకున్నా. '100 ఫోల్డ్స్ అకాడమీ' ప్రారంభించి శిక్షణనిస్తున్నా. ఆరోగ్యకరమైన, విలువలతో కూడిన నిపుణులను తయారు చేయడం నా ఉద్దేశం. దీన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లడం, జుకిని విస్తరించడం.. భవిష్యత్ లక్ష్యాలు. ఒక్కోసారి వెనక్కి చూసుకున్నప్పుడు నచినచంది చేయాలనిపించినప్పుడు వెంటనే ధైర్యంగా చేయాల్సింది అనిపిస్తుంటుంది. అందుకే ఈ తరానికి నచ్చితే తప్పక ప్రయత్నించమని చెబుతా. అలాగే, నేర్చుకోవడానికి.. నేర్చుకుంది మర్చిపోయి, తిరిగి కొత్తది నేర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండండి. సానుకూలమైన వ్యక్తులు మీ చుట్టూ ఉండేలా చూసుకోండి. కానీ మిమ్మల్నే మీరు నమ్మండి. వైఫల్యాలు వస్తాయి. అలాగని ఆగొద్దు. వాటిని పాఠాలుగా తీసుకుంటూ ముందుకే సాగండి. అప్పుడే అసలైన విజయాలు పరిచయమవుతాయనీ సలహానిస్తుంటా.



చాక్లెట్ తయారీ ఫ్యాక్టరీల్లో ప్రొడక్షన్, ప్యాకేజింగ్ సేల్స్ అన్నింటినీ ఎక్కువగా మహిళలే చేస్తారు. అంతేకాదు, అందరికీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో చాక్లెట్లన్నీ శాకాహార పదార్థాలతో తయారుచేస్తారట. □

# ఇంట్లో మొక్కలకు వాన నీరు

**ఇంట్లో డైనింగ్ టేబుల్ లేదా కిటికీలో ఉండే ఇండోర్ మొక్కలకు ఈ సీజన్‌లో వర్షపు నీటిని అందేలా చేయొచ్చు. అలాగని భారీ వర్షంలో కాకుండా చిన్న చిన్నకులు పడే చోట వీటిని ఉంచితే అవి చక్కగా పెరుగుతాయి.**

వర్షపునీరు మొక్కలకు పలు ప్రయోజనాలనిస్తుంది. సాధారణంగా పంపు నీటిలో లవణాలు, ఖనిజాలుంటాయి. ఈ నీటిని మొక్కలకు పోయడంవల్ల ఇవన్నీ తొట్టెలలోని మట్టిలో కరిగి ఉంటాయి. ప్రత్యేకంగా కాల్షియం,



మెగ్నీసియం ఎక్కువగా చేరిపోతయాఇ. దాంతో మట్టిపై కాల్షియం కార్బొనేట్ పొర ఏర్పడుతుంది. ఫలితంగా మట్టి ఎండిపోయినట్లు అయ్యి నీటిని పీల్చుకోదు. మొక్కకు ఆక్సిజన్ అందనివ్వదు. అయితే వర్షపునీరు సహజంగా మృదువైంది. ఇది తొట్టెలో పేరుకున్న ఖనిజాలను బయటకు పంపడంలో సహచపడి, మొక్క ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. ఆకులపై ఉండే రంధ్రాలను వర్షపునీరు తెరిచేలా చేస్తుంది. దీంతో కిరణజన్య సంయోగక్రియ కోసం కార్బన్ దయాక్సైడ్, పోషకాలను తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపడేలా చేస్తుంది. దీంతో మొక్క ఎదుగుదల బాగుంటుంది.

**.. ఏం చేయాలి....**

సాధారణంగా ఇండోర్ మొక్కల తొట్టెల్లోని మట్టి చెమ్మగా ఉంటుంది. వీటిని గాలి ఎక్కువగా వీచకుండా చిన్నగా పడుతున్న వర్షంలో ఉంచితే దెబ్బ తినవు. వర్షపునీరులో ఎక్కువ ఆక్సిజన్ ఉంటుంది. దీంతో తొట్టెలో నీరు నిండపోయినా మొక్కకు అంతగా ప్రమాదం ఉండదు. అలాగని ఎక్కువ వర్షంలో లేదా ఎక్కువ సేపు మాత్రం ఇండోర్ మొక్కలను ఉంచకూడదు. అలాగేరాత్రి సమయాల్లో బయట వదిలేయకుండా ఇంట్లోకి తేవడం మంచిది. పగటిపూట వర్షం వెలిసిన తర్వాత కూడా మొక్కను బయట ఉంచకూడదు. వర్షం తర్వాత వచ్చే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల మొక్క దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఈ వర్షాకాలంలో తగినంత వర్షపాతాన్ని గుర్తించి మీ ఇండోర్ మొక్కలనూ మరింత ఆరోగ్యంగా ఎదిగేలా చేయండి. □

# నువ్వులడ్డు కుదురుగా !

**ఈ లడ్డూలు చలిలో** ఆరోగ్యాన్నీ, రుచినీ ఇస్తాయి. వీటిల్లో క్యాల్షియం, ఐరన్, పొటాషి యం, పీచు ఉంటాయి. కాబట్టి పిల్లల ఆరోగ్యానికి చాలా మంచిది. వీటి కోసం పావు కప్పు పల్లీలు, మూడోవంతు కప్పు తెల్ల నువ్వులు, పావు కప్పు కొబ్బరిపొడి, అర కప్పు బెల్లం తురుము, పావుచెంచా యాలకులపొడి, రెండు చెంచాల నెయ్యి తీసుకోవాలి. మందపాటి అడుగున్న కడాయిలో మొదట నువ్వులు , తర్వాత పల్లీలు దోరగా వేయించుకోవాలి. వాటిని చల్లారనిచ్చి.. ఈ లోపు కొబ్బరి పొడిని బంగారు రంగు వచ్చేంతవరకూ వేయించుకోవాలి. పల్లీల పొట్టు తీసి బరకగా మిక్సీ పట్టుకోవాలి. ఒక పాత్రలో యాలకుల పొడి, పల్లీల పొడి, నువ్వులు వేసి కలపాలి. స్టౌపై కడాయి పెట్టి దానిలో బెల్లం తురుము వేసి నాలుగు చెంచాల నీళ్ల పోసుకోవాలి. బెల్లం పూర్తిగా కరిగే సమయానికి నువ్వులు, ల్లీలు, కొబ్బరి, యాలకులపొడి వేసుకొని బాగా కలపాలి. చేతికి నెయ్యి రాసుకుని పొయ్యిమీద పెట్టండి. పాకం ముదిరి చక్కని లడ్డూలు వేయించిన జీడిపప్పు పలుకులు కలిపినా కూడా కరకలాడుతూ రుచిగా ఉంటాయి. □



# తేమకు బూజు పట్టనీయద్దు !

వర్షకాలంలో తడితనం, గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కొన్ని రకాల పదార్థాలు బూజు పడుతుంటాయి. ఇలా జరగకూడదంటే వాటిని నిల్వ చేసే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు

- వంటింట్లో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది, తడిదనం వల్ల ఆ వాతావరణం ఎప్పుడూ తేమగా ఉంటుంది. క్రిములు, ఫంగస్, వంటివి వృద్ధి చెందే ప్రమాదం ఉంది. కాబట్టి నిత్యావసరసరుకులు మొదలైన వాటిని తేమ లేని చోట భద్రపరచాలి అలాగే తేమ చేరకుండా మధ్యమధ్యలో, కప్‌బోర్డ్ మూలల్లో సిలికాజెర్ ప్యాకెట్లను ఉంచాలి.
- గోధుమ పిండి, శనగపిండి వంటివి తేమ తగిలితే పాడవుతాయి.కాబట్టి వాటిని గాలి చొరబడని గాజు సీసాలో భద్రపరిచి అందులో కొన్ని బిర్యానీ ఆకుల్ని వేయాలి. ఈ ఆకులు ఏమాత్రం తేమ ఉన్నా పీల్చేసు కుంటాయి.



- బియ్యం, గోధుమలు, ఇతర ధాన్యాలను కూడా గాలి చొరబడని డబ్బాల్లో నిల్వ చేయవలసి ఉంటుంది. అలాగే వాటిలో కొన్ని వేపాకులు వేయడం వల్ల తేమ చేరకుండా ఉండటంతో పాటు పురుగులు పట్టకుండా కాపాడుకోవచ్చు..
- . నట్స్ డ్రైఫ్రూట్స్ మొదలైన గాలి చొరబడని, పొడిగా ఉంటే గాజు జార్లలో నిల్వ చేయాలి. ఒకవేళ ఫ్రిజ్‌లో ఉంచాలనుకునే వారు జిప్‌లాక్ బ్యాగ్‌లో వేసి ఫ్రీజర్‌కి దగ్గరగా అమర్చండి. □

# అలసట తగ్గేదిలా!



**ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులు.. క్షణం తీరి కుండదు.. ఒత్తిడి, అలసట.. ఈ విధంగా అలసట రాకుండా ఉండాలంటే శరీరంలో తగినంత శక్తి ఉండాలి. మరి ఆ శక్తి రావాలంటే ఏం చేయాలి?**

ప్రొటీన్లు మెండుగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర కండర వ్యవస్థ దృఢమవుతుంది. దీంతో ఎలాంటి అలసట లేకుండా సునాయాసంగా పనులు చేసుకోవడం సాధ్యమవుతుంది. అలాగే ప్రొటీన్లు గుండె బలంగా ఉండేందుకు, రోగ నిరోధకశక్తిని పెంపొందిం చేందుకూ దోహదం చేస్తాయి. అవసరమైన మేరకు ప్రొటీన్లు లభించే ఆహారం తీసుకుంటే తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండిన భావన కూడా కలుగుతుంది.



**నట్స్...** ప్రొటీన్లతో నిండిన బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ పరిమితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయి. సలాడ్లు కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలి.

**పాలు, పాట పదార్థాలు ...** ...కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు తగ్గటానికి తద్పడతాయి. ఈ క్రమంలో తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలను తీసుకోవాలి.



**సోయాబీన్స్..** సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మెతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. మామూలు పాలలో మాదిరిగానే సోయా పాలలోనూ ప్రొటీన్ ఉంటుంది. అయితే ఇవి కొంతమంది పడకపోవచ్చు. అలాంటి తీసువకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.

- . అలాగే బఠానీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది.
- చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి.
- ఇతర మాంసాహార పదార్థాల్లో కూడా ప్రొటీన్లు దండిగా ఉంటాయి. అయితే వీటిల్లో కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మితంగానే తినాలి. ఈ క్రమంలో చర్మం తీసేసిన చికెన్ తీసుకోవడం మంచిది. అలాగే కోడి గుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది.కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు, గుండెజబ్బు, మదుమేహం వంటి సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సలహా మేరకే ఎన్ని గుడ్లను తినొచ్చో నిర్ణయించుకోవాలి. □



# అందచందాలకు బాదం!



బాదం పప్పులు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే బాదం నూనెలో కూడా అందానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్'ఇ' మెనోశ్చాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు, మాంసకృత్తులు, పొటాషియం, జింక్.. వంటి పోషకాలు అందాన్ని ఇనుమడింపజేస్తాయి. మరి బాదం నూనె వల్ల కలిగే సౌందర్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

- జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు కొందరిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు బాదం నూనె, ఆముదం, ఆలివ్ నూనెల్ని సమపాళ్లలో తీసుకొని కలిపి.. ఈ మిశ్రమంతో కుదుళ్లను మర్దనచేసుకోవాలి. ఇలా కనీసం వారంలో రెండుసార్లు చేస్తే జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.
- స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మర్దన చేసుకోవాలి. ఇందులోని పోషకాలు చర్మానికీ తేమనందిస్తాయి.
- కళ్ల కింద నల్లటి వలయాలు ఇబ్బంది పెడుతున్నాయా? అయితే రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల బాదం నూనెనుకళ్ల కింద అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మార్పుక కనిపిస్తుంది.
- . చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి.
- దుమ్ము, ధూళి వంటివి చర్మాన్ని నిర్జీవంగా మారుస్తాయి. రెండు చెంచాల పెసరపిండిలో సరిపడా బాదం నూనె కలుపుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది
- బాదం నూనె సహజసిద్ధమైన సన్‌స్క్రీన్‌లా పనిచేస్తుంది. ఎండ వల్ల కమిలిన చర్మాన్ని సహజ రంగులోకి తీసుకొస్తుంది. పొడిబారి గరుకుగా మారిన చర్మానికి, పగిలిన మడమలకు ఈ నూనెను పట్టించి బాగా మర్దన చేస్తే మార్పు కనిపిస్తుంది. □



# తులసి దళం విశిష్టత!



మహిళలు భక్తి శ్రద్ధలతో తులసి మాతను పూజిస్తారు. ఈ తులసి శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరమైనది. అందుకే శ్రీ మహా విష్ణువును పూజించడానికి తులసిదళం ఉపయోగిస్తారు. దేవతారాధనలో తులసి ఎంతో విశిష్టమైన స్థానం వున్నది. తులసి మొక్కలు పెరటిలో పెంచుతారు. అక్కడ పవిత్రంగా ఉంచాలి. అపరిశుభ్రత ఉండరాదు. తులసి ఆకులను మాత్రమే తుంచాలి. కొమ్మలను విరువకూడదు. పవిత్రమైన మొక్క తులసి మొక్కగా భావించాలి. సమస్త తీర్థాలు, పవిత్ర నదులు, దేవతలు అందరూ తులసి దళాల్లోనే నివసిస్తారు. అనిపురాణాలు చెబుతున్నాయి. గోదాదేవి కళ్యాణం తులసి అలంకరణతోనే జరగడం విశేషం. గంగానదిలో స్నానం చేస్తే ఎంత ఫలితం కలుగుతుందో అంతట ఫల తులసిని పూజిస్తే కలుగుతుంది. పెళ్లికాని యువతులు తులసికోటని ప్రతి నిత్యం పూజిస్తే చక్కటి ఫలితం లభిస్తుంది. తులసి పరిమళం పవిత్రంగా ఉంటుంది. భక్తి శ్రద్ధలతో తులసిని పూజిస్తే చేసిన పాపాలన్నీ పోతాయి ఓమ్‌నమో నారాయణాయ అని తలచి తులసి ఆకు తుంచాలి. తులసి కోట వద్ద సంధ్యా దీపం వెలిగిస్తే శివకేశవులు కొలువుంటారు. శ్రీ కృష్ణుడు, శ్రీ మహావిష్ణువు ఆరాధనలో తులసి దళం వాడకం విశిష్టమైనది. తులసి దళం ప్రాముఖ్యత గురించి విష్ణుపురాణంలో వివరించడం జరిగింది. అనవసరంగా ఎప్పుడు పడితే అప్పుడు తులసి దళాలు తుంచరాదు. పవిత్రమైన తులసి దళాలు తిరుమల శ్రీవారి అలంకారములలో తులసి దళం ఉపయోగిస్తాం. ఇంటి వాకిట తులసి కోట కళకళ లాడుతూ ఉండాలి. ప్రతి నిత్యం అలికి ముగ్గు వేసి పరిశుభ్రత పాటించాలి. ఆయుర్వేదంలో తులసి ప్రాముఖ్యత అద్భుతంగా వివరించారు. రోజూ రెండు తలసి ఆకులనుతింటే మంచిది ఆరోగ్యకరం.



- ఎల్. ప్రఫుల్ల చంద్ర.

ఆధ్యాత్మికం

# ఐదో టి20లో వెస్టిండీస్ చిత్తు

## సిరీస్ వైట్‌వాష్ చేసిన ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ పర్యటనను ఆస్ట్రేలియా అద్భుతమైన విజయంతో ముగించింది. సెయింట్ కిట్స్ వేదికగా మంగళవారం వెస్టిండీస్‌తో జరిగిన ఐదో టీ20లో 3 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపొందింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌ను కంగారులు వైట్ వాష్ చేశారు. ఆఖరి టీ20లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన కరేబియన్ జట్టు



19.4 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌట్ అయింది. విండీస్ బ్యాటర్లలో విధ్వంసకర బ్యాటర్ షిమ్రాన్ హైట్‌మైర్ (31 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 52) టాప్ స్కోరర్‌గా నిలవగా, షెర్ఫెన్ రూథర్ ఫర్డ్ (35) హోల్డర్ (20) రాణించారు. ఆసిస్ బౌలర్లలో ద్వార్షుయిస్ 3 వికెట్లు పడగొట్టగా, నాథన్ ఎల్లీస్ 2 వికెట్లు సాధించారు. వీరిద్దరితో పాటు, మాక్స్‌వెల్, జంపా, అబాట్, హార్డీ తలా వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 171 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 7 వికెట్లు కోల్పోయి 17 ఓవర్లలోనే ఛేదించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో మిచెల్ ఓవెన్ (37) టాప్ స్కోరర్‌గా నిలవగా, గ్రీన్ (32), హార్డీ (28 నాటౌట్), డేవిడ్ (30) రాణించారు. విండీస్ బౌలర్లు మరోసారి ఆస్ట్రేలియా బ్యాటర్లను కట్టడి చేయలేకపోయారు. అకిల్ హోస్సేన్ ఒక్కడే 3 వికెట్లు పడగొట్టి ఫర్వాలేదనిపించాడు. హోల్డర్, జోషఫ్ తలా 2 వికెట్లు సాధించినప్పటికీ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. కాగా ఆస్ట్రేలియా చేతిలో వెస్టిండీస్ టెస్టు టీ20 సిరీస్‌లోనూ వైట్ వాష్ అయింది.


### మహిళల యూరో ఫుట్‌బాల్..

# విజేతగా ఇంగ్లండ్



## 3-1తో స్పెయిన్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** యూరో ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ మహిళల జట్టు టైటిల్‌ను నిలబెట్టుకుంది. హోరాహోరీ తుది పోరులో ఇంగ్లండ్ జట్టు పెనాల్టీ షూటౌట్‌లో 3-1తో స్పెయిన్‌పై విజయం సాధించింది. చివరి వరకూ పోటా పోటీగా పోరాడిన స్పెయిన్ పెనాల్టీ షూటౌట్‌లో అనూహ్యంగా చిత్తయింది. కేవలం ఒకే ఒక్క స్ట్రయికర్ గోల్ చేయడ గమనార్హం. మరోవైపు ఇంగ్లండ్ బృందంలో ఇద్దరు బంతిని లక్ష్యాన్ని చేర్చడంలో విఫలంకాగా, ముగ్గురు గోల్స్ చేశారు. అంతకు ముందు నిర్ణీత సమయం ముగిసే సరికి ఇంగ్లండ్, స్పెయిన్ జట్లు 1-1 స్కోరుతో సమ ఉజ్జీలుగా నిలిచాయి. ముందుగా స్పెయిన్ శిబిరం నుండి గోల్ నమోదైంది. తొలి అర్ధభాగంలోనే మరియాన కాల్డెంటె (25వ నిముషంలో) గోల్ చేసి జట్టుకు శుభారంభాన్ని అందించింది. 1-0తో ఆధిక్యంతోనే ప్రథమార్థాన్ని ముగించింది. ద్వితీయార్థం మొదలవగానే ఇగ్లండ్ ప్లేయర్లు దాడులకు పదును పెట్టారు. ఈ క్రమంలో అలెసియా రుసో (57వ నిముషంలో) గోల్ చేసి స్కోరును 1-1తో సమం చేసింది. తర్వాత ఇరుజట్ల ప్లేయర్లు ఎంతగా శ్రమించినా ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. నిర్ణీత సమయంలో ఫలితం తేలకపోవడంతో అదనపు సమయం ఆడించారు. అయినా స్కోరులో ఏ మార్పు లేకపోవడంతో పెనాల్టీ షూటౌట్ అనివార్యమైంది. ఇక్కడ తొలి షాట్ నుంచే డ్రా మొదలైంది. స్పెయిన్ ఒకటే గోల్ చేసినా, మొదట కిక్ మొదలుపెట్టిన ఇంగ్లండ్ జట్టులో బెతన మీడ్ విఫలం కావడంతో గెలిచేందుకు ఆఖరి షాట్ గోల్ దాకా వేచి చూడక తప్పలేదు. స్పెయిన్ తరపున ప్యాట్రిసియా గూజారో గోల్ కొట్టడంతో నిర్ణీత సమయం మ్యాచ్‌లానే 1-0తో షూటౌట్‌లోనూ తొలుత పై చేయి సాధించింది. అయితే ఇంగ్లండ్ ప్లేయర్లు అలెక్స్ గ్రీన్‌వుడ్, నియామి చార్లెస్‌లు వరుసగా షాట్లు కొట్టడంతో రేసులో పడింది. మరోవైపు స్పెయిన్ మరియానా, ఐతాన బోన్‌మటి విఫలం కావడంతో ఇంగ్లండ్ అనూహ్యంగా 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. చివరకు 3-1తో ఫలితం రావడంతో స్పెయిన్ చివరి షాట్ తీసుకోలేదు. కాగా 2022లో జరిగిన అమ్మాయిల యూరోలోనూ ఇంగ్లండే ఛాంపియన్‌గా నిలిచింది.




**న్యూఢిల్లీ:** అండర్ 17 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారతదేశానికి చెందిన హార్దీప్ 110 కిలోల గ్రీకోరోమన్ విభాగంలో ఫైనల్‌కు చేరుకుని, భారతదేశానికి తొలి పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో 16 ఏళ్ల భారత ఆటగాడు సెమీఫైనల్లో టర్కీకి చెందిన ఎమ్రుల్లా కాప్కాన్‌ను 4-2 తేడాతో ఓడించి బంగారు పతక పోరులో తన స్థానాన్ని సంపాదించుకున్నాడు. హార్దీప్ అంతకుముందు క్వాలిఫికేషన్ రౌండ్‌లో కజకిస్తాన్‌కు చెందిన బక్తూర్ సోవెత్ఖాన్‌పై 2-0 తేడాతో విజయం సాధించి తన ప్రచారాన్ని ప్రారంభించాడు. ఆ తర్వాత అతను 16వ రౌండ్‌లో పోలాండ్‌కు చెందిన మాట్యూజ్ జరోస్లా టోమెల్కాను 4-2 తేడాతో ఓడించి, క్వార్టర్ ఫైనల్స్‌లో ఉక్రెయిన్‌కు చెందిన అనటోలి నోవాచెంకోపై టెక్నికల్ ఆధిపత్యం ద్వారా 9-0 తేడాతో విజయం సాధించాడు. ఇక భారత్‌కే చెందిన ఆదిత్య గుప్తా (55 కిలోల గ్రీకోరోమన్) మరియు అనుజ్ (65 కిలోల గ్రీకోరోమన్) వారి వారి వెయిట్ కేటగిరీల కాంస్య పతక పోటీల్లోకి ప్రవేశించారు. వారిద్దరూ తమ తమ సెమీఫైనల్స్‌లో ఓడిపోగా, ఇప్పుడు పోడియంపై మూడవ స్థానం కోసం పోరాడనున్నారు. కిర్గిజాస్తాన్‌కు చెందిన అల్ఖమ్ అబ్దిరాసులోవ్‌తో మంగళవారం జరిగిన హోరాహోరీ పోరులో గుప్తా 5-6 తేడాతో ఓడిపోగా, జార్జియాకు చెందిన ఎరెక్లే టావ్‌బెరిడ్జ్ చేతిలో అనుజ్ 1-9 తేడాతో ఆధిపత్యాన్ని సాధించాడు. ఈ ఛాంపియన్‌షిప్ ప్రారంభ రోజున పోటీలో ఉన్న ఇతర భారతీయులలో, ఆదిత్య జాదవ్ 48 కిలోల గ్రీకో రోమన్ క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌కు చెందిన కైసీ యమమోటో చేతిలో 0-8 తేడాతో ఓడిపోయాడు. మరోవైపు, పురుషుల 80 కిలోల గ్రీకోరోమన్ విభాగంలో సమర్త్ గోవేకర్, టర్కీకి చెందిన ఇస్మాయిల్ బెరెకెట్ చేతిలో 0-11 ఓటమితో అర్హత రౌండ్‌లోనే తన ప్రచారాన్ని ముగించాడు.

# చివరి మ్యాచ్ డ్రా అయితే..

## టెస్ట్ ట్రోఫీ విజేత?

### లాస్ట్ టైమ్ విన్నర్‌కే ఛాన్స్

### 31న ఇంగ్లండ్‌తో భారత్ తుది పోరు



**న్యూఢిల్లీ:** భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య ఆండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతోంది. రెండు జట్ల మధ్య ఈ సిరీస్ చాలా ఉత్కంఠ దశకు చేరుకుంది. ఇప్పటి వరకూ జరిగిన 4 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉంది. ఇప్పుడు చివరి మ్యాచ్ ఈ నెల 31 నుంచి లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ ఫలితం సిరీస్‌ను నిర్ణయిస్తుంది. కానీ ఈ సిరీస్ డ్రాగా ముగిస్తే, ట్రోఫీ ఎవరికి లభిస్తుందనేది ఆసక్తికరమైంది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లూ ఉత్కంఠభరితంగా సాగాయి. సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌ను ఇంగ్లాండ్ గెలుచుకుంది. రెండవ మ్యాచ్‌లో, టీమ్ ఇండియా విజయం సాధించింది. కానీ ఇంగ్లాండ్ మూడవ మ్యాచ్‌ను గెలిచి 2-1 ఆధిక్యంలో ఉంది. టీమిండియా నాల్గవ మ్యాచ్‌ను డ్రా చేసుకుని ఉండవచ్చు. కానీ, అది ఇంకా వెనుకబడి ఉంది. ఇటువంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్ జట్టు సిరీస్ గెలవడానికి ఇంకా ఒక డ్రా మాత్రమే అవసరం. మ్యాచ్ గెలిస్తే, విజయ తేడా 3-1 అవుతుంది. మరోవైపు, టీం ఇండియా ఇప్పుడు ఈ సిరీస్ గెలవదు. కానీ, డ్రా చేసుకునే అవకాశం చాలా ఎక్కువ. 5వ టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు గెలిస్తే, సిరీస్ డ్రాగా ముగుస్తుంది. కానీ మ్యాచ్ డ్రా అయినప్పటికీ, టీం ఇండియా సిరీస్‌ను కోల్పోతుంది. ఇటువంటి పరిస్థితిలో, రెండు జట్ల మధ్య సిరీస్ 2-2తో డ్రాగా ముగిస్తే, ట్రోఫీ ఇంగ్లాండ్‌లోనే ఉంటుందా లేదా టీం ఇండియాతో కలిసి భారత్‌కు వస్తుందా అనేది ప్రశ్న. రెండు జట్ల మధ్య టెస్ట్ సిరీస్ డ్రా అయినప్పుడు, చివరిసారి ఈ ట్రోఫీని గెలుచుకున్న జట్టుకు ట్రోఫీని అందజేస్తారు. ఇటువంటి పరిస్థితిలో, భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ గురించి మాట్లాడుకుంటే, దీనిని గతంలో పటౌడి ట్రోఫీ అని పిలిచేవారు. ఈ సిరీస్ చివరిసారిగా 2021-22 సంవత్సరంలో జరిగింది. అప్పుడు ఈ సిరీస్ డ్రాగా ముగిసింది. గతంలో ఈ సిరీస్ 2018లో జరిగింది. అప్పుడు ఇంగ్లాండ్ 4-1తో గెలిచింది. అప్పటి నుంచి ఈ ట్రోఫీ ఇంగ్లాండ్ వద్దే ఉంది. ఈసారి కూడా సిరీస్ డ్రా అయితే, అది ఇంగ్లాండ్ వద్దనే ఉంటుంది. ఈ లెక్కన ఈ 5వ మ్యాచ్‌లో గెలిచినా, ఓడినా ఇంగ్లండ్‌కే ట్రోఫీ దక్కుతుంది.

### మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో..

# అగ్రపీఠంలో ఇంగ్లండ్ కెప్టెన్ సీవర్



## దిగజారిన టీమిండియా స్టార్ స్మృతి

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్ అగ్రస్థానానికి ఎగబాకింది. గత ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఉన్న సీవర్ రెండు స్థానాలు మెరుగుపర్చుకుని టాప్ ప్లేస్‌కు చేరింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో పలు కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఇంత వరకూ టాప్ ర్యాంక్‌లో ఉన్న టీమిండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధన ఈ ర్యాంకింగ్స్‌లో కిందికి పడిపోయింది. భారత్‌తో ముగిసిన సిరీస్‌లో రాణించడంతో సీవర్ అత్యున్నత స్థానానికి చేరింది. ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ భారత్ చేతిలో 1-2 తేడాతో ఓడినా, సీవర్ 3 మ్యాచ్‌ల్లో 53.33 సగటున 160 పరుగులు చేసి సత్తా చాటింది. మూడో వన్డేలో సీవర్ ఆడిన 98 పరుగుల ఇన్నింగ్స్ ఆమెకు టాప్ ర్యాంక్‌ను కట్టబెట్టింది. ఇక సీవర్ కంటే మెరుగ్గా రాణించకపోవడంతో స్మృతి టాప్ ప్లేస్‌ను కోల్పోయింది. ఈ సిరీస్‌లో 3 ఇన్నింగ్స్‌ల్లో 115 పరుగులకే పరిమితమై రెండో స్థానానికి దిగజారింది. ఇక టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ భారీ జంప్ కొట్టింది. ఇంగ్లండ్‌తో మూడో వన్డేలో రికార్డు సెంచరీ బాదిన ఆమె ఏకంగా 10 స్థానాలు మెరుగుపర్చుకుని 11వ స్థానానికి ఎగబాకింది. అలాగే భారత్ బ్యాటర్లలో జెమీమా రోడ్రిగెజ్ కూడా రెండు స్థానాలు మెరుగుపర్చుకుని 13వ స్థానానికి చేరింది. ఇక బౌలర్ల విషయానికి వస్తే ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ బౌలర్లకు సానుకూల ఫలితాలు రాలేదు. స్పిన్నర్ దీప్తి శర్మ నాలుగో స్థానాన్ని నిలబెట్టుకోగా, ఆమె తర్వాత స్నేహ్ రాణా మెరుగైన స్థానంలో (21) ఉంది. సోఫీ ఎక్లిస్టోన్, యాష్ గార్డనర్, మెగన్ షట్ టాప్-3 బౌలర్లుగా కొనసాగుతున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.